శ్రీ యస్. సిద్దారెడ్డి :— ఆలస్యం ఎక్కడవుంది ? నేను 71 లో ఆయిందని అనడం లేదు. ఆ లోపలనే జరిగింది.

## LAND REVENUE OF THE STATE

509—

* 636 (1763) Q. Sri T. C. Rajan (Palamaner) :— will the hon. Minister for Revene be plesed to state:

(a) what is the total land revenue of the state:

(b) what is its proportion with reference to the total land revenue of the country; and

(c) the amount spent towords establishment charges for the collection of the land revenue in the state.

Sri S. Siddha Reddy :—

(a) The total Land Revenue of the State is about Rs. 18.53 Crores.

(b) The information is not available.

(c) The expenditure particulars of establishment charges towards collection of land Revenue is not maintained separately. However the total expenditure towards Village establishment in the State for the year 1969-70 works out to Rs. 4,23,73,908/- The Revised Estimate under the head for 1970-71 is Rs. 5,61,52,200/-

శ్రీ టి. సి. రాజన్ :— ఈ లాండ్ రెవిన్యూలో మనదేశం మొత్తంలో ప్రథమ స్థానం యీ రాష్ట్రానిదే. ఈ మధ్య రెవిన్యూ మంత్రిగారు దీనిని రద్దుచేసే ఆలోచనతో వున్నామన్నారు. అల్లాగే ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ ఎక్కువగా మన రాష్ట్రంలోనే వున్నాయి. కాబట్టి రైతులను యిబ్బందిపెట్టి యిక్కడ ఎస్టాబ్లిష్‌మెంట్‌ను పోషించడం కంటే, రద్దు చేసేట్లు చూస్తారా ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :— ఇదివరకు రెవిన్యూ మంత్రిగారు చెప్పారు అంటున్నారు గదా, అది వుంటుంది.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :— (తిరుపతి) లాండ్ రెవిన్యూ క్రింద తెలంగాణా, సర్కార్సు, రాయలసీమ ప్రాంతాలలో కలెక్టు చేసిన ఎమౌంట్ ఆ సేమ్ రిజియన్స్ కొరకే ఖర్చుపెడుతున్నారా ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :— బడ్జెట్ అంతా ఆ గోలే. అదే.

శ్రీ కె. గోవిందరావు :— ఈ లాండ్ రెవిన్యూ సిస్టమ్‌ను కొంత నేషనలైజ్ చేసి, సర్‌చార్జి రూపంలోచేసి, కొంత మార్పు చేయడానికి ప్రభుత్వం ముందు ఆలోచన వుందా ? ఉంటే ఎప్పుడు చేస్తారు ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :— అది పాలసీ మేటర్, కన్‌సరన్డ్ మినిస్టర్‌ను అడగాలి.

శ్రీ ప్రగడ కోటయ్య :— ఈ మెట్టభూములపై భూమి శిస్తును రద్దు చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వం ముందు వున్నదని అన్నారు. అది వుందా ? అక్కడి వర్షాధారాన్నిబట్టి - రికరింగ్ ఫామిన్ కండిషన్స్ వున్న ప్రాంతాల మెట్టభూములపై భూమి శిస్తు రద్దు చేస్తారా ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :— అది పాలసీ వ్యవహారం. కన్‌సరన్డ్ మినిస్టర్ గారిని అడగాలి

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— అధ్యక్షా, 'ఆంధ్ర కేసరి' ప్రకాశం పంతులుగారి శతజయంతి 23 నుండి ప్రభుత్వమే అఫిషియల్‌గా చేస్తున్నారు. వారు, ముఖ్యమంత్రిగా వుండగా, కర్నూలులో పదిరూపాయిలు శిస్తు రద్దు చేశారు. అది మెట్టకు మాత్రమే. వి. బి రాజుగారి టైములో - యీ శతజయంతి సమయంలో మొత్తం పదిరూపాయిల శిస్తు, మెట్ట - మాగాణులకు రద్దుచేసి, వారికి చిరస్మరణీయమైన కానుకగా చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :— ఆ కమిటీలో గౌరవ సభ్యులు మెంబరు అనుకుంటాను. ఆ సూచన అక్కడనుండి వస్తే బాగుంటుంది.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— ఆ కమిటీకి, దీనికి సంబంధం ఏమిటి ? ప్రభుత్వం చేయవచ్చును.

## FIXATION OF ASSESSMENT IN BEERAPALLI VILLAGE, HINDUPUR TALUK

510—

*653 (1805) Q.— Sri K. Anjana Reddy (Hindupur) :— Will the hon. Minister for Revenue be pleased to state :

a) whether the assessment fixed in Beerapalli village, Hindupur taluk Anantapur district is in accordance with the provisions of section 23 of the Madras Estates (Abolition) and Conversion into Ryotwari Act, 1948 and in agreement with the provisions of Rent Reduction Act; and

b) if not, what are the reasons for fixing the assessment arbitrarily after the village was taken over in 1951 ?

Answered by Sri S. Siddha Reddy :

a) Yes, Sir.

Ryotwari Settlement rates were introduced in this village with effect from 1-7-1960 according to the notification issued under section 22 of the Estates Abolition Act.

b) Does not arise.

శ్రీ ఆర్. మహానంద (దక్షి) :— ఎస్టేట్స్ ఎబాలిషన్ యాక్టు అమల్లోకి రాక ముందే రెంట్ రిడక్షన్ యాక్టు వచ్చివున్నది. ఈ శిస్తు నిర్ణయించేటప్పుడు ఎక్కువ నిర్ణయించారు. ఇంతకుముందువున్న శిస్తు-ఫసలీలో ఎంతవుంటుందో అంతే వసూలు చేయాలి. కాని, అంతకంటే ఎక్కువ వసూలు చేస్తున్నారు, అది అన్యాయం. ఆ విషయమై మంత్రిగారేమి చెబుతారు ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :— రెంట్ రిడక్షన్ యాక్టు క్రింద, అంతకుముందు వున్నట్లుగానే ప్రీవియస్ రేట్‌ను వసూలు చేస్తారు.

## ESTABLISHMENT OF UNANI MEDICAL COLLEGE AT HYDERABAD.

511—

*2230 Q.— Sri S. Vemayya :— Will the hon. Minister for Health and Medical be pleased to state :

a) whether there are proposals with the Government to establish an Unani Medical College at Hyderabad ; and

b) if so, the details of the scheme ?

The Minister for Health for and Medical Sri Mohd Ibrahim Ali Ansari.

a) No, Sir.

b) Does not arise.

Sri S. Vemayya :— May I know the reasons for the negative answer ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— We have got 1 Unani Medical College and it is not possible to start more than that.

## GOVERNMENT HOMEOPATHIC MEDICAL COLLEGE GUDIVADA

512—

*1862 Q— Sri Ch. Vengaiah (Markapur) Will the hon. Minister for Health and Medical be pleased to state :

a) whether the Hospital attached to the Government Homeopathic Medical College, Gudivada is still privately managed though the College was taken over by Government over 3 years ago, and

b) whether there are any proposals to take over the management of the Hospital by the Government immediately as the students of this college need adequate clinical instruction ?

Sri Mohd. Ibrahim Ali Ansari

a) Yes, Sir.

b) Yes, Sir.

శ్రీ సిహెచ్. వెంగయ్య :— ప్రశ్నలో 'బి'కి 'యస్' అన్నారు.

Are there any proposals to take over the management of the hospital by Government immediately as the students of this college need adequate clinical instruction ?

Was it taken over and if so from what date ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— It has not yet been taken over.

శ్రీ సిహెచ్. వెంగయ్య :— మరి 'యస్' అని ఎందుకన్నారు ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— The question was, is there any proposal to take over and I said 'Yes'.

Sri Ch. Vengayya :— From what date the Government is taking over this ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— We have already received the proposals from the Director of Indian Medicine. It is under examination.

Sri Ch. Vengayya :— At least from the next academic year, is the Government taking over this management ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— We will try our best to take it over.

## VISITS BY THE DOCTOR IN THE PUBLIC HEALTH CENTRE OF KANITHI.

513—

* 1249 Q.— Sri P. Sanyasi Rao :— Will the Hon,ble Minister for Health and Medical be pleased to state :—

a) Whether the Government are in receipt of any representation alleging that the doctor in the Public Health Centre of Kanithi in Pendurthi Panchayat Samithi Visakhapatnam is not visiting the villages ;

b) The reasons why the doctor of Kanithi Centre had not visited Erada village on 27-11-70 when the fire accident occurred in the said village resulting in the death of one person and injuries to four persons ; and

c) The reasons why the Kanithi Health Centre was remained losed since the morning of 30-11-1970 ?

Sri Mohammed Ibrahim Ali Ansari :

a) No, Sir.

b) The District Medical and Health Officer has reported that from the verification of diaries of both the doctors it is found that the male doctor has not visited Erada village on 27-11-1970 or subsequently. The Lady doctor only visited the village on 30-11-70 for attending on the injured persons of the fire accident.

c) Not correct, Sir. The doctors have not been attending the Primary Health Centre in time but they were reported to be going late to the centre and causing inconvenience to patients. Action is being taken against the concerned persons.

## STARTING OF SUGAR FACTORY AT RENIGUNTA

514—

*759 Q.— Sri Agarala Eswara Reddy :— Will the hon. Minister for Handloom and Co-operative Factories be pleased to state :

a) whether the Government has appointed a Chief Promotor to collect shares for the starting of a Sugar Factory at Renigunta in Chittoor District ;

b) if so, whether shares are collected now ; and

c) when the factory will be started ?

The Minister for Hand-loom and Co-operative Factories (Sri A. Bhagavantha Rao)

a) No. Sir.

b) Does not arise.

c) The application for establishment of a Co-operative Sugar Factory at Renigunta has been recommended to the Government of India for grant of a Letter of Intent and it is still pending with them. Action for starting the factory can be initiated only if and after a letter of intent is received.

## STARTING OF THREE Co-OPERATIVE SUGAR FACTORIES IN ANDHRA PRADESH

515—

*1858 Q.— Sarvasri Agarala Eswara Reddy, S. Vemayya (Sarvepalli) and Dhanenkula Narasimham :— Will the hon Minister for Handlooms and Co-operative Factories be pleased to state:

a) whether the Government of India has issued letters of intent for the starting of three Co-operative Sugar Factories in Andhra Pradesh ;

b) the eames of places where those three factories are proposed to be started ; and

c) whether the District Collectors have registered Co-operative Societies for Gurazala and Miriyalaguda ?

Sri A. Bhagavantha Rao :

a) Yes, Sir.

Another Letter of Intent has also been issued by the Government of India for establishment of Co-operative Sugar Factory at Mandasa (Srikakulam District)

b) 1. Gurazala (Guntur District)
   2 Cuddapah (Cuddapah District)
   3. Miryalguda (Nalgonda District)
   4. Mandasa (Srikakulam District)

c) Except Mandasa the other societies have been registered.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :— రేణిగుంట ప్రాంతం షుగర్ కేన్ గ్రోయింగ్ ఏరియా కాదని సాంకేతిక నిపుణులు చెప్పారన్నారు. అది వాస్తవం కాదు. మళ్లా పరిశీలనచేసి యీ సారి అయినా ఫ్యాక్టరీ స్థాపన చేస్తారా ?

Bhagaventha Rao :— Doubt was expressed by the Government of India regerding the care availability in the area. The proposal has been reiterated furnishing full particulars............ డౌట్సు ఎక్స్‌ప్రెస్ చేసినమాట నిజమే. కాని తిరిగి వాస్తవంగా కన్సిడర్ చేయవలసిందని గవర్నమెంటు రీఇటరేట్ చేసింది

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :— కాళహస్తి తాలూకాలో ఎక్కువ షుగర్ కేన్ పండిస్తున్నారు. తప్పకుండా అక్కడ షుగర్ ఫ్యాక్టరీ నెలకొల్పడానికి అవకాశం కల్పిస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు :— రేణిగుంట విషయం ప్రెస్ చేస్తున్నాము.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :— గురజాలలో షుగర్ ఫ్యాక్టరీ పెడతామన్నారు. దాని ప్రమోటర్సు ఎవరు ? వర్కు కమెన్సు అయిందా ? దాని ఎస్టిమేషన్ ఎంత ? ఎప్పుడు ?

శ్రీ ఎ. భగవంతరావు :— గురజాల విషయంలో దేటు యిక్కడ లేదు కాపీ సొసైటీ యీ మధ్యనే రిజిష్టరు అయినది, సొసైటీ గవర్నమెంటుకు వ్రాయాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :.... ప్రసిడెంటు ఎవరు, సెక్రటరీ ఎవరు, మెంబర్సు ఎవరు అంటే వారు సమాచారం లేదంటే ఎట్లా ?

మిష్టర్ స్పీకర్ :— రేణిగుంట గురించి ప్రశ్న వేసి గురజాలను గురించి చెప్పమంటే ఎట్లా చెబుతారు.

శ్రీ ఆ. నరసింహం :— చెరకు సమృద్ధిగా వుండే ప్రాంతాలను వదిలేసి రాజకీయంగా అనుకూలంగా వుండే ప్రాంతాలలో యీ షుగర్ ఫ్యాక్టరీలు పెడుతున్నట్లు పుకారు వున్నది. మంత్రిగారు దానిని ఖండిస్తారా లేకపోతే అట్లాగే జరుగుతోంది దాని తెలియజేస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు :— గవర్నమెంటుకు వచ్చిన 11 షుగర్ ఫ్యాక్టరీల ప్రపోజల్సునూ ఇండియా గవర్నమెంటుకు రికమెండు చేయడం జరిగింది ఈ మూడు రీజియన్సులోనూ షుగర్ ఫాక్టరీలు నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం సూచన చేయడంవల్ల సర్కారు ఏరియాకు గురజాల. రాయలసీమ ఏరియాకు కడప తెలంగాణా ఏరియాకు మిరియాలగూడ — యీమూడు ప్రత్యేకంగా సిఫార్సుచేసి పంపించాము. శాంక్షను చేశారు. నక్సలైటు ఏరియాను దృష్టిలో పెట్టుకొని. శ్రీకాకుళంలో కావాలని ప్రెస్ చేస్తే మందసాకు కూడా యిచ్చారు.

శ్రీ ఎస్. వేమయ్య :— 11 రికమెండు చేశామన్నారు. ఈ 11 కూడా కో ఆపరేటివు ఫ్యాక్టరీలా లేక పబ్లిక్ రంగంలో వున్నాయా ? అన్నీ ప్రయివేటు ఫ్యాక్టరీలయితే గవర్నమెంటు యింటరెస్టు ఏమైనా వున్నదా ? ప్రపోజల్సు అన్నారు. స్టార్టు కావడానికి మెటీరియలైజ్ అయినవి ఎన్ని వున్నాయి ?

శ్రీ ఎ. భగవంతరావు :— ఈ 11 లోను నాలుగు వచ్చాయి. వీటిలో కోస్టల్ ఆంధ్ర ఏరియాలో గురజాల, హనుమాన్‌జంక్షన్, ఇబ్రహీంపట్నం, మందస మున్నగునవి, రాయలసీమ ఏరియాలో కడప, కర్నూలు, రేణగుంట మున్నగునవి తెలంగాణా ప్రాంతలలో బోధంపాడు, మిరియాలగూడ మున్నగునవి వున్నాయి

ఈ 11 సెంట్రలు గవర్నమెంటుకు రెకమెండు చేయటం జరిగింది అందులో నాలు గింటికి లెటర్స్ ఆఫ్ ఇంటెండ్ యిచ్చేశారు వీటిలో ప్రయివేటు సెక్టారులో ఏమిలేవు అన్నీ కో ఆపరేటివు ఫ్యాక్టరీలే

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— భీమడోలు కో ఆపరేటివు షుగర్ ఫ్యాక్టరీకి రైతులనుంచి షేరు కాపిటల్ కూడ వసూలు చేశారు. కానీ వర్కు కావడం లేదు దానిని గురించి మంత్రిగారు ఏమి చేబుతారు?

శ్రీ ఎ. భగవంతరావు :.... ఫౌండేషను స్టోన్ వేయడం కూడ జరిగింది. అక్కడ యిప్పుడు బోర్డ్ఆఫ్ డైరెక్టర్సు లేరు. స్పెషల్ ఆఫీసరుగా జిల్లా కలెక్టరు మేనేజిమెంటుకు యిచ్చాము. తొందరలోనే పని చేయించడానికి ఒత్తిడి చేస్తున్నాము.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) : ... మందస షుగర్ ఫ్యాక్టరీ రికమెండు చేశామన్నారు. అది 72 మార్చిలోగా ప్రారంభించే ఆలోచన వున్నదా ?

శ్రీ ఎ. భగవంతరావు :— దానికి లెటర్ ఆఫ్ ఇంటెంట్ వచ్చింది. ఆ కమిటీ వారు బాడీని రిజిష్టరు చేసి గవర్నమెంటుకు పంపిస్తే పని స్టార్టు చేయవచ్చు.

డాక్టరు టి. వి. యస్. చలపతిరావు :— ఇప్పుడున్న షుగర్ ఫ్యాక్టరీలు లాభదాయకంగా నడుస్తున్నాయా లేక నష్టములోనే కంటిన్యూ అవుతున్నాయా ?

శ్రీ ఎ. భగవంతరావు :— ఇది జనరలు క్వశ్చన్‌షుగర్ ఫ్యాక్టరీలు 8 పని చేస్తూన్నాయి వాటిలో రెండు మినాహాయిస్తే మిగతా 6 రెండు సంవత్సరాలలో 100, 110 రూపాయాలు కేన్ ప్రైస్ యివ్వాలని గవర్నమెంటు చెప్పటంవల్ల గవర్నమెంటు ఒత్తిడి ప్రకారం రైతులకు వందరూపాయలు, 110 రూపాయలూ ధరలు యివ్వడం వల్ల ఆ రెండు సంవత్సరాలలో ప్రత్యేకమైన పరిస్థితులవల్ల కొంతనష్టం ఆఫ్యాక్టరీల మేనేజిమెంట్సుకు వచ్చింది. ఆనష్టం అట్లాగే వున్నది.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— నష్టంమీద నడుస్తూన్నాయా లాభం మీద నడుస్తూన్నాయా అంటే సూటిగా లాభమనో నష్టమనో సూటిగా సమాధానం చెప్పక యీ చరిత్రఅంతా ఎందుకు?

శ్రీ ఎ. భగవంతరావు :— నేను చెప్పినదానిని బట్టి 6 ఫ్యాక్టరీలు నష్టం మీద నడుస్తునట్లు అర్థమవుతున్నది కదా ఇప్పుడు నష్టములో నడవడం లేదు. 67-68 ఆ ప్రాంతంలోనష్టం వచ్చింది. కాబట్టి యిదంతా చెప్పవలసి వచ్చి చెప్పాను.

## STAY-IN-STRIKE IN TIRUPATHI COTTON MILLS

516—

*1852 Q.— Sri Agarala Eswara Reddy :— Will the hon. Minister for Labour be pleased to state :

a) whether there was a stay-in-strike in the months of February and March, 1971 in the Tirupathi Cotten Mills at Renigunta in Chittoor District ;

b) whether the wages for the workers for the month of February, 1971 were paid before the Ugadi Day ;

c) the reasons for the strike ; and

d) whether the grievances of the workers were redressed by the Management of Tirupathi Cotthn Mills at Renigunta in Chittoor District ?

The Minister for Labour (Sri G. Sanjeeva Reddy) :—

a) Yes, Sir.

b) No, Sir.

c) Due to non-payment wof ages from February 1971 onwards and

d) Not yet, Sir

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :.... 71 ఫిబ్రవరినుండి వారికి వేజస్ యివ్వలేదని టూల్స్ డౌన్ స్ట్రయిక్ చేశారు. ఆ మేనేజిమెంటు దివాళా తీసేసింది కాబట్టి నేషనల్ టెక్స్టయిల్స్ కార్పొరేషనుకు యిచ్చి యీ నిక్ మిల్లును రక్షిస్తారా ?

శ్రీ జి. సంజీవరెడ్డి :.... నేషనల్ టెక్స్టయిల్సు కార్పొరేషను తీసుకోవాలి అని డి ఆర్. యాక్టులోని సెక్షను. 5 క్రింద యిన్వెస్టిగేషను మొదలుపెట్టమని చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా హాండ్లూమ్ డైరెక్టరును కూడా యిన్వెస్టిగేషను కమిటిలో సభ్యుడుగా వేయడం జరిగింది. ఇండియా గవర్నమెంటువారు యింకా ఆర్డర్సు పంపలేదు.

## ADDITIONAL GRANTS OBTAINED BY THE MANAGEMENT OF HARIJAN GIRLS HOSTEL, MANDAVALLI

517—

*1263 Q.— Sri T. Purushotham Rao :— Will the hon. Minister for Social Welfare be pleased to state :

a) whether it is a fact that additional grants were obtained by the management of the Harijangirls Hostel, Mandavalli village, Krishna District by showing falsely a larger number of boarders in the records ;

b) whether it is also afact that the management of the Harija Girls Hostel in the same village obtained double the amount ofu grants, through illegal means, by showing bogus figures ;

The Minister for Social Welfare (Sri D. Perumallu)

a) and b) :— No additional grants for 1969-70 and 1970-71 have been paid to Baby Nagendra Harijan Girls Hostel, Mandavalli.

c) and d) :— Do not arise.

శ్రీ టి. పురుషోత్తమరావు :.... కృష్ణా జిల్లాలో మండవల్లి గ్రామంలో అధిక బోర్డర్లను చూపించి గ్రాంట్లు తీసుకున్నారా అని అడిగితే ఎక్కువ ఇవ్వలేదు అన్నారు, ఉన్న వారికంటె ఎక్కువ మందిని చూపించి గ్రాంట్లు తీసుకున్నారా ?

శ్రీ డి. పెరుమాళ్లు :.... ఇవ్వడం జరుగలేదు.

మిస్టర్ స్పీకర్ : ... అసలే ఇవ్వలేదు.

Sri D. Perumallu :— No additional grants for 1969-70 and 70-71 are being paid to Nagendra Hrijan School.

శ్రీ కె. రామనాథం :.... గ్రాంట్లు ఇవ్వక పోయినా తప్పుడు లెక్కలు చూపిస్తున్నారు కాబట్టి ఇంక్వైరీ చేయిస్తారా !

శ్రీ డి పెరుమాళ్లు :.... గ్రాంట్లు ఇవ్వలేదు. ఇంక్వైరీ ఏమిటి ?

శ్రీ కె. రామనాథం :.... అసలే ఇవ్వలేదా ?

శ్రీ డి. పెరుమాళ్లు :.... ప్రశ్న ఏమిటంటే—

Whether it is a fact that additional grants were obtained by the management of the Harijan Girls Hostel Mandavalli village, Krishna District by showing falsely a larger number of boarders in the record ?

శ్రీ కె. రామనాథం :.... బి. కూడా చూడండి.

శ్రీ డి. పెరుమాళ్లు :.... బాయెస్ హాస్టలు గురించా ?

శ్రీ కె. రామనాథం :.... దానిని గురించి చెప్పండి.

శ్రీ డి. పెరుమాళ్లు :... దానికి కూడా ఇవ్వలేదు. రిపోర్టు ఇస్తే ఇంక్వైరీ చేయిస్తాము.

శ్రీ కె. రామనాథం :.... వేయించండి ఇప్పుడైనా.

శ్రీ డి. పెరుమాళ్లు :.... ఎలిగేషన్ ఇవ్వండి.

శ్రీ టి. వి. ఎస్ చలపతిరావు :.... 'సి' లో ఎంక్వైరీ జరిగించా అన్నారు. దానిపై ఏమిటి చెప్పారు ?

శ్రీ డి. పెరుమాళ్లు :.... ఎలిగేషన్ లేనిదే ఇంక్వైరీ ఎందుకు ?

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :.... సక్రమంగా జరుగు తున్నదో లేదో ఇంక్వైరీ చేయించండి.

శ్రీ డి. పెరుమాళ్ళు :.... జరుగుతున్నట్లే ఉంది.

శ్రీ బి. రత్నసభాపతి :.... (రాజంపేట) ప్రశ్నలో 'బి' కోసే ఎలిగేషన్ ఉంది డబుల్ గ్రాంటు తీసుకున్నారని. దానిని ఎంక్వైరీ చేయించండి. వేరే ఇవ్వడం ఎందుకు ?

శ్రీ డి. పెరుమాళ్లు :.... ఇంక్వైరీ చేయించడం ఎందుకు ? ఇవ్వలేదు కదా.

మిస్టర్ స్పీకర్ :.... ఎంతమంది ఉన్నారో అంతమందికి ఇచ్చారని మీ అభిప్రాయమా ?

శ్రీ డి. పెరుమాళ్ళు :.... ఇవ్వలేదు.

Mr. Speaker :— Let me make matters clear. Now according to him no excess grants were paid. So the question of enquiry does not arise according to him.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :.... ఎక్సెస్ సంగతి అట్లా ఉంచండి. ఎంత మంది ఉన్నారు ? ఎంతమందికి ఇచ్చారు ?

(జవాబు లేదు)

## RAFFLES TO RAISE FUNDS FOR HARIJAN UPLIFT

518—

* 1203 Q —Smt. J. Eshwari Bai (Yellareddy) :— Will the hon. Minister for Social Welfare be pleased to state :

whether the proposals to run district raffles to raise funds for the Harijans uplift work has materialised and if so, what are the details ?

Sri D. Perumallu :— There are no such proposals.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఠాకూర్ హరిప్రసాద్ చేసినట్లు కాకుండా జిల్లా స్థాయిలో కలెక్టర్ల ద్వారా రాఫిల్స్ పెట్టి హరిజనులకు ఇతర వెనుక బడినవారికి సహాయం దొరికేట్లు ఆలోచన చేస్తారా ?

శ్రీ డి. పెరుమాళ్ళు :— వారి సూచన బాగానే ఉంది. ఆలోచన చేస్తాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఆలోచన అంటేకాదు. దీనివల్ల ప్రభుత్వానికి ఏమీ ఖర్చు కాదు, జిల్లా స్థాయిలో కలెక్టరు చూస్తారు, మీతలపై ఎత్తుకునే బరువు ఏమి ఉంది ? 1972 లో నైనా మొదలు పెడతారా ?

శ్రీ డి. పెరుమాళ్ళు :— పరిశీలిస్తామని అన్నాను కదా.

## PRICES OF IR-8 AND JAYA VARIETIES OF PADDY

519—

1286 Q.— Sarvasri P. Venkata Subbaiah (Sullurupet) and A. Madhava Rao (Nellore) :— Will the hon. Minister for Civil Supplies be pleased to state :

a) whether it is a fact that the ryots are not in a position to dispose of IR-8 and Jaya varieties of paddy for reasonable prices ; and

b) whether the Food Corporation of India will come to the rescue of the ryots in this respect ?

The Minister For Civil Supplies : (Sri A. Sanjeeva Reddy)

a) No, Sir.

b) The Food Corporation of India and the Andhra Pradesh State Co-operative Marketing Federation have already purchased a quantity of 7357 tonnes of IR-8 and Jaya varieties of paddy directly from the ryots. The Food Corporation of India has purchased directly from the cultivators, sizable quantities of paddy, as a price support operation ; thus ensuring that no ryot was forced to sell paddy, below procurement prices.

శ్రీ ఎ. మాధవరావు :— ఐ. ఆర్. 8. జయ వెరైటీలు వేయాలని ప్రోత్సహించి ఎంతో ఖర్చు చేయించి వేయించారు. వేసిన తరువాత కొనేవారు లేకుండా ఉన్నారు. సపోర్ట్ ప్రైస్ ఇచ్చి కొనేట్లు ఆదేశాలు ఇస్తారా ?

శ్రీ ఎ. సంజీవరెడ్డి :— నేను చెప్పింది అదే. సపోర్టు ప్రైస్‌తో కొన్నాం. బోనసు కూడా ఇచ్చాము.

శ్రీ కె. గోవిందరావు :— రూపాయికి కిలో చొప్పున కొయర్స్ రైస్ ఇస్తాం అన్నారు. విశాఖపట్నంలో కిలో 1-06, 1-07 అమ్ముతోంది.

శ్రీ ఎ. సంజీవరెడ్డి :— నేనుకనుక్కుంటాను.

## HANDING OVER OF SMALL SCALE INDUSTRIES TO PRIVATE INDIVIDUALS

520—

774 Q.— Sri N. Raghava Reddy (Nakrekal).— Will the hon. Minister for Small Scale Industries be pleased to state :

a) whether the Industrial Development Corporation had handed over any Small Scale Industries in the State to private individuls during 1968-69 and 1969-70 , and

b) whether a statement showing amount of expenditure incurred for setting up those small scale industries and the amounts for which they were given to private individuals will be placed on the table of the House ?

The Minister for Handlooms and Co-operative societies deputised the Minister for Small Scale Industries and answered the question (Sri A Bhagvaantha Rao)

a) No, Sir.

b) Does not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వరంగల్లులో అమ్మినారా ? ఎక్కడ అమ్మారు ?

శ్రీ ఎ. భగవంతరావు :— 1968-69, 1969-70 ఈ రెండు సంవత్సరాలలో అమ్మలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎప్పుడు అమ్మారు ?

శ్రీ ఎ. భగవంతరావు :— 1970 లో. 1970-71 లో పది యూనిట్లు అమ్మే దానికి నిర్ణయం తీసుకున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టరులో ఉన్న వాటిని ప్రయివేటు వారికి అమ్మడం పాలసీకి వ్యతిరేకం అన్నారు కదా. అది మరచి పోయారా ? ఎందువల్ల ఇట్లా చేస్తున్నారు ?

శ్రీ ఎ. భగవంతరావు :— 1970-71 లో అమ్మాలని పాలసీ డెసిషన్ తీసుకున్నారు. దాని పర్యవసానంగా పది యూనిట్లు అమ్మడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ లోపల కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని మన ప్రభుత్వానికి కమ్యూనికేట్ చేసి ఉంటే- దేర్ ఈజ్ నో క్వశ్చన్ ఆఫ్ ఫర్దర్ సెల్లింగ్.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మీ కమ్యూనికేషను మాకు తెలియదు. పార్లమెంటు, ప్రెస్ మాకు కమ్యూనికేషన్. పార్లమెంటులో క్లియర్‌గా వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్‌లో జరిగింది తప్పు అన్నారు. ఇప్పుడు ఏ స్టేజిలో ఉంది ?

శ్రీ ఎ. భగవంతరావు :— ఫర్దర్‌గా అమ్మలేదు. 1970-71 లో డెసిషన్ తీసుకున్న ప్రకారం పది యూనిట్లు అమ్మారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మిగిలినవి ?

శ్రీ ఎ. భగవంతరావు :— మొత్తం 21. 1966-67 లో ఒకటి, 1 67-68 లో ఒకటి — మొత్తం రెండు అమ్మారు. ఇవి పడి. మిగిలినవి ఉన్నాయి.

శ్రీ ఎ. భాస్కరరావు :— (కంకిపాడు) ఏ పది యూనిట్లు అమ్మడానికి నిశ్చయించారు ? అందుకు కారణాలు ఏమిటి ?

Sri A. Bhagavanta Rao :— Monoccan Indus ries, Guntur, Calcutta Furniture works Visakhapatnam, Saw Mill and sewing-plant, Nalgonda, Foam Rubber Factory, Hyderabad; General Engineering Workshop, Tade palligudem, General Engineering Workshop, Nandyal, Tiles Manufacturing Unit, Laboratory and Hard-ware Unit, Hydraulic and Hard-ware Factory, Hyderabad.

శ్రీ ఎం. మాణిక్‌రావు :— వారు యిప్పుడు చదివిన చందూలాల్ బిరాదారిలో సిరమిక్ యూనిట్ డబ్బు కట్టనందువల్ల ఆక్షను చేశారు. స్ట్రెటజీ ఏముంది అంటే లోను కట్టజాలని పరిస్థితి నడిపించలేని పరిస్థితి క్రియేటు చేసి ఆక్షను చేస్తున్నారు. డబ్బు కట్టేస్తున్నారు వారే పేర్లు మార్చి యింకో పేరుమీద ఆక్షను చేసి పదిమందిలో నలుగురు ఉన్నారు. దీనిలో యిండస్ట్రీస్ డిపార్టుమెంటు యిన్‌వాల్వ్ అయినది. ఒక వైపు ఏమంటున్నారంటే గవర్నమెంటుకు డబ్బు యివ్వనందువల్ల ఆక్షను చేస్తున్నారు. దీనిలో ర్యాకెట్ ఉన్నది. ఒక లక్షరూపాయలు అప్పు యిచ్చేది. గవర్నమెంటు ఆఫీసర్సును కట్టించుకుని వాల్యూ 61,000 వేసి బార్గెయిన్ చేసేటప్పుడు 30-40 వేలు చెప్పి 30% లెస్‌లో 10 యూనిట్స్ పోయింది. పేర్లు మార్చి తీసుకున్నారు. దాని విషయం ఏమి చెబుతారు ?

శ్రీ ఎ. భగవంతరావు :— I dot think, it is correct. All are sold out-right. ఔట్ రైట్ సేల్స్ అన్నీ జరిగినాయి. ఒకటి మాత్రం హైరు పర్చేజ్ జరిగింది. లెక్కలు చూస్తే కనిపించేది లాభమే వచ్చింది. కాని నష్టం రాలేదు, వాల్యూయేషను కట్టి అమ్మినదానివల్ల.

శ్రీ ఎం. మాణిక్‌రావు : ... వాల్యుయేషను రాంగ్‌గా పెట్టినారు.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ (భోనగిరి) :— యూనిట్స్ అమ్మాలనే దానిలో పాలసీ ఏమిటి ? మళ్లా అమ్మకూడదనే దానిలో పాలసీ ఏమిటి ? ఎన్ని అమ్మదలచుకున్నారు ? డిక్లేరు చేసిన తరువాత అమ్మని యూనిట్స్ అమ్మకుండా ఉంటారా ?

శ్రీ ఎ. భగవంతరావు :.... 70-71 లో నిర్ణయం తీసుకున్నది 10 గురించే అందులో 6 హ్యాండ్ ఓవరు చేసినారు. 4 హ్యాండ్ ఓవరు చేయలేదు.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ :.... అమ్మాలనే దానిలో పాలసీ ఏమిటి ?

శ్రీ ఎ. భగవంతరావు :.... అమ్మాలనే దానిలో పాలసీ ఏమిటంటే స్మాల్ స్కేల్ యిండస్ట్రీస్ కార్పొరేషన్ వారికి గవర్నమెంటు హ్యాండ్ ఓవరు చేసినారు. కాబట్టి స్మాల్ స్కేల్ యిండస్ట్రీస్ కార్పొరేషనువారు ప్రొమోటింగ్ యాక్టివిటీస్ మెయిన్‌గా పర్స్యూ చేస్తున్నారు కాబట్టి రన్నింగ్ ఆఫ్ ది యిండస్ట్రీస్ అంటే ప్రొమోషనల్ యాక్టివిటీస్‌తో జోడించి చేయడానికి యిట్ ఈజ్ ఎ డిఫికల్ట్ ప్రాసెస్. అందుచేత రన్నింగ్ ఆఫ్ ది యిండస్ట్రీస్ విషయంలో పూర్తిగా చేయవచ్చుననేది ఒకభాగం. రెండవ భాగం ఏమిటంటే అసలు the original idea conceived by the Government in establishing these factories by the Government ఇండస్ట్రియలైజేషన్ రాష్ట్రంలో బాగా జరగలేదు కాబట్టి రాష్ట్రప్రభుత్వంవారు కొన్ని యిండస్ట్రీస్‌ను ఈ రకంగా రన్ చేస్తే వీటిని చూసి యిన్‌సెంటివ్‌గా తీసుకుని ప్రయివేటు యిండస్ట్రీస్ ముందుకు వచ్చి దానిని నడపడానికి చూస్తారనే సదుద్దేశ్యంతో ప్రయత్నం చేయడం, తరువాత స్మాల్ స్కేల్ సెక్టరులో ఎక్కువగా ప్రయివేటు యిండస్ట్రీస్‌ను ఎంకరేజి చేయాలనే ప్రాథమిక సూత్రాన్ని యాక్సెప్ట్ చేయడంచేత, ఈ మూడు సూత్రాలను ఆధారం చేసుకుని అమ్మడం మంచిదనే నిర్ణయానికి స్మాల్ స్కేల్ యిండస్ట్రీస్ కార్పొరేషనువారు రావడం జరిగింది.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ :... వద్దనడానికి పాలసీ ఏమిటి ?

శ్రీ ఎ. భగవంతరావు : ... లేదండి. మిగతా వాటి గురించి ఏమి నిర్ణయం చేయవలసినది అనేది వావిలాల గోపాలకృష్ణయ్యగారు సజెస్టు చేసినారు. గవర్నమెంట్ ఆఫ్ యిండియా చేయడం లేదన్నారు. 21 లో 12 పోను మిగిలిన 9 యూనిట్స్ ఏమి చేయాలనే దానిగురించి నిర్ణయం ఏమీ చేయలేదు,

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS.

## SCARCITY OF DRINKING WATER IN MANGALAGIRI TOWN

520 A—

2496-Q Sri Tulabandula Nageswara Rao (Mangalagiri) :— Will the Hon'ble Minister for Municipal Administration be pleased to state :

a) Whether the Government are aware of the fact that Mangalagiri town is undergoing lot of hardship due to scarcity of water every year.

b) Whether it is a fact that the execution of the Water Supply Scheme is dragging for over a number of years.

c) Whether the Government propose to allocate more fundy or the same, and complete the execution of the scheme at an earls date.

d) Whether the Government propose to seek any loan assistance from the L. I. C. in this connection.

The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu)

a) Yes, Sir.

b) The scheme was drawn up in 1966 and partly executed, An amount of Rs. 8.00 lakhs against the estimated cost of Rs. 12.40 lakhs, was spent. After the conversion of the Panchayat into a Municipality in 1969 the execution of the scheme was taken up by the Public Health Engineering Department, but no expenditure could be incurred for want of funds.

c) Yes, Sir. It is proposed to spend an amount of Rs. 1.00 lakh on the scheme during this year i. e. 1971-72,

d) The question of approaching the L I. C. for loan assistance is under consideration.

శ్రీ టి. నాగేశ్వరరావు :— మంగళగిరిలో మంచినీటి కొరత చాలా ఎక్కువ. బిందె నీళ్లు 15 పైసలు, 20 పైసలు పెట్టి కొంటున్నారు. ఎండాకాలంలో యింకా ఎక్కువ అవస్థగా ఉంటుంది. ఈ స్కీముకి శంకుస్థాపన జరిగి ధనాభావంవల్ల పని జరగడం లేదు. ఈ సంవత్సరం పని ఉన్నా లక్ష రూపాయలు విడుదల కాలేదు. తరువాత ఎల్. ఐ. సీ లోన్ అసిస్టెన్సు 2/3 కాస్ట్ ఆఫ్ ది స్కీము వస్తుంది. కాబట్టి కన్‌సాలిడేటెడ్ స్టేటుమెంటులో మంగళగిరిని చేర్చి తప్పకుండా లోన్ అసిస్టెన్సుతో పూర్తిచేయడానికి హామీ యిస్తారా ?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :.... ప్రస్తుతం లక్ష రూపాయలు ఖర్చుపెడతాం. ఎల్. ఐ. సి. లోన్ అప్లయి చేసినాకా లోను తీసుకుని రిపేర్ చేయడం జరుగుతుంది,

శ్రీ ప్రగడ కోటయ్య :— ప్రభుత్వం నిర్ణయం చేసిన స్కీము ఎంతవరకు వచ్చింది ? టోటల్ ఎస్టిమేటు ఎంత ? మీరు యిచ్చిన లక్షరూపాయలతో చేయడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది ?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— టోటల్ ఎస్టిమేటు రు. 12.4 లక్షలు, రు. 8 లక్షలు ఖర్చుపెట్టినాం. రు. 4.4 లక్షలు ఖర్చు పెట్టాలి. అది త్వరలోనే పూర్తి చేస్తాం.

శ్రీ ప్రగడ కోటయ్య :— ఎప్పటికి పూర్తి అవుతుంది !

మిస్టరు స్పీకర్ :— త్వరలోనే అని చెప్పారు కదా.

శ్రీ ప్రగడ కోటయ్య :— ఇంకా నాలుగు లక్షలు ఖర్చు పెట్టాలంటే ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు ఉంటే 4 సంవత్సరాలు పడుతుంది కదా ?

శ్రీ ఎస్. వెంచరామానాయుడు :— మొత్తం ఎల్.ఐ.సిలోను తీసుకుని త్వరగా పూర్తి చేస్తాం.

శ్రీ వి. వి కేశవరావు :— (సంతనూతలపాడు) మంగళగిరి మేజరు పంచాయతీని మొన్ననే మునిసిపాలిటీ చేశారు. ఇప్పటికైనా అక్కడ సంచసిటీ కరువు లేకుండా చేస్తారా ?

శ్రీ ఎస్. వెంచ రామానాయుడు :.... లక్ష రూపాయలు శాంక్షను చేశాము. ఇమీడియటుగా ఎగ్జిక్యూషను జరుగుతున్నది. మిగిలినది ఎల్. ఐ సి. లోను తీసుకుని మొత్తం పూర్తి చేస్తాం.

## LIFTING OUT OF SEWAGLE WATER IN ELURU CANAL.

520 B—

2486 Q.— Sri Maley Venkatanarayana (Eluru) :— Will the Hon'ble Minister for Health and Medical be pleased to state :—

a) Whether it is not a fact that the drain water from the Government Hospital of Vijayawada and water used by the public s being let out into the Eluru canal ?

b) if so, whether it will not affect the health of the public of Eluru, who drink the water polluted by the sewage ; and

c) the steps proposed to be teken by the Government in this regard ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— a) Drain water from the Government Hospital, Vijayawada is not let out into Eluru canal. Occasionally, the surface wash water from the emergency out-patient Department may be washed into canal. Regarding the municipal drain water, a part of the drain water from the old town and also from thes urface drains from Purnanandampet are let out directly into Eluru canal.

b) The water flowing directly in the irrigation canals is not pure and is not fit for drinking purposes. It is also not possible to maintain the purity of the water for drinking purposes in any open canal where the chance of contamination continues during its entire course

c) Does not arise.

## LIFTING OUT OF SEWAGE WATER BY VUYYUR SUGAR FACTORY INTO KOLLERU.

S N. Q. No. 2486-S Sri Maley Venkatanarayara Will he Hon'ble Minister for Health and Medical be pleased to state :

a) Whether it has been brought to the notice of the Government that on account of the letting out of sewage by the sugar factory at Vuyyuru in Krishna district into Kolleru through Budameru, large number of fish in Kolleru are perishing, as a result of which Government is losing revenue , and

b) if so, the steps taken in the matter ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— a) Complaints were received by the Disrict Medical and Health Officer, Krishna from Gudivada and nearby areas that theeffluents let out from the Vuyyuru Sugar Factory are a source of nuisance and some times causing death of fish near about Kolleru,

b) The Factory has been advised to construct a large settling tank and treatment of effluent with lime and dilution before discharging into canal. This is being implemented by the Factory.

శ్రీ ఎం. వెంకటనారాయణ :— విజయవాడ పట్టణంలో ఉన్న మొత్తం హాస్పిటల్ నీరు గాని పట్టణంలో ఫస్టు వార్డులో పూర్ణానందపేటలో నీరు ఏలూరు కాలువలోని వదిలి పెట్టారు. ఏలూరు పట్టణంలో గవర్నమెంటు హాస్పిటలు లోని నీటిని తమ్మిలేరు లోనికి ఔట్ లెట్ చేస్తే బాగుంటుంది. కాని అది కూడా ఏలూరు కాలువలోకి పంపిస్తున్నారు. ఏలూరు కాలువ పొడుగునా ప్రజలు ఏలూరు పట్టణ ప్రజలు త్రాగవలసిన నీరు అదే. అందుచేత వీటిని రక్షించడానికి స్కీము తీసుకుంటారా ?

Sri Mohd- Ibrahim Ali Ansari :— Sir, after all it is an irrigation canal and it is very difficult to protect it.

శ్రీ కె రామనాథం (ముదినేపల్లి) :— ఆ కాలువ నీరు నాట్ ఫిట్ ఫర్ డ్రింకింగ్ అని మంత్రిగారు చెప్పారు. అన్ని చెరువులకు అదే నీరు పెట్టుకుంటున్నారు. ప్రత్యేకంగా ప్రొటెక్టెడ్ వాటరు సప్లయి ఏ గ్రామాలకులేదు. అది పొల్యూషనువల్ల త్రాగడానికి వీలు లేకుండా ఉంది. ఉయ్యూరు చెక్కెర ఫ్యాక్టరీనుంచి వచ్చే మొలాసెస్ నీరు భరించడానికి వీలు లేకుండా వాసన కొడుతూ ఏలూరు కాలువలోకి వదులు తున్నారు. పొల్యూషను జరుగకుండా మంచినీటి టాంక్ తొందరగా కన్‌స్ట్రక్ట్ అయేటట్లు చేస్తారా ?

Sri Mohd. Ibrahim Ali Ansari : Sir, I have already submitted ahat we have inspected the factory and they have eonstructed a big sort of wall and letting in the water there.

Sri T. V- S Chalapati Rao :— Has the Government submitted any samples of this canal or tank water for chemical analysis ? If so, what is the result ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— We have not reeeived the report,

Sri T. V. S. Chalapathi Rao :— Have you submitted any samples or analysis? If not, are you planning to submit it for analysis?

Sri Mohd. Ibrahim Ali Ansari :— We will send the water for chemical analysis,

Mr. Speaker :— Just before the commencement of the Budget Session. a Resolution was passed and sent to the Central Government delegating the powers to Central Government to make a Legislation in regard to pollution of water.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపూర్) :— షుగర్ ఫ్యాక్టరీలు వున్న ప్రతి చోట ఇది ఒక పెద్ద సమస్యగా వుంటున్నది. వెస్ట్ గోదావరి జిల్లాలోని పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీయొక్క మొలాసిస్ ప్రతి సంవత్సరము అక్కడున్న కాలువ లోకి వెడుతున్నది. దానివల్ల చేపల ప్రొడక్షను దెబ్బ తింటున్నది. ఒక చోట సమస్య కాదు, రాష్ట్రము మొత్తము మీద ప్రభుత్వము ప్రత్యేక చర్య తీసుకొని ఎంక్వయిరీ చేయించి ఆల్టర్‌నేటివ్ సోర్స్ ఆలోచించేదానికి ప్రయత్నిస్తారా ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— To the extent possible, we are taking action and instructing the concerned factories.

Mr. Speaker :— It is not a question of mercy to be shown by the factories. If they do not carry out your instructions, is there not any possibility to take action against them under Public Health Act ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— In one or two cases, we have asked to prosecute them.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— విశాఖపట్టణము పాలిమార్స్ ఏరియా, ఇక్కడ సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ, రాజమండ్రి పేపరు మిల్లు, ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ ఇవన్నీ ఇట్లాగే వున్నవి. ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ దగ్గర టాంక్ కట్టారు అంటున్నారు. ఆఫీసర్స్ వచ్చినపుడు టాంక్స్ క్లోజ్ చేస్తారు. లేనపుడు వదిలి వేస్తారు. వూరు అంతా వాసన కొడుతోంది. కనీసము ప్రొటెక్టెడ్ వాటరును సప్లయి చేయలేక పోయినా ఈ వాటరును అయినా ప్రొటెక్ట్ చేయడానికి ప్రయత్నము చేస్తారా!

Sri Mohd. Ibrahim Ali Ansari :— It is a separate question.

Sri Vavilala Gopalakrishnaiah : You said you are asking your Department to do it. What happened to Vizag? They have referred it to the Public Health Department. In Rajahmundry, the water is polluted. My suggestion is let them have a Cell and let a separate Office go through these things and do some thing in the matter. Otherwise, there is no use at all.

Sri Mohd. Ibrahim Ali Ansari :— I will get a report and submit before the House.

Mr. Speaker :— You must see that something is done to prevent this.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం-2) :— వారు చేయ లేరు అధ్యక్షా, మంత్రిగారు మంచివారే. ప్రామిస్ చేస్తున్నారు. చేయాలనే వుంటుంది కాని చేయలేక పోతున్నారు. హిందుస్థాన్ పోలిమార్స్ విషయములో మేము 2 కాల్ అటెన్షన్స్ యిస్తే తివరు కూడ ఉత్తర్వు చేశారు, స్పెషల్ అటెన్షన్ తీసుకొని కలెక్టరు నోటీసుకు తీసుకు వచ్చి ఆపు చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఏమీ జరగడము లేదు. ఇప్పుడు మమ్ములను ఎట్లా నమ్మమంటారు వారి మాటలను ?

శ్రీ కె. బుచ్చిరాయుడు :— గవర్నమెంటు ఇన్‌స్ట్రక్షన్సు యిస్తున్నది అంటున్నాడు వాటిని ఖాతరు చేయని వారిమీద యాక్షను తీసుకొన్నారా ?

When you are giving instructions, the Private managements are not caring them, then, what is the use of your giving instructions to them ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— We are taking action. I have already submitted that to the extent possible, we are taking action.

Sri K. Butchirayudu :— You are not.

Sri Mohd. Ibrahim Ali Ansari :— We are serving notices to the factories.

Sri Vavilala Gopalakrishnaiah :— We are not able to understand the meaning of "to the extent possible".

శ్రీ మాలె వెంకట నరాయణ :— దీనికి తీసుకోబోయే చర్యలు టేబుల్ మీద పెట్టించాలని కోరుతున్నాను.

Mr. Speaker :— What is that you propose to do

Sri Mohd. Ibrahim Ali Ansari : I will get the detailed report regarding each individual factory and place it before the House.

Sri N. Ramachandra Reddy :— Is there any penal provision if there is any violation ?

Mr. Speaker :— That is what I asked him before that whether can he take any action against the concerned under Public Health Act. He says that he will get it examined.

Sri N. Ramachandra Reddy :— The Minister says that he will get it examined. But the thing is that action should be taken against those who defaults.

Sri T. V. S. Chalapati Rao :— There is preventive provision in Public Health Act to deal with matter of this sort.

Sri Mohd. Ibrahim Ali Ansari :— I have already submitted that in one or two cases, we have asked for prosecution.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, నిజామాబాదు జిల్లాలో ప్రతిచోట ఇట్లాగే వుంది. కామారెడ్డి ఆల్కాహాలు ఫ్యాక్టరీ ప్రాంతమునుండి పోవడానికి కష్టముగా వుంది. దానికి సెప్టిక్ టాంకులు కట్టవచ్చును కదా. ఈ వాటరును ఎక్కడ పడితే అక్కడ వదిలి పెట్టడమువల్ల అక్కడనుండి పోవడానికి కష్టముగా వుంటున్నది.

Sri Vavilala Gopalakrishnayya :— It is a subjct of Municipality and the execution part is rested with the Health Department. When the part of implementation comes, Municipality says that it is concerned with the Public Health and Public Health says that it is concerned with the Municipality. What is the Hon'ble Minister is going to do to overcome this difficulty in implementing the arrest of water pollution ?

## VACANT POSTS OF ASSISTANT CIVIL SURGEONS

520 D.—

S. N. Q. No. 2490-Y- Short Notice Question by Sarvasri Vavilala Gopalakrishniah, Agarala Eswara Reddy and M. B. Parankusam, (Vunukuru) :— Will the Hon'ble Minister for Health and Medical be pleased to state :

a) how many vacancies of Civil Assistant Surgeons were there in the State by the end of March, 1971

b) the number of candidates sponsored by each of the Employment Exchanges of Hyderabad and the Districts for the said vacancies ;

c) the number out of them selected and appointed to the said vacancies

d) the number of the appointed candidates actually reported for duty so far and

e) Whether any candidates who passed the Medical Degree Examination in 1969 were appointed to any of those vacancies?

Sri Mohd. Ibrahim Ali Ansari :— a) to e) The particulars are being collected and they will be placed on the Table of the House.

I submit that the notice was rceived on 18th and it was not possible to collect the information I have asked for the information As soon as we receive it, I will place it before the House.

Sri T. V. S. Chalapathi Rao :— Will he place the information before the close of this Session ? Will you please expedite ?

శ్రీ కె. రామనాధం :— అధ్యక్షా, ఈ పోస్ట్సుకి డాక్టర్లను టెంపరరీగా మాత్రమే అప్పాయింట్ చేస్తున్నాను, పబ్లిక్ సర్వీసు కమీషను ద్వారా సెలక్షను ఎప్పుడు జరుగుతుంది ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— Separate question, Sir,

Sri Vavilala Gopalakrishnayya :— Let the Minister furnish the information by 30th, Sir.

Sri Mohd. Ibrahim Ali Ansari :— Yes Sir. This can be postponed

IMPLEMENTATION OF G. O. Ms. No. 193 IN N. S. PROJECT

520 E—

* 2489—H. Sri G. Venkata Reddy (Parchur) Sri V. Linga Reddy; (Macherla) Sri K. Venkateswarlu, (Gurujala) Will the Hon'ble Minister for Irrigation be pleased to state :

(a) Why the orders issued by Govt. in G O. Ms. No. 193. Fin. (F. R) Deptt., dt, 29-6-70 have not so far been implemented by the Financial Adviser and Chief Accounts Officer, N S. P., in respect of the Accounts Organisations of N. S. Project,

(b) Is it not a fact that huge expenditure is being incurred on account of the Payment of deputation allowance since 1956 despite the repeated instructions from Finance Department; and

(c) if so, the reasons for not implementing the said orders ?

Sri S. Sidda Reddy :—

(a) The intention behind the Govt. orders dt. 9th June, 1970 that the borrowing organisations should as far as possible build up their own cadres applies to organisations of a permanent nature. As the project Organisations are in their nature temporary, the question of building up of a cadre separately for them may not be possible and has to be linked up with the question of absorbing these men later in other permanent organisation. Further, in the accounts Organisation, it is always prudent to have the experienced accounts staff also from the Audit & Accounts Department. Taking these points into account the Goverment have prescribed a ratio of 2 : 1 between I. A. A. D, and State personnel and this is being ollowed as far as practicable.

(b) Deputation allowance has to be paid to deputationists taken from Audit Department in accordance with the orders issued by the Government of India from time to time. The total amount of deputation allowance paid since 1956 amounts to about Rs. 4½ lakhs and works upto an average of Rs. 30:000/- per annum.

(c) Already covered under 'a' above.

శ్రీ జి. వెంకటరెడ్డి :.... గవర్నమెంటు ఇచ్చిన ఏ ఆర్డరును కూడా ఇంప్లిమెంటు చేయక పోవటానికి కారణం ఏమిటి ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— చేస్తూనే వున్నాము. కాని ఇది ఎకౌంట్స్ వ్యవహారం. ఎక్స్‌పీరియన్స్ పీపుల్ కావాలి. ప్రయత్నం చేస్తూనే వున్నాము. Except one or two categories, proportion is being maintained now. సెక్షన్ ఆఫీసర్స్ వున్నారు. హైదరాబాదు ఆఫీసులో టోటల్ 6 వుంటే 2: 1 ప్రపోర్షన్‌లో వున్నారు. అసిస్టెంట్స్ మొత్తం 13 వుంటే డెప్యుటేషన్‌లో వున్నవారు ఇద్దరు. స్టేట్ వారు 11 మంది వున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో వున్నవారు. Except one or two categories the ratios are maintained.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మన గవర్నమెంటుకు స్టాఫ్ తయారు చేసుకోవడం చేతగాక అరువు తెచ్చు కొంటున్నదా ? ఎ. జి. ఆఫీసునుంచి తీసుకోవటం ఎందుకూ ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— మనది టెంపొరరి డిపార్టుమెంటు. రిక్రూట్ చేస్తామనుకోండి. రేపు వీరిని ఎక్కడ ఎబ్జార్బ్ చేయాలి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎక్కడ కావలసి వచ్చినా ఎ. జి. ఆఫీసునుండి తీసుకురావటం కంటే మన స్టేట్ వారినే ఎందుకు తయారు చేయకూడదు?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఇది ఒక అర్ధరాత్రిలో అయ్యేది కాదు మనం 56 లో రిక్రూట్ చేసిన ఎల్. డి. సి. అందరినీ ప్రమోట్ చేస్తున్నాము. కెపాసిటి, ట్రయినింగ్ కావాలి. ఇవాళ లేటెస్ట్ పొజిషన్ చూడండి. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఫైనాన్షియల్ ఎడ్వైజరు వున్నారు-రిమైండ్-రెండు కేటగిరీస్‌లో తప్ప 2. 1 ప్రపోర్షన్‌లో మెయిన్‌టెన్ చేస్తున్నాము.

శ్రీ ప్రగడ కోటయ్య :— దీనిలో ఒక ఫండమెంటల్ ఇష్యూ ఇన్‌వాల్వ్ అయివుంది. ప్రతి సందర్భంలోనూ మనకు అవసరం వచ్చినప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండో ఎ. జి ఆఫీస్ నుండో డెప్యుటేషన్ తెచ్చుకోవటం, ఇతర ఇన్‌స్టిట్యూషన్స్‌లో అవసరం వస్తే మన తాలూకా సిబ్బందిని పెట్టటం ఈ విధంగా ఎంప్లాయ్‌మెంటు అపర్చునిటీస్‌ను గవర్నమెంటు వలిపె చేస్తున్నది. ఈ పాలసీని విర

మిస్తారా? గవర్నమెంటు ఆఫీసర్సు 5,6 వేలమంది నాన్ ఆఫిషియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో పని చేస్తున్నారు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— దేనిని దృష్టిలో పెట్టుకొని మాట్లాడు తున్నారో అర్థం కావటం లేదు,

శ్రీ ప్రగడ కోటయ్య :— మనకు కావాలంటే ఇతర డిపార్టుమెంటులనుంచి తీసుకు వస్తున్నారు. ఇతర ఆర్గనైజేషన్స్‌కు కావలసి వచ్చినప్పుడు మన స్టాఫ్‌ను పెడు తున్నారు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— నాగార్జునసాగర్ కు వున్నది. టెంపరరీ డిపార్టు మెంటు. అక్కడ స్టాఫ్‌ను వెస్తే తరువాత వారిని ఎక్కడ ఎబ్జార్బ్ చెయ్యాలి? ఎక్కౌంట్స్ ఎక్స్‌పీరి యన్స్ పీపుల్ చేయకపోతే మీరే లెక్కలు సరిగా లేవని అంటారు. రిక్రూట్ చేసిన వారిని ఎక్స్‌పీరియన్స్ వారిని, సమర్థులైనవారిని ప్రమోట్ చేస్తు న్నాము.

శ్రీ టి. వెంకటరెడ్డి :— మనకే ఒక ఎక్కౌంట్స్ డిపార్టుమెంటు ఎందుకు వుండకూడదు ? ఎ. జి. ఆఫీసునుండి తీసుకోవలసిన అవసరం ఏమి వుంది ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— మొదట రిక్రూట్ అయినవారు ఎల్. డి. సి. లు యు. డి. సి. లు అవుతున్నారు. యు. డి. సి. లు సూపరింటెండెంట్లు అవుతున్నారు. స్టార్ట్ కాగానే ఎక్కౌంటెంట్‌గా ఎలా వస్తాడు ?

## ASSIGNMENT OF KUNTA LAND REVANUR VILLAGE KOILAKUNTLA TALUK,

480 A —

* 2490-N. Q — Sri R. Mahananda, (Darsi)

Will the Hon'ble Minister for Revenue bepleased to state

(a) Whether it is a fact that a kunta in Revanur Village in Koilakuntla taluk of Kurnool Dt. is being used for drinking water purposes from time immemorial; storing water from K. C. Canal;

(b) What is the extent of the kunta ?

(c) Whether it a fact that no drinking water is available in any place in the said village:

(d) Whether it is a fact that the kunta land is assigned to the landless poor;

(e) Whether this assignment has been approved by the Assignment Committee;

(f) Whether the Villagers represented their grievences to the Government for issue of stay orders;

(g) Did the Government grant stay orders; and

(h) If so, whether the stay orders have been implemented ?

The Minister for Irrigation deputised the Minister for Revenue and answered the question (Sri S. Siddha Reddy)

(a) Yes, Sir.

(b) About 12.00 acres.

(c) There are three public wells and a private well which are the main sources for drinking water to the Villagers.

(d) No

(e) Does not arise.

(f) Yes, Sir.

(g) Yes, Sir.

(h) Yes. Sir,

శ్రీ ఆర్. మహానంద :— 'ఏ'కి సమాధానం చెబుతూ 12ఎకరాలని అన్నారు. కుంట స్థలం ఇవ్వలేదని చెప్పారు. అది పొరపాటు. కొద్ది చోటు వదిలిపెటి మిగిలిందంతా ఇచ్చారు స్టే ఆర్డర్సు వచ్చిన తరువాత రెవిన్యూ అధికారులు, అక్కడవుండే తహసీల్దారు. సబ్ కలెక్టరు పోలీసులను తీసుకువెళ్ళి వీరిని ఎంటర్ కాకుండా చేసి వేసిన కట్టలు డిమాలిష్ చేసినమాట యధార్థమా ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :— నా దగ్గర ఆ వివరాలు లేవు.

శ్రీ ఆర్. మహానంద :— వివరాలు లేవంటే ఎట్లా ! ఇది మంచినీరు త్రాగే కుంట పూర్వపు రాజులు మంచినీటికి కుంటలు త్రవ్విస్తే ఈ ప్రభుత్వానికి వాటిని పూడ్చడమేనా పని ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :— ప్రభుత్వం ఉద్దేశం కుంటను మంచినీటికి వుంచాలని అందుకే ఎసైన్ మెంట్ ను స్టే చేయుటం.

Mr. Speaker :— Because of the stay order the member has not put the question.

Sri S. Siddha Reddi :— My information is the order is implemented;

Mr. Speaker :— That they have defied the Government Order.

Sri S. Siddha Reddi :- We will see that it is implemented

Sri R. Mahananda :— Till to-day it has not been implemented.

Will the Government take action against those who violated the instructions of the order.

Sri R. Mahananda :— 'There is a fresh water kunta in the villa. ge. But it was not given effect to that thing.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఇంప్లిమెంటు కాలేదంటే మీ ఉద్దేశం ఏమిటి? వారు దున్నుతున్నారంటారా.

శ్రీ ఆర్. మహానంద :— ఉత్తర్వు పోయిన తర్వాత కూడా పోలీసులను తీసుక వెళ్లారు ఎవరైతే ఎసైన్ చేశారో వారు కట్టవేసింది తీసేశారు కె. సి కెనాల్ నుండి నీరువచ్చేకాలువవుంది దానికి అడ్డకట్టవేశారు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఎసైన్‌మెంటు లేదు. ఎక్‌సాలా కౌలు ఇవ్వమని ఇది వరకు ఆర్డరువుంది. దీనిని స్టే చేశారు.

శ్రీ ఆర్. మహానంద :— కె సి. కెనాల్ నుండి వచ్చే సబ్‌ఛానల్‌కు అడ్డ కట్టవేసి గందరగోళం చేశారు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ప్రపోజల్స్ వచ్చాయి తప్ప ఎసైన్‌మెంట్ ఇవ్వలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— నీరు ప్రవహించే దానిని నీరు రాకుండా చేశారు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఎసైన్‌మెంటు ఇవ్వలేదు ఏక్ సాలా కోసం ఆర్డరు ఇచ్చారు,

Sri S. Sidda Reddi :— We will write to the Collector and ask the Collector to implement the Government order as it is.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఏక్సాల కాస్ట్ కోసము, .... అది కూడా స్టే చేశారు దానిని కుంటగానే ఉంచమన్నారు. అయినప్పటికి వారు చెప్పినట్టుగా మళ్లీ అబ్జెక్షన్ జరుగుతుందంటే, we will write to the Collector and specially ask him to implement the Government order to keep it as drinking water kunta.

మిస్టరు స్పీకరు :— అక్కడ మంచినీటికి అది తప్ప వేరేలేదని వారు చెబుతున్నారు. ఎసైన్‌మెంట్ దరఖాస్తు పెట్టారో, ఏక్సాల లీజ్‌కు యిచ్చారో తెలియదు. యీ లోపల గవర్నమెంటుకు వ్రాస్తే వారు స్టే ఆర్డరు యిచ్చారు, పోలీసువారిని పెట్టుకొని స్టే ఆర్డరును యింప్లిమెంటు చేయకుండా అక్కడి ప్రజలకు యిబ్బంది కలుగ జేస్తున్నారు. వారి మీద ఏమి యాక్షన్ తీసుకున్నారు. ఎందుకు యాక్షన్ తీసుకో లేదు అని వారు అంటున్నారు.

శ్రీ ఆర్. మహానంద :— ఆ ఊరులో మంచినీళ్ల బావులున్నా, మంచి నీళ్లు పడవు. కె. సి. కెనాల్ నుండి తీసుక రావలసిన అవసరము ఉంది.

Mr. Speaker :— There is no other source excepting this kunta. It is very clear that officers have not implemented the stay order of the Government. What action the Government proposes to take against them ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— బావులున్నా లేకపోయినా అది మంచినీళ్ళ కుంట. We will verify and if anybody has not implemented the order, proper action will be taken against him.

Sri R. Mahananda :— Before the Government gives assignment they should consult the Assignment Committee. Have they consulted ? Have they taken the opinion of the villages ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— కొంతవరకు పొరపాటు జరిగింది. అందువల్ల షోకాజ్ నోటీసు యివ్వడము జరిగింది. ఎక్స్‌ప్లేనేషన్ వచ్చిన తరువాత వారి మీద తగిన చర్యలు తీసుకోబడుతాయి

శ్రీ జి. వెంకటరెడ్డి :— ఎక్కడైతే డిస్ప్యూట్ లేదో అక్కడ హరిజనులకు గిరిజనులకు భూములు యివ్వకూడదని ఎవరు అనడము లేదు. అది మంచినీళ్ళ కుంట అన్నారు. గ్రామస్థులంతా యిది మంచినీళ్ళ కుంట అని అబ్జెక్షన్ పెడితే, దానిని ఎసైన్‌మెంట్ చేశారు. టెంపరరీ పర్మిషన్ యిచ్చాము. ఎక్సాలకు యిచ్చామంటే, వారు అక్యుపేషన్‌లో వుంటారు. అక్యుపేషన్‌లో వున్నప్పుడు, ఎక్సాలకు పర్మిషన్ యిచ్చినప్పుడు automatically it has to go to the civil court for injunction order. అసలు యీ కుంటల వ్యవహారములో ప్రభుత్వము దృష్టిలోకి తీసుకొని నిర్ణయము చేసి కమ్యూనికేట్ చేయకపోతే, కుంటలు పోతున్నాయి. పశువులు త్రాగడానికి కూడా నీళ్లు లేకుండా పోతున్నాయి. కుంటలను పూడ్చి వేస్తున్నారు. ఎసైన్‌మెంట్ చేస్తున్నారు. అందుకని పాలసి డిసిషన్ తీసుకోవలసిన అవసరముంది. ఎసైన్‌మెంటు కమిటీస్‌ను వేశారు. రెవిన్యూ డిపార్టుమెంటునుండి జి. ఓ. ను కూడా యిష్యూ చేశారు. ఎసైన్‌మెంటుకు సంబంధించి డిస్ప్యూట్ వుంటే అక్కడ లోకల్ ఎం. ఎల్. ఎ. కు, సమితి ప్రెసిడెంటుకు అడ్వాన్స్‌గా నోటీసుయిచ్చి స్పాట్‌లో ఆర్. డి. ఓ. నిర్ణయము చేయాలని ఆర్డరు వుండే, ఆ ఎసైన్‌మెంటు కమిటీని పిలువడము లేదు. ఖాతరు చేయడము లేదు. అందుకని, డిస్ప్యూట్‌లో వున్నదాని గురించి, కన్సల్ట్ చేయకుండా, ఆర్డర్స్ పాసు చేస్తే, ఆ ఆర్డర్సును క్యాన్సల్ చేయడానికి ప్రభుత్వము తయారుగా వుందా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— బావులు వున్నాయని వారే చెబుతున్నారు.

మిస్టరు స్పీకరు :— ఆ రూల్సును వాయిలేట్ చేస్తున్నారని కూడా వారే చెబుతున్నారు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— వాయిలేట్ చేసినవారి మీద యాక్షన్ తీసుకుంటారు.

మిస్టరు స్పీకరు :— వారు అడిగేది యింతవరకు ఏమి చేశారని.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— రూల్సు వున్నవి. అవసరంగా రూల్సు చేయవలసిన పని లేదని వారే అంటున్నారు. రూల్సు ప్రకారముగా ఆఫీసర్సు నడవడము లేదంటున్నారు. నడవనప్పుడు తప్పని సరిగా యాక్షన్ తీసుకుంటాము. యీ వ్యవహారములో తీసుకుంటున్నాము.

శ్రీ జి. వెంకటరెడ్డి :— ఆ రూల్సు వాయిలెట్ చేసి ఆర్డర్సు పాసు చేస్తే, యివన్ని నల్ అండ్ వాయిడ్ అని ప్రభుత్వము చెప్పగలుగుతుందా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— తప్పకుండా.

శ్రీ జి. వెంకటరెడ్డి :— తహసిల్దారుగాని, ఆర్. డి. ఓ. గాని యీ రూల్సు ప్రకారముగా ఎసైన్‌మెంట్ కమిటీని కన్సల్ట్ చేయకుండా, నోటీసు యిచ్చి విచారణ చేయకుండా చేస్తే, అది నల్ అండ్ వాయిడ్ అని ప్రభుత్వము నిర్ణయము చేయగలుగుతుందా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— అది చెప్పవలసిన అవసరము లేదు. రూల్సుకు వ్యతిరేకంగా ఎసైన్‌మెంటు ఎట్లా వుంటుంది ? తప్పే.

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు :— పూర్వము కృష్ణదేవరాయల కాలమునుండి మా రాయలసీమలో, వాటర్‌ను కీప్ అప్ చేయటానికి కుంటలు కట్టారు. ఇండిస్క్రిమినేట్‌గా పట్టాలు యివ్వడముగాని, ఎకరాలకు గాని దోసాలకుగాని యివ్వడము అక్కడ కంప్లీటుగా వాటర్ లేకుండా పోయింది. అందుకని ప్రభుత్వము పాలసి డిసిషన్ తీసుకొని, ఆ వాటర్ సోర్సెస్‌ను కీప్ అప్ చేయడానికి మరి ఎకరాల, దోసాలకు యివ్వకుండా, యింకా పోయినటువంటివాటిని మరమ్మత్తు చేయడానికి పాలసి డిసిషన్ తీసుకుంటేతప్ప ఆ ఏరియాలో డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ సాల్వ్ చేయలేరు. అట్లా చేయడానికి ప్రభుత్వము స్టెప్స్ తీసుకుంటుందా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— పాలసి డిసిషన్ అంటే అసలు రెవిన్యూ మంత్రిగారు ఆలోచన చేయాలి.

శ్రీ ఎ. మాధవరావు :— పేదవారికి ఎసైన్‌మెంటు యివ్వడములో ఎవర్కి ఆక్షేపణ లేదు. అయితే మందబయలులాంటివి, కమ్యూనల్ పర్పసెస్‌కు సెట్ ఎపార్ట్ చేసినటువంటివి యివ్వడంవల్ల [illegible]

దృష్టికి తీసుకవచ్చాము. దానిని ఆలోచించడము లేదు, దాని గురించి ప్రభుత్వము ఆలోచించాలి.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఏ రకమైన భూములు ఎసైన్ చేయాలి. చేయకూడదనే విషయము, అది పాలసీ ఎఫేర్. ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు పెద్దలు అంతా ఆలోచించి చేయాలి, దాని గురించి నేను చెప్పలేను. కాని యీ కుంటవరకు, ప్రభుత్వ వుద్దేశము మంచి నీళ్ళ కుంటగానే వుంచాలని. ఏక్సాలకు చేయకూడదని, దానికి తగినటువంటి ఆర్డర్స్ యిస్తాము.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— రోటీన్‌గా ఎంక్వయిరీ చేయండి అంటే మళ్ళీ తహసిల్దారుకు పోతుంది. ఆ విధంగా కలక్టరును పర్సనల్‌గా స్పాట్ యిన్‌స్పెక్షన్ చేసి వారము రోజులలో డిసిషన్ తీసుకొని రిపోర్టు పంపించడానికి ఏమైనా ప్రయత్నము చేస్తారా ?

Mr. Speaker :— Will you inform the House the nature of the action taken by the Government, before the Assembly disperses ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఈ అసెంబ్లీ అయ్యేలోపల కలక్టరును స్వయంగా వెళ్ళి విచారించి లేటెస్ట్ రిపోర్టు తీసుకరమ్మని చెబుతాము.

శ్రీ ఆర్. మహానంద :— అక్కడ ఏమి జరిగిందంటే, వుత్తర్వులు వచ్చిన తరువాత కూడా, ఆ కాలవను చెడగొట్టడము, కట్టను డిమాలిష్ చేయించారు. దగ్గఱ వుండి. రేపు మళ్ళీ అక్కడ కట్ట వుండవలసిందే గదా, మరి ఆ నష్టానికి ఎవరి మీద బాధ్యత పెడుతారు ? కట్ట వేయిస్తారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— కలక్టరుగారిని స్వయంగా వెళ్ళి తనిఖీ చేసి అక్కడ ఏమేమి జరిగింది, ఏమి చర్యలు తీసుకోవాలనే దాని గురించి మొత్తం రిపోర్టు తెప్పిస్తాను.

మిష్టరు స్పీకరు :— ఆ ఆఫీసర్స్‌ను అక్కడ పెట్టి విచారణ చేయిస్తారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— అప్పుడేగదా తెలిసేది....

మిస్టర్ స్పీకర్ :— వారిని అక్కడ పెట్టి విచారణ చేయిస్తే, చెప్పేవారు కూడా చెప్పరు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— కలక్టరుగారు పోయిన తరువాత అదేమి వుండదు, లోకల్ ఆఫీసర్స్ అయితే వేరు....

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి :— మంత్రులందరిది జాయింట్ రెస్పాన్సిబిలిటీ, ప్రతి మంత్రి వేరే రెస్పాన్సిబులిటి ఫీలు చేసి ఆక్టు చేయజాలరు. స్పెసిఫిక్‌గా ప్రశ్న ఏమంటే, వాటిని మంచినీళ్ళ కుంటలుగానే రిజర్వ్ చేయడానికి జనరల్ పాలసీగా ప్రభుత్వము ఆలోచిస్తుందా ? అంటే ముఖ్యమంత్రిగారు రెవిన్యూ మంత్రిగారు

లేరనే మాట సరైనది గాదు, ప్రభుత్వము ఆలోచన చేస్తున్నప్పుడు, కంబైన్డ్‌గా ఆలోచన చేసి రిజెక్ట్ చేయవచ్చు, చేయకపోవచ్చు, ఆలోచన చేస్తారా లేదా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— జాయింట్ రెస్పాన్సిబిలిటీ అనేది సత్యమే, కానియిది వారి పోర్టిఫోలియో, వారికి పాత అనుభవము వుంది. ఎసైన్‌మెంటు వ్యవహారము అనేకసార్లు జరుగుతూ వచ్చింది.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి :— ఈ విషయములో రీకన్సిడర్ చేస్తారా ? ఆలోచన చేసిన తరువాత మీరు రిజెక్ట్ చేయవచ్చు,

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఆ మంత్రిగారిని కనుక్కుంటేగాని తెలియదు, ఇంత వరకు ఆలోచించారో లేదో తెలియదు, ఇంతవరకే ఆలోచిస్తే యిప్పుడు చేయవలసిన అవసరము లేదు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి :— అందరు చెప్పిన తరువాత రికన్సిడర్ చేయాలి ...

శ్రీ ఎ. మాధవరావు :— ఏమి డిసిషన్ తీసుకున్నది — పాలసీ డిసిషన్ గురించి - రెవిన్యూ మంత్రిగారిని అడాగాలంటే, మరి ఎప్పుడు చెబుతారు? యు మస్ట్ హావ్ సమ్ యిన్ఫర్మేషన్ ఎబౌట్ యిట్.

శ్రీ యస్. సిద్దారెడ్డి :— గౌరవ సభ్యుల అభిప్రాయాలు ఆ మంత్రిగారికి తెలుపుతాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :— ఎసైన్‌మెంటు వ్యవహారము గురించి ఆర్డర్స్ వ్యవహారము గురించి మెంబర్సు ప్రశ్నలు వేశారు. అవి అన్ని దృష్టిలో పెట్టుకొని దీని విషయములో అసెంబ్లీ సమావేశాలు అయ్యేలోపల ప్రభుత్వము యొక్క అభిప్రాయము మరి ఒక ఆర్డరు యిష్యూ చేయడానికి ప్రయత్నము చేసి, ఆ వివరాలు టేబుల్‌మీద పెడుతారా ? లేకపోతే చాలా కష్టము క్రాష్ ప్రోగ్రాము అంటున్నాము. కాని Government instructions are being flouted and violated. Nobody is caring.

Mr. Speaker :— Please make a note of all these.

Sri S. Sidda Reddy :— I will convey the feelings of the hon. Members to the Revenue Minister.

శ్రీ జి. వెంకటరెడ్డి:— తమరు డైరెక్షన్ అయినా యివ్వండి. లేకపోతే రెవిన్యూ మినిష్టరు గారికి అయినా చెప్పండి.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— రెవిన్యూ మంత్రిగారు వచ్చిన తరువాత గౌరవ సభ్యులు చేసిన సూచనలను వారికి చెబుతాను.

Mr. Speaker :— After the Revenue Minister comes, please convey the views of the Members to him and place the information on the Table of the House. After it is placed on the Table of the House, I will ask the Members again, if necessary, to give notice of another short notice question.

Sri S. Sidda Reddi :— Is it about kunta affairs, Sir ?

Mr. Speaker :— About the policy of the Government in regard to this and in regard to drinking water sources when there is no other drinking water source in a village, such ponds should be kept for communal purposes and should not be assigned.

## III BUSINESS OF THE HOUSE

Mr. Speaker :— Now, Sri NarasingaRao has given notice under Rule 341 which reads like this : "I want to raise an urgent matter of public importance about the severe lathi-charge on peaceful demonstration at Karimnagar on 19th August at 5 00 P. M. against the visit of the Chief Minister resulting in severe injury to Mr. M. Satyanarayana Rao. M. P." and arrests etc, (CRIES OF 'SHAME' 'SHAME)

With regard to the same matter, including Sri Narasinga Rao, Sarvashri N. Ramachandra Reddy, Purushothama Rao and Madan Mohan have given notice of adiournment motion which reads like this: "That on 19th August 1971 at about 5 P M the DIG has ordered a lathi-charge on the peaceful demenstrators of Praja Samithi ............... resulting in severe head injury to Mr. Satyanarayana Rao, M P. and many others and arrest of many T PS leaders and student leaders, when the Chief Minister visited Karimnagar." I am disallowing this under Rule 64 (vi) which says 'the motion shall not anticipate a matter which has been previously posted for consideration: In determining whether a discussion is out of order on the ground of anticipation, regard shall be had by the Speaker to the probability of the matter anticipated being brought before the Assembly within a reasonable time.' Today, the Home Demand is going to be moved and there will be discussion for two days. The members can refer to it under this. I am, therefore, disallowing it.

Sri G. Rajaram :— Where is the anticipation ?

Mr. Speaker :— Anticipation means if it is coming up before an opportunity is given the members can refer to it. Apart from that, since the members have got an opportunity of referring to this during discussion on Home Demand which is going to be moved today, it is disallowed under Rule 64 (vi). However, it is admitted

under Rule 73. Now, all this will be clubbed together and tomorrow the Home Minister will be able to make a statement.

Sri J. Vengal Rao :— Yes

Sri N. Ramachandra Reddy:— I have given another notice under Rule 341 with regard to the reduction in the coarse rice price,

Mr. Speaker :— That, of course, I have admitted under Rule 73. I said, it may be taken up tomorrow, if possible. otherwise the next working day. If you can be present, well and good, if you can't be present you can ask somebody else.

Sri N. Ramrchandra Reddy :— It can be taken up tomorrow.

Mr. Speaker :— If the Minister agrees, I have no objection. I said 25 th if the Minister says he won't be able to make a statement before.

Sri N. Ramachandra Reddy :— In this connection, all the Opposition Parties including the Congress Party members have signed a memorandum to the effect that the prices of coarse rice can be reduced by Rs. 12-70.

Mr. Speaker :— I realise the importance of it, That is why, I have admitted it under Rule 73.

Sri N. Ramachandra Reddy :— The other day the Chief Minister and the Civil Supplies Minister made a statement that they are doing a favour.

Mr. Speaker :— I do not know whether it is a favour. I am not concerned. I realise the importance of it. That is why, I have admitted under Rule 73 and posted it.

Sri N. Ramachandra Reddy ;— Let me make one point clear. The other day the Civil Supplies Minister announced that rice will be sold.

Mr. Speaker :— You can say all this tomorrow.

Sri N. Ramachandra Reddy :— My submission is sale of rice at Rs. 1/- is not a favour. It can be further reduced by Rs. 13/- per quintal. So, I am submitting a memorandum. You can pass it on to the concerned Minister.

(At this stage, Sri N. Ramachandra Reddy went upto the Speaker and handed over the Memorandum)

Mr. Speaker :— I will pass it on. When will you make the statement.

Sri A. Sanjeeva Reddy :— The Civil Supplies Commissioner and other officials are in Delhi for a conference, I will be able to make a statement only after the 25th.

Sri N. Ramachandra Reddy :— After cereful discussion, this memorandum has been prepared. All the parties have unanimously subscribed to that memorandum.

Mr. Speaker :— 22nd,23rd and 24th are not working days. 5 day swill elapse by the time he will be making a statement. There is no doubt that it is an important matter,

Sri A. Sanjeeva Reddy ;— All the concerned officials are in Delhi.

Mr. Speaker :— Please try to make a statement tomorrow. Make an honest effort. If for any reason you can't make it then we can consider about it.

Sri N. Ramachandra Reddy :— The State Government can reduce the price by Rs. 8/-.

Mr. Speaker :— All aspects will be considered.

Sri N. Ramachndra Reddy :— As far as the State Government is concerned. leave a lone the FCI———

Sri C. V. K. Rao :— This is an important matter. You have converted it as call attention. Please see that opportunity is given to all members.

Mr. Speaker :— There will be no discussion under Rule 73. Now, it was already decided in consultation with the leaders that before we disperse or as early as possible there should be further discussion with regard to the drought situation in the State. When that is decided, you can certainly refer to all these things.

Sri C. V. K. Rao :— We have to discuss about the price situation and therefore you must give opporunity to all.

Mr. Speaker :— You can raise it at that time. About the date I will decide as early as possible, say, on the 25 or 26th in consultation wiuh the Leaders of the parties we have already decided to heve another discussion on the drought situation in the State ,

శ్రీ ప్రగడ కోటయ్య :— అప్పటిపరిస్థితివేరు ఇప్పటిపరిస్థితివేరు క్షామపరిస్థితు లున్నందువల్ల ప్రభుత్వం సహాయపడాలని ఉంది. వారు కే జీ. 1-00కి అన్నారు. ఐతే 8-00 రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నారు.

Mr Speaker :— This point was raised on the very day when the Chief Minister made a statement Mr.Lachanna and a number of other members said they have been purchasing in the open-market or from the millers at the rate of Rs.80/-or so, that it is possible for the Government to sell at the rate of 80 or 85 per quin-

tal. The Government said it isnot possible. Anyhow, Mr. N. Rama-chandara Reddy and others after discussions with the Minister feel that still it can be raised. That is why, I have given them an opportunity tomorrow.

శ్రీ ప్రగడ కోటయ్య :— తమరు అప్పుడు ఏమి చెప్పారంటే ఫుడ్ కార్పొరేషను ఆఫీషియల్సు వస్తారు. వారు మంత్రిగారు మీరంతా కూర్చొని డిస్కస్ చేయమని చెప్పారు. మేము డిస్కస్ చేశాము. మేము డిస్కస్ చేసిన తరువాత మళ్ళీ తిరిగి మీ దృష్టికి, హౌసు దృష్టికి తీసుకొని రావలసిన అవసరం ఉంది. అందుచేత కాల్ ఎటెన్షన్‌తో జరిగే వ్యవహారం కాదిది,

మిస్టర్ స్పీకర్ :— దయచేసి కూర్చుంటే నేను ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను. I am not allowing you to speak. I request you to resume you rseat. జనరల్‌గా డిస్కస్ కావాలని సి. వి. కె. రావుగారు అడుగుతున్నారు. ఒక గంట చాలదు, కాల్ ఏటన్షన్ చాలదని మీరు కూడా చెబుతున్నారు. అందుకని ఈ విషయాన్ని గురించి లేచెస్టు పొజిషను మనం దృష్టిలో పెట్టుకొని ఒక రోజు ఫుల్ డిస్కషన్ గాని డిబేటు కాని ఉంటే బాగుంటుందని అనుకున్నాము. ప్రతిపక్ష నాయకుల తోను, లీడర్ ఆఫ్ ది హౌసుతోను సంప్రదించి త్వరలోనే డిస్కషన్ పెట్టుకొందాము.

శ్రీ పి. కోటయ్య :— అలాగే.

Mr. Speaker :— So far as price is concerned, it is a very important matter. A number of members have also raised it. I admitted it under Rule 73. It will come up tomorrow.

## IV. MOTION UNDER RULE 341 OF THE RULES
(re: Collection of interest on land revenue arrears)

श्री बदरी विशाल पित्ती :— नंदित.ल तालुका कड़म कालवा गाँव ं अधिकारियों को हिदायत दी गई है कि भूमि शिस्त् पर ब्याज़ लगाना चाहिए इस के आधार पर हिसाबात तैयार करने के बारे में कहा गया है। जहाँ तक मुझे मालूम है कानून में इस तरह की गुंजाइश नहीं है और न कोई नियम है मैं यह बनना चाहता हूँ क्या इस तरह की हिदायत दी गई है। और अगर दी गई है तो किस कानून या नियम के आधार पर ऐसा किया गया है।

Sri S. Sidda Reddy :— Sir, According to Section 7 of the Revenve Recovery Act, 1864, arrears of land revenue shall bear interest at the rate of 6 per cent per annum. With reference to this provision, village account No. 17 was introduced and the Board of Revenue laid down general instructions regarding interest collection and accounts etc The collection of interest on arrears is with reference to the above statutory provision in the Revenue Recovery Act. For various reasons such as non-collection of interest and non-maintenance of interest account in most of the districts from F. 1359 and as the calculation and collection of the amounts of the previous faslis will cause undue hardship to the ryots, Government, on the recommendation of the Board of Revenue issued orders in G. O. Ms. No. 566 Revenue dated 23-6-1971 to the effect that the levy and collection of interest; on arrears of land revenue upto 1-7-1970 in the State to the extent that it has not already been levied and collected in the State be waived. Government also directed levy and collection of interest from all defeaulters with effect from 1-7-1970. With reference to the above orders, the subordinate officers have issued instructions to the village officers to calculate interest on arrears of land revenue from July 1970 in all villages including Kodamakalva village in Nandyal Taluk, Kurnool District, and the action of the subordinate authorities is therefore in order.

మిస్టర్ స్పీకర్ :— రాష్ట్రంలో లాండు రెవిన్యూ పైన, ఎరియర్సుపైన ఇదివరకు ఎక్కడైనా ఇంట్రెస్టు కలక్టు చేశారా అని వారు అడుగుతున్నారు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఇదివరకు చేయలేదు. యాక్టు ప్రకారంగా చేయవచ్చు

మిస్టర్ స్పీకర్ :— చేయవచ్చు సరే. అసలే వాళ్ళు లాండు రెవిన్యూ అప్పు చేసి, పోస్టుపోను చేసి లాండు రెవిన్యూ ఎరియర్సు కాని. లోను ఎరియర్సు కాని పోస్టుపోను చేయమని చెబుతుంటే వీళ్ళపైన మళ్ళీ ప్రత్యేకంగా ఇంట్రెస్టు కూడా కాలిక్యులేటు చేసి వేయడానికి వాళ్ళు ఏమి పాపం చేశారని వారు అడుగుతున్నారు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఇది స్టేటు మొత్తానికి.

మిస్టర్ స్పీకర్ :— మీకు అధికారం ఉండవచ్చు. మీ అధికారం ఇంతవరకూ కూడా స్టేటులో ఎక్కడా గతంలో చలాయించలేదు. ప్రత్యేకంగా మీరు ఈ గ్రామం వాళ్ళపైన ఎందుకు చలాయించవలసి వచ్చింది. మీ అధికారి ఎవరు ? ఎందుకు ఆ విధంగా చేస్తున్నారు అని అడుగుతున్నారు.

श्री पि· नरसिंग राव :— यह जमहूरियत के दौर में सोमराज का तरीका जनता पर लागू करना मुनासिब ।

Mr. Speaker :— Are they doing under instruction from Government.

Sri S. Sidda Reddy :— They are doing it under the instructions of the Government,

Mr. Speaker :— Is he doing it at his own instance, or is he doing at the instance of the Government ? If he is doing it at his own instance, what action are you going to take against him ?

श्री बदरी विशाल पित्ती :— यह पूरे राज्य के लिए है क्या। कब से किए पहले भी ऐसा किए थे क्या।

श्री एस. सिद्धा रेड्डी :— वह इनफरमेशन मेरे पास नहीं है।

మిసర్ స్పీకర్ :— ఇంట్రెస్టు కలక్టు చేయమని ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చారా ?

श्री बदरी विशाल पित्ती :— ६७ के बाद किस किस साल में कितना वसूल किया।

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— 1.7.70 దాకా మాఫు చేశారు.

మిస్టర్ స్పీకర్ :— ఇప్పటి పరిస్థితులలో ఇక్కడ వర్షాలు లేక బాధ పడుతున్నారు కనుక పన్ను, ఇంటరెస్టు కూడా మీరు లెక్కవేసి కలక్టు చేయమని ఆదేశం ఇచ్చారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— అది వేరే విషయం.

మిస్టర్ స్పీకర్ :— అది వేరే విషయం కాదు.

Land revenue arrears as loan arrears. That is the complaint. The Revenue Officer—R. D. O or the Sub Collector is doing it. That is the complaint against that officer.

శ్రీ యస్. సిద్దారెడ్డి :— ఇప్పుడు ఈ సంవత్సరం సీజనల్ కండిషన్స్ బాగా లేకపోతే ఈ ఇంటరెస్టు కాదు, లాండు రెవిన్యూ కాదు, ఆ ఏరియర్సు కాదు అవన్నీ పోస్టుపోన్ చేసే ఆలోచన ఉంది. అది వేరే సంగతి.

మిస్టర్ స్పీకర్ :— వారు అడిగేది ఏమంటే అసలు గవర్నమెంటుకు ప్రత్యేకంగా ఈ కడమల్ కాలువ గ్రామం మీదే అంటున్నారు.

శ్రీ యస్. సిద్దారెడ్డి :— నేను మనవి చేశాను. ఒక్క ఊరికి కాదు స్టేటు మొత్తంలో ఇది. జూలై 1970 నుంచి లాండు రెవిన్యూ ఏరియర్సు మీద ఇంటరెస్టు ఛార్జి చేసి ఎకౌంట్సు తయారు చేయమన్నారు. అది వేరే సంగతి. ఆ ఆర్డర్సు ఇచ్చే నాటికి సీజనల్ కండిషన్సు బాగా ఉండవచ్చు. ఇప్పుడు సీజనల్ కండిషన్సు బాగా

లేకపోతే త్రూ అవుట్ ది స్టేటుకు అది ఎప్లైయి అవుతుంది. ఆ ఊరికి కూడా అది అప్లైయి అవుతుంది.

श्री बदरी विशाल पित्ती :— ६७ के बाद की वसूली के बारे बताइये ।

श्री एस॰ सिद्धा रेड्डी :— १-७-७० तक जो भी वसूल हुआ । औमें जहाँ कहीं भी वसूल नहीं हुई है । उस हर एक गाँव में वसूल न करने की ताकीद की गई है ।

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— రికవరీ యాక్టు ప్రకారంగా లాండు రెవెన్యూ ఢ్యూస్‌పైన ఇంటరెస్టు వసూలు చేయడానికి రూల్సులో అవకాశంఉందని చెబుతున్నారు. అదే రూల్సులో లోన్సు కలక్టు చేసినట్లయితే గ్రామాధికారులకు ప్రత్యేకంగా వేరే కమిషన్‌ఇవ్వాలని చెప్పి ఉంటే వాళ్ళకు కమిషను ఎందుకు ఇవ్వడం లేదు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ యస్ సిద్దారెడ్డి :— అది వేరే విషయం. లోన్సు వ్యవహారం గురించి మాట్లాడు తున్నాము.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— వచ్చేది రాబట్టుకుంటాము ఇచ్చేది ఇవ్వం అంటే ఎలా.

శ్రీ యస్. సిద్దారెడ్డి :— ఇవి విలేజి ఆఫీసర్సు దగ్గరనుంచి కాదు. రైతుల దగ్గరనుంచి.

श्री बदरी विशाल पित्ती :— कम से कम मौजूदा परिस्थिति को ध्यान में रखते हुए माफी के बारे में कारवाई करेंगे क्या ।

శ్రీ యస్. సిద్దారెడ్డి :— ఇది జనరల్ ఇస్యూ. ఈ సంవత్సరం సీజనల్ కండిషన్సు ఉన్నాయి కాబట్టి ఒక్క ఇంటరెస్టు ఏమిటి లాండు రెవిన్యూ ఏమిటి. ఎరియర్సు ఏమిటి ఇంకా ఇతర లోన్సు ఏమిటి మొత్తం ఆలోచించాలి

మిస్టర్ స్పీకర్ :— వాళ్ళ కంప్లైయింట్ ఏమంటే మీరు ఇన్ని ఇన్‌స్ట్రక్షన్సు సీజనల్ కండిషన్సు సరిగ్గా లేని కారణంచేత లాండు రెవిన్యూ ఎరియర్సు కానివ్వండి, లోను ఎరియర్సు కానివ్వండి ఇవన్నీ పోస్టు పోను చేయాలని ఇచ్చారా ? అటువంటప్పుడు ప్రత్యేకంగా ఈ గ్రామంలో చేస్తున్నారని అంటున్నారు

You are trying to protect the interest of an officer who is not carrying out instructions. The same officer has failed to implement the stay orders of the Government previously.

శ్రీ సి. వెంకటరావు :— ఇప్పుడు గవర్నమెంటు కొన్ని గ్రామాలలో పోస్టు పోను చేయమని వారే ఆదేశాలు ఇచ్చారు. పోస్టు పోను చేయమన్న తరువాత ఇంట రెస్టు ఎట్లా కలక్టు చేస్తారు ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :— ఎక్కడైనా ఒక విలేజీలో చేశారేమో ?

( ఇంటరప్షన్ )

శ్రీ సి. వెంకటరావు :— ఒక్క విలేజి కాదు చాలా చోట్ల అట్లా కలక్టు చేస్తు న్నారు.

Mr. Speaker :— This is a case again, where the same officer is working against the instructions of the Government and the Government is not able to take any action against him. That is the complaint of the members.

శ్రీ సి. వెంకటరావు :— జనరల్ ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వమనండి నాట్ టు కలక్టు ఇంటరెస్టు అని.

శ్రీ సి. సిద్దారెడ్డి :— అదేమిటి, అధ్యక్షా. ఇప్పుడు డెల్టా ఏరియా ఉన్నది అనుకోండి. సీజనల్ కండిషన్సు బట్టి యిస్తారు — డెల్టా అయినా. అంతేగాని పంట పండేచోట యిస్తే ఎట్లా ? రెవిన్యూ వసూలు అయేది ఎట్లా ?

श्री बदरी विशाल पित्ती:— कम से कम अब माफी के बारे में कारवाई करेंगे क्या।

Sri S, Siddha Reddy :— At present there is no proposal :

श्री बदरी विशाल पित्ती ;— खराब परिस्थिति है यह आप भी कहते हैं। तो फिर इस पर विचार करके कारवाई क्यों नहीं करते।

శ్రీ యస్. సిద్దారెడ్డి :— సీజనల్ కండిషన్సు బాగా లేనిచోట్ల, ప్యాసు చేయ దం వేరు.

శ్రీ వై. వెంకటరావు :— (వేమూరు) పోస్టు పోన్ చేసిన తరువాత కలెక్టు చేయకూడదు.

శ్రీ యస్. సిద్దారెడ్డి :— పంట పండినచోట వసూలు చేస్తున్నారు.

శ్రీ వై. వెంకటరావు :— ఇంట్రెస్టు కూడా కలెక్టు చేయకూడదు.

శ్రీ యస్. సిద్దారెడ్డి :— సిస్తు పోస్టు పోన్ చేస్తే ఇంట్రెస్టు పోస్టు పోన్ చేస్తారు.

శ్రీ పి. నరసింగరావు :— ఎడిషనల్ లేంప్ రెవిన్యూ కలెక్షన్ కోర్టు కొట్టి వేశారు. నాలుగు సంవత్సరాలనుంచి గవర్నమెంటు శిస్తు వసూలు చేయలేక పోతోంది. యన్. జి. ఓస్ అండ్ విలేజి ఆఫీసర్సు స్ట్రయిక్ వల్ల. అటువంటప్పుడు ఇంట్రెస్టు ఛార్జి చేయడం ఏమిటి ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :— 1970 వరకు మాఫీ చేసారు. ఆ తరువాతనే ఇంట్రెస్టు చార్జి చేసేది.

Dr. T. V.S Chalapathi Rao :— Mr. Speaker, Sir, Under Rule 341 I gave notice of a motion...... I gave itsh about 7-45 a. m. today........ సె కెటరీ లేరు, హ్యూమకు యిచ్చి వచ్చాము. గం. 7-45 కు యిచ్చాము.

Mr. Speaker :— It has been given at 8-20 a. m. I have got it here.........

డా॥ టి. వి. యస్. చలపతిరావు :— మేము యీ నోటీసుని ఎక్కడ యివ్వాలో ఒక ప్లేను నిర్ణయించండి. లాస్టు టైము హ్యూమకు యిస్తే టైములో వచ్చింది. ఈసారి ఎందుకు రాలేదు. How are you going to protect our rights. We are within the rules......

Mr. Speaker :— You are questioning the correctness of the time noted by the Secretary ?

Dr. T. V. S. Chalapathi Rao :— Yes...

Mr. Speaker :— I shall enquire into it.

Dr. T. V. S. Chelapathi Rao :— It is about our State Loan which has not been subscribed when other State Loans have been ully subscribed.

Mr. Speaker :— I shall enquire......

(Pause)

## V PRIVILEGE MOTION

re : Omission of speeches of some members in the review of the proceedings by the All India Radio, Hyderabad.

Mr. Speaker :— The breach of privilege motion given notice of by Sri B. Ratnasabhapathi reads as follows :-

"The All-India Radio while reviewing the proceedings of the House of 5-1-71 has completely blacked out the news about the speeches made by me and other Members of the Swatantra Party.

This is not the first occasion. This appears to have made a policy by the All-India Radio, Hyderabad Station, to black the news of Members of the Swatantra Party. This being an Agency of the Government of India, this attitude of All India Radio has caused a breach of privilege of myself as well as the members of the Swatantra Party in Andhra Pradesh Legislature and hence request you to raise the same in this House." I think you have gone through the explanation of the All India Radio. I shall not read it now. They say that it was not made intentionally and that as far as possible they were trying to give as much coverage to the business of the Legislature; and that they would not do it hereafter.

శ్రీ బి. రత్నసభాపతి:— అధ్యక్షా, మీరు చదివిన నా నోటీసులో క్లియర్‌గా చెప్పాను. ఆల్ ఇండియా రేడియోవారు సాయంత్రం ఏడు ఏడున్నర గంటలకు వార్తలు రెవ్యూ చేస్తారు. ఆ రోజు 5-8-71 తేది — వ్యక్తిగతంగా రేడియోలో నాకు పబ్లిసిటి యిచ్చారా లేదా అనేది కాదు — స్వతంత్రపార్టీ తరపున, మేము ఆల్ ఇండియా పార్టీని రిప్రెజెంట్ చేసేటప్పుడు, పాలసీని చెప్పినప్పుడు ఆ న్యూసును ఆల్ యిండియా రేడియో చెప్పకపోతే ఆ పార్టీకి ఘోరమైన అపచారం జరిగిందనేది తెచ్చాము. వారు యిచ్చిన ఎక్స్‌ప్లనేషన్‌లో కూడ కొన్ని విషయాలు మధ్యపరచాడు. 1970 మార్చి 17 న యిచ్చిన నా స్పీచ్ ప్రతి పేపరు మరునటి రోజున బేనర్ హెడ్ లైన్స్ పెట్టి ఫ్రంట్ పేజెస్‌లో ప్రాముఖ్యత యిచ్చి ప్రచురించారు అయితే ఆల్ ఇండియా రేడియో మాత్రం ఆ 17వ తేది స్పీచ్‌ని ఆరోజు వచ్చిన ప్రాంతీయ వార్తలలో గాని న్యూసులోగాని చెప్పకుండ పూర్తిగా బ్లాక్ అవుట్ చేశారు. 1971 మార్చిలో వోట్ ఆన్ ఎకౌంట్ అప్పుడు ఆవది పదిహేను రోజులు జరిగిన అసెంబ్లీ ప్రొసీడింగ్సులో స్వతంత్ర పార్టీకి సంబంధించిన నా స్పీచ్, మిగతావారి స్పీచెస్ కంప్లీట్‌గా బ్లాక్ అవుట్ చేశారు. చాలా అన్ ఇంపార్టెంట్ చేసి తీసేశారు. 1971 మార్చిలో జరిగిన యీ శాసన సభలో నేను ప్రివిలేజ్ మోషన్ కూడ యిచ్చాను. కాని ఆఖరి రోజుల్లో స్పీకరు గారిఛేంబర్సులో కలుసుకున్నప్పుడు నేను చూస్తాను, ప్రెస్ చేయకండి అంటే నేను డ్రాప్ చేశాను. ఇది ఆల్ యిండియా రేడియోవారు విల్‌ఫుల్‌గా, డెలిబరేట్‌గా చేస్తున్న తతంగం. చాలమంది మిత్రులు నాకు చెప్పారు. వారు ప్రత్యేకించి ఒక ఉద్దేశంతో ప్రచారం యివ్వకుండ సాయంత్రం ప్రాంతీయ వార్తలలోగాని, తరువాత రెవ్యూలోగాని, అన్యాయం చేయాలనే ఉద్దేశంతో చేస్తూ ఒకరికి ప్రాధాన్యత యిచ్చి మిగతా వారికి ప్రాధాన్యం యివ్వకుండ చేయాలనే ఉద్దేశంతో అక్కడ జరుగుతోంది. ఈరోజు ఆల్ యిండియా రేడియోలో ఉన్నవారియొక్క వైఖరి కూడ చాల అన్యా

యంగా, అక్రమంగా ఉన్నది. అక్కడ ఉన్న వ్యక్తులు అక్కడ ఉన్న పరిస్థితులను అన్ని దృష్టిలో పెట్టుకొని యీ మోషన్ కమిటీకి పంపి పూర్తిగా విచారణ చేయించాల్సిన అవసరం ఉన్నది. ఈ సందర్భంలో గతంలో జరిగిన ఒక విషయం తమ దృష్టికి ప్రత్యేకంగా తీసుకు రావలను కొన్నాను. 1968 సం॥లో యిట్లాంటి కేసు ఒకటి వచ్చింది. శ్రీ సలాఉద్దీన్‌గారు ఒక ప్రివిలేజ్ మోషను తెచ్చారు. అది ఒక పత్రిక— "రహనుమాయీ దక్కన్" అనే డైలి ఎడిటర్ వారి స్పీచ్ పూర్తిగా పబ్లిష్ చేయలేదని వారిపైన ఒక ప్రివిలేజ్ మోషను తెచ్చారు — అది చదివి వినిపిస్తాను —

Copy of the privilege motion given notice of by Sri Sultan Salahuddin Owaisi dated 6th March 1968 addressed to the hon. Speaker, Andhra Pradesh Legislative Assembly.

"Dear Sir,

My speech on Police and Jail demands dated 5th March 1968 which constituted part of the proceedings of the day has been deliberately suppressed ................ by the Rahnuma-e-Deccan while reporting the same in its issue dated 6th March 1968. This constitutes a breach of privilege under Assembly Rules 173 and 174......" Minutes of the hon. Speaker dated 3rd May 1968.

"Th s is a case where the paper has suppressed publication of the speeches of members who spoke before Mr. Owaisi and who spoke after Mr. Owaisi and give room for presuming that it was suppressed deliberately. I consider it as a fit case for reference to the Committee of Privileges. Accordingly it shall be referred to the Committee for necessary enquiry and report."........

ఈ నోటీసు ఇచ్చిన తర్వాత ఆ ఎడిటర్ దగ్గరనుంచి 4-4-68 న ఎక్స్‌ప్లెనేషన్ వచ్చింది. ఆ ఎక్స్‌ప్లనేషన్ వచ్చినప్పటికి తమరు 3-5-68 న దానిని కమిటీకి పంపించ వలసిన అవసరం వచ్చింది. అంతకుముందు ఇంకొక కేసు ఉంది.

"Alleged wilful suppression of member's speech by news agency, Hyderabad Legislative Assembly, 1954. - On 1st April, 1954 Sri Ch Venkatramarao, a member of the Hyderabad Legislative Assembly raised a question involving breach of privilege. He alleged that some time back the local agencies, the Associated Press Trust of India and the Associated News Service had not been reporting his speeches and questions in the Assembly with the intention of suppressing his views. He specifically referred to the speech on 26-5-54 during budget discussion in which he had strongly criticised

the P. W. D demand, He maintained that it was done with the idea of suppressing the inefficient working of the said Department. The Speaker there upon referred the question of the alleged wilfull suppression by the News Agencies of the speeches of Sri Venkatramarao to the Committee on Privilegss."………

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా. కేవలం స్వతంత్రపార్టీ అని…

శ్రీ బి. రత్నసభాపతి :— అధ్యక్షా, ఇంకా నేను చెప్పటం పూర్తి చేయ లేదండి….

(Interruptions)

Mr. Speaker :— I am not allowing any discussion now. I am only hearing the member. I have to now hear the Government side and then decide.

(Interruptions)

శ్రీ బి. రత్నసభాపతి :— అధ్యక్షా, నేను చెప్పేదేమిటంటే-దీని మీద చర్చ అవసరములేదు. నరాసరి సుమోమోటోగా దీనిని తమరు ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయ వచ్చునని తమరికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద :— స్వతంత్రపార్టీవారు చెప్పే స్పీచెస్‌కు ప్రాము ఖ్యత ఇవ్వటం లేదని ఆ పార్టీకి ఇవ్వవలసిన ప్రాముఖ్యత ఇవ్వటం లేదని రత్నసభా పతిగారు అంటున్నారు. అసలు పార్టీలకే అంతా ప్రాముఖ్యత ఇస్తే మేమంతా మిగిలిన వారం ఉన్నాము-మా గతి ఏమి కావాలి? అందువల్ల పార్టీ అనే భావం లేకుండా అందరికి సమానమైన న్యాయం చూపించ వలసిన అవసరం, బాధ్యత ధర్మం ఉన్నదని వారు చెప్పాలి. అంతేగాని మా పార్టీ వారికి ప్రాధాన్యత ఇవ్వలేదని చెప్పటం సరైనదికాదు.

శ్రీ ఎ. మాధవరావు :— వారు ఇచ్చే న్యూస్‌లో అంతా స్వతంత్రపార్టీకి అపోజిషన్ లీడర్‌కే పోతుంది. మిగతా వారికి అసలు దిక్కు-మొక్కు- లేకుండాపోయే పరిస్థితి ఉంది.

శ్రీ కె. గోవిందరావు :— మా పార్టీ సభ్యులు చెప్పిన స్పీచెస్‌కు కూడ తగిన ప్రాముఖ్యత రావటం లేదనే బాధ మాకు కూడ ఉంది. అయితే రేడియోలో అవసర మైనంత ఎక్కువగా టైమ్‌ఇచ్చి సభ్యులందరి ఉపన్యాసాలకు ప్రాముఖ్యత వచ్చేటట్లుగా చేయటం మంచిది. అన్ని పార్టీలకు అటువంటి అవకాశం వచ్చేటట్లు చేయాలి. అందు చేత అక్కడ తగినంత స్పేస్ ఇచ్చి వేస్తే మంచిదని నేను అనుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :— రత్నసభాపతిగారు మీగతా పార్టీవారు ఇండిపెండెంట్ సభ్యులు ఇక్కడ చర్చలో పాల్గొన్నప్పుడు వారి స్పీచెస్‌కు పబ్లిసిటీ ఇవ్వకూడదు అని చెప్పటంలేదు వారి పార్టీకి అన్యాయం జరిగిందని వారు చెప్పారు. మీకు ఏదైనా అన్యాయం జరిగితే మీరు చెప్పవచ్చును. వారికి న్యాయం చేయమన్నారుగాని మిగతా వారికి అన్యాయం చేయమని వారు చెప్పలేదు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— ఇతర సభ్యులు చెప్పినట్లు ఇది ఒక ప్రాబ్లమ్‌గా ఉంది. అనేక సందర్భములలో మా పార్టీ పేరు కూడ చెప్పటం మాని వేశారు. నిజంగా పది నిమిషాలలో అందరికి ప్రాముఖ్యత ఇవ్వాలంటే రేడియో స్టేషన్ వారికి కూడ కష్టం కావచ్చును. అవసరమైన టైమ్ పెంచి - ఇక్కడ జరిగిన చర్చల సారాంశాన్ని - అన్ని పార్టీల వారికి ప్రాముఖ్యత ఇస్తూ ప్రసారం చేస్తే బాగుంటుంది. అధ్యక్షా, తమరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తగినటువంటి సలహాలు సూచనలు వారికి ఇవ్వటం అవసరం అనుకొంటున్నాను. ఇప్పుడు ఇక్కడ జరిగిన చర్చలను దృష్టిలో పెట్టుకొని తమరు వారికి ఇన్‌ఫర్మేషన్ ఇవ్వటం మంచిది.

డా. టి. ఎస్. మూర్తి (వరంగల్లు) :— అధ్యక్షా, ఇది మనకు ప్రెస్‌కు రేడియోకు ఉన్న సంబంధం దృష్ట్యా చూస్తే - కొంచెం దురదృష్టం అనుకోండి— వారికి ఉన్న టువంటి టైమ్ చాలా కొద్ది. మేము చెప్పింది పేపర్స్‌లో ఎట్లా వస్తున్నదంటే — డా. టి. ఎస్. మూర్తిగారు మాట్లాడుతూ - అని సెంటెన్స్ ఆఖరై పోతుంది. ఆ తర్వాత ఏమీ ఉండదు. సాధారణంగా ఇవన్నీ జరుగుతున్నాయి, అయినప్పటికి మనం తొందరపడి ప్రివిలేజ్ కమిటీకి పంపించే దానికంటె మీరే దానిని బాగా ఆలోచించి అక్కడ టైమ్ ఎక్కువ పెట్టిస్తే వారు అక్కడ అందరికి న్యాయం కలుగజేయడానికి వీలవుతుంది. మేము సిన్సియర్‌గా ఫీల్ అవుతున్నది ఏమంటే - పేపర్స్‌లోగాని, రేడియోలోగాని-మేము ఒకటి రెండుసార్లు మాట్లాడినా, అపోజిషన్ లీడరుముందు మాట్లాడినారని చెప్పి తర్వాత ఆఖరున ఒక సెంటెన్స్ మా ముఖాన పారేస్తారు మేము ఇండిపెండెంట్స్ అవటంవల్ల మాకు యీ కష్టం వచ్చింది. మీరే వారితో కూర్చొని యీ విషయం పరిష్కారం చేసే మంచిది.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఇది సులువైన విషయం కాదు. ఇది చాలా కష్టమైన విషయము. ఇక్కడ ఎవరైనా మాట్లాడింది ఇంకొకరు రిపోర్టు చేయటం చాలా కష్టమైనది. శాసనసభ మామూలు విషయంకాదు. శాసనసభ దేశానికి సంబంధించింది. రిపోర్టింగ్ ఫాక్చ్యువల్‌గా సక్రమంగా దాని పరిశీలన ఉండాలి ఆ బాధ్యత నిర్వర్తించ లేదనే అనుమానం మనకు వచ్చినది కాబట్టి తమరే ఇక్కడినుంచి లెజిస్లే

చర్ సెక్రటేరియట్ నుంచి ఆ క్రమంలో ఆ పద్ధతిలో ఆ న్యూస్ అంతా పంపిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :— అధ్యక్షా, మామూలుగా ఆల్ ఇండియా రేడియోలో సాయంత్రం 10 నిమిషాలు ప్రాంతీయ వార్తలు వస్తాయి. ఆ ప్రాంతీయ వార్తలలో మన రాష్ట్రంలో జరిగిన సంగతులు చెప్పాలి: ఆ సెంబ్లీలో సభ్యులు మాట్లాడిన మాటలు కూడ చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :— అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌కు - స్పెషల్ బులిటెన్ న్యూస్ లో , ఇంపార్టెన్స్ ఇవ్వటం లేదని చెబుతున్నారు. అసెంబ్లీ ప్రొసీడింగ్స్ గురించి అసెంబ్లీలో జరిగే కార్యక్రమాన్ని గురించి 7-45 ని.లకు స్పెషల్ బులిటెన్ ఉంటుంది

శ్రీ జి. వెంకటరెడ్డి :— టు డె ఇన్ అసెంబ్లీ - అని ఉన్నది అనుకోం డి. దీనిలో ఇంకొక విషయం ఆలోచించాలి. Whether AIR or the Press are bound to publish what we are speaking in the Assembly. అది మనం అర్థం చేసుకోగలగాలి. లాస్ట్ టైమ్ యీ విషయం వచ్చినపుడు దానిని గురించి చీఫ్ మినిస్టర్‌గారు చెప్పారు. The press is not bound to publish what all we say in the Assembly. అనే విషయం కూడ తమరు నిర్ణయం చేయాలి.

శ్రీ ఎ. మాధవరావు :— ఇపుడు మనం ప్రివిలేజ్ ఇస్యూ మీద మాట్లాడు తున్నాము. మామూలుగా ప్రతి మెంబర్ చెప్పిన విషయం వారు న్యూస్‌లో పబ్లిష్ చేశారా, లేదా కవరేజ్ తక్కువ అయిందా. ఎక్కువ అవుతున్నదా, అన్నది క్వశ్చన్. ఇపుడు రత్నసభాపతిగారు వారు కొద్దిగా చెబుతున్నారని చెప్పారు. అంటే కవరేజ్ తక్కువ ఇచ్చారు అని చెప్పినట్లు ఉంది. మా పార్టీ ఎపుడూ మూల ఉంటుంది. న్యూస్‌కు పది పదిహేను మినిట్స్ ఉన్నప్పుడు - నేచురల్‌గా కవరేజ్ తగ్గుతుంది. అటువంటప్పుడు ప్రివిలేజ్ ఎక్కడ ఉంది ? అసలు వారు వారిపాయింట్ మెన్షన్ చేశారా, లేదా, కొంతవరకైన చెప్పారా లేదా - అన్న పాయింట్ ఉండాలి, అసలు టోటల్లీ ఇగ్నోర్ అయిఉంటే - నేను అర్థం చేసుకొంటాను.

శ్రీ పి. నరసింగరావు :— అధ్యక్షా, యీమధ్య కౌన్సిల్‌లో యీ క్వశ్చన్ రెయిజ్ చేశారు. ఆల్ ఇండియా రేడియో అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌కే ప్రాధాన్యత ఇస్తు న్నది కౌన్సిల్ ప్రొసీడింగ్స్‌కు ఇవ్వటం లేదని - రెయిజ్ చేశారు. అప్పటినుంచి 10 మినిట్స్‌లో 5 మినిట్స్ కౌన్సిల్‌కు, 5 మినిట్స్ అసెంబ్లీకి ఇస్తున్నారు. అసెంబ్లీలో టు థర్డ్ సంఖ్య ఉంది. కౌన్సిల్‌లో వన్‌థర్డ్ సంఖ్య ఉంది. ఆ ప్రపోర్షన్‌లో న్యూస్ ఇస్తే ఇదంతా కవర్ అయ్యే అవకాశం ఉంది. అంతకుముందు అసెంబ్లీ ప్రొసీడింగ్స్

ఎక్కువ కవరేజ్ అయి ఉండేవి. కాని కౌన్సిల్‌లో యీ క్వశ్చన్ రెయిజ్ చేశాక-అసెంబ్లీకి తగ్గించారు.

మిస్టర్ స్పీకర్ :— కాబట్టి ఇక్కడ మీరు ప్రివిలేజ్ ఇస్యూ రెయిజ్ చేశారు. ఇక మీకు ఎక్కువ టైమ్ ఇచ్చి ఎక్కువ కవరేజ్ అవుతుంది అంటారా.

శ్రీ బి. రత్నసభాపతి :— మిత్రులు చాలసేపు మాట్లాడారు, నేను తీసుకు వచ్చిన సబ్జక్టను ప్రక్కకు త్రోసి వారికి యింటరెస్ట్ ఉన్న వ్యవహారాలన్నీ తీసుకు రావడం చాల అన్‌ఫార్చ్యునేట్ థింగ్. నేను ప్రివిలేజ్ యిస్యు తీసుకవచ్చాను, ఆ ప్రివిలేజ్ యిస్యుపైన మాట్లాడితే బాగ ఉండేది. Madhavarao is an eminent advocate and he knows things very well. ఆయన ఒక విషయం చెప్పారు. నేను చెప్పినది నా పేరు సక్రమంగా ప్రస్తావన చేయలేదు. లేకపోతే యింకొకటి లేదు అని కాదు. న్యూస్ రెవ్యూలో మా పార్టీకి సంబంధించి, ఆ రోజు నేను మాట్లాడినాను, He did not mention at all. అన్న విషయం నేను చెపితే దానిని యింకో మార్గంలో చెప్పి డిస్‌టార్ట్ చేయాలి అనే ఉద్దేశ్యంతో వారు చెప్పడం అన్యాయం. అన్‌ఫార్ట్యునేట్ అని మనవి చేసుకుంటున్నాను. కనుక The privilege issue which I have raised is a very specific to the point.

Mr. Speaker :— I must hear the Government side also.

శ్రీ బి. పాపిరెడ్డి :— ఆల్ యిండియా రేడియో వినోదాన్ని విజ్ఞానాన్ని పంచడా కి ఉన్నది అనుకుంటున్నాను. అందువల్ల వారు ఏమి పబ్లిష్ చేయాలి, ఏమి వ్రాయాలి అనేది - ఫండమెంటల్ రైట్స్ క్రింద వస్తుంది. వ్రాసేవాడు వాడి యిష్టం వచ్చినది వ్రాస్తున్నాడా అని. నేను చెప్పినట్లు రేడియోలో వినడానికి సొంపుగా ఉండేవి వింటారు లేకపోతే రేడియో మూసివేస్తారు. అందువల్ల రేడియో వినేటట్లుగా చేసేందుకు వ్రాసే ఆయన కొంచెం పద్ధతిగా వ్రాస్తున్నారు. వినేవాళ్లు సంతోషపడు తున్నారు. ఇక్కడ చెప్పినది అంతా వినాలి అంటే దురదృష్టవశాత్తు మీ ఒ వినాల్సి వస్తుందిగాని రేడియో ఉన్నవారందరు వినాల్సిన అవసరం లేదు. అందువల్ల దానిలో ఏమి తప్పు లేదు

Mr. Speaker :— That is the unfortunate position of the Speaker. He cannot help it.

శ్రీ మాలే వెంకటనారాయణ :— రత్నసభాపతిగారు రెయిజ్ చేసినట్లు పార్టీ ప్రకారం చూసినట్లయితే దాదాపు రెండువందల మందిమి మేము యిక్కడ ఉన్నాము. రెండువందల మందికి కావలసినంత టైమ్ మా శాతం ప్రకారం మాకు రావడంలేదు

పత్రికలలోగాని, రేడియోలోగాని ప్రతిపక్షాలకు యిచ్చిన కారణం ఏమిటి అని నేను కారణం అడిగాను. గవర్నమెంటును ఎంత బాగా తిడితే అంత బాగా మేము రేడియోలో పత్రికలలో వేస్తాము అని చెప్పారు. మేము తిట్టేవాళ్లంకాము. అందువల్ల మాది రావడం లేదు. మా రేషియో ప్రకారం, అధికార పక్షం, కాంగ్రెస్ పక్షం రెండువందల మందిమి ఉన్నాము. మాకు రావడంలేదు.

శ్రీ ఎ. వాసుదేవరావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులు రత్నసభాపతిగారు చెప్పిన విషయాలు వాస్తవానికి చాల దూరంగా ఉన్నాయి అనే విషయం నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అంతకుముందు గౌరవసభ్యులు చాలమంది మాట్లాడారు. దానినిబట్టి కూడ ఈ సమస్య ప్రివిలేజ్ క్రిందికిరాదు. అనేది స్పష్టం అవుతుంది. టు డే యిన్ అసెంబ్లి అనే ఫీచర్ రావాలని అధ్యక్షులు, గౌరవసభ్యులు అభిప్రాయపడిన మీదట ఈ అంశాన్ని ఆల్ యిండియా రేడియోవారు ప్రవేశపెట్టినారు. దీనికి 12 నుంచి 15 నిముషాల వరకు వారుసమయం కేటాయింపు చేశారు. అసెంబ్లి ప్రొసీడింగ్స్‌ను రెవ్యూ చేయడానికి ఆల్ యిండియా రేడియోకు సంబంధించిన ఉద్యోగులు ఎవరో రిపోర్టు చేయరు. ఇక్కడ ఉన్నటువంటి వర్కింగ్ జర్నలిస్ట్సులో నుండి కొంతమందిని వారు ఆథరైజ్ చేస్తారు, వారు యిక్కడ ప్రొసీడింగ్స్ రెవ్యూచేసి ఈ విధంగా ఒక స్క్రిప్ట్ వ్రాసి పంపుతారు. దానిని స్క్రూటినైజ్ చేసి టు డే యిన్ అసెంబ్లి అని వారు బ్రాడ్‌కాస్ట్ చేస్తారు. అసెంబ్లిలో మాట్లాడినటువంటి ప్రతి అంశం వివరంగా రావాలనేది అది కేవలం అభిప్రాయం అవుతుందిగాని రావడం సాధ్యపడదు. అనేది దీనివల్ల మనకు తేటతెల్లం అవుతుంది. దీనియొక్క ముఖ్యమైన ఉద్దేశ్యం — ప్రతిరోజు అసెంబ్లిలో జరుగుతున్నటువంటి ముఖ్యమైన అంశాలపైన ఉండబడేటటువంటి సారాంశాన్ని ప్రజలకు తెలియజేయడం దీని ఉద్దేశం. అందుకని ఏదైనా పొరపాటువగని సమయాభావంవల్లగాని ఒక ప్రత్యేకమైన గౌరవసభ్యుల పేరు అందులో రాలేదు అన్నంత మాత్రంచేత ఆల్ యిండియా రేడియోవారు తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించడం లేదు అని చెప్పడానికి ఆస్కారం ఏమాత్రం కనబడదు. అదే కాకుండా డెలిబరేట్‌గా స్వతంత్ర పార్టీపైన. ఆల్ యిండియా రేడియో సెంట్రల్ గవర్నమెంట్ యిన్‌స్టిట్యూషన్ కాబట్టి కావాలని చేస్తున్నారు అనిచెప్పడం చాలవిడ్డూరంగా యున్నది. అసిస్టెంట్ డైరెక్టర్ ఆల్ యిండియా రేడియో, తమకు పంపిన లేఖను చూస్తే 24 రోజులలో లచ్చన్నగారి పేరు 6 సార్లు ఉదహరింపబడింది. రత్నసభాపతిగారి పేరు మూడుసార్లు. కౌన్సిల్‌లో రాజగోపాలనాయుడుగారి పేరు 6 సార్లు, ఎడ్లపాటి వెంకటరావుగారి పేరు, మన్నె చిన నాగయ్యగారి పేరు, డి. నరసింహంగారు పేరు, డి. కొండయ్య చౌదరిగారి పేరు,

వీరందరి పేర్లు టు డె యిన్ అసెంబ్లి, అంతేకాకుండా ప్రాంతీయ వార్తలలో కూడ ఉన్నాయి. అసెంబ్లి నడిచే కాలంలో ప్రాంతీయ వార్తలకు యిచ్చే సమయం 10 నిముషాలు అయినప్పటికి దాదాపు 7.8 నిముషాల వరకు సమయం అసెంబ్లి వార్తలకు ప్రాముఖ్యం యివ్వడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. అందుకని ఏ పరిస్థితులలో కూడ వారు చెప్పినటువంటి అభిప్రాయం సరైనది కాదు. ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినది, యింకా కొంత సమయం ఎక్కువగా ఈ అంశంక్రింద కేటాయించినట్లయితే ఎక్కువ విషయాలు ప్రసారం చేసేదానికి అవకాశం ఉంటుందనేది సరైన సజెషన్. దానిని తమ పర్మిషన్‌తో. తాము కూడ ఉచితం అని భావించే పక్షంలో తాము డైరక్టు చేస్తే తప్పకుండా సెంట్రల్ గవర్నమెంట్‌ను ఈ సందర్భంగా మనం రిక్వెస్టు చేయవచ్చు. కేవలం రత్నసభాపతిగారు చూపిన కారణాలవల్ల యిది ప్రివిలేజ్ క్రిందికి రావాలనేది సరైనదికాదు. కాకున్నా యిది ఏమైనా రత్నసభాపతిగారు క్రొత్త టాక్టిక్స్ ప్రారంభం చేశారని అనుమానంగా యున్నది. ఎందుకంటె వారు యిక్కడ లేవదీసినందువల్ల రేపటి నుంచి మొత్తంగా వారి పేరు ఎక్కడ యిస్తారో వారు అనే భయం కూడ...............

శ్రీ బి, రత్నసభాపతి :— ఆయన సత్యదూరం అని యిది సరైనది కాదు అనే రెండు మాటలు అర్థం ఉండి ఉపయోగించినారో లేదో నాకి తెలియదు కాని I will read out that portion of the reply which the A. I. R. people have given.

Mr. Speaker :— That is what he has read. I will read.

Sri B Ratnasabhapathi :— No, Sir. I will read for your information to make it clearer, Sir. "As regards the speech of Mr. Ratnasabhapathi on 5th August 1971, it may be mentioned that it was prominently covered in the regional news bulletin that evening from A. I. R. Hyderabad. In that review of the Proceedings of the Legislature......

Mr. Speaker :— Is this correct or not ?

Sri B. Ratnasabhapathi ;— Sir, I referred to the review Sir.

Mr. Speaker :— It was prominently covered, that is what is said.

Sri B. Ratnasabhapathi :— I said, Sir, it was referred, not prominently. I was the third speaker here and they have referred me as the nineth speaker. Apart from that it is not the one I have mentioned in the Privilege Notice. I have mentioned in the review of the Proceedings of the Legislature the reviewer had not referred

to in his review and in the light of this confession by the A. I. R. what has the Minister got to say Sir? నేను చెప్పినది సత్యదూరం అని. నిజం కాదని చెప్పిన మాటలు యిప్పుడైనా నిజాయితీ ఉంటే ఆత్మ ఉంటే నీతి ఉంటే He has to withdraw. The A. I. R. has confessed it. What has this man got to say that I lave not said the truth. Here they have to be ashamed of it instead of making a reference to me which is not true.

Mr. Speaker: You should not make such allegations Mr. Ratnasabhapathi. He says he refutes arguments made by you and he is trying to support you by his own reasons, Why should you say that he should be ashamed of it. At that rate everybody should be ashamed.

శ్రీ బి. రత్నసభాపతి :— సత్యదూరం అన్నారా లేదా, అనవసరమైన మాటలు అన్నారా లేదా? నేను యిక్కడ క్లియర్‌గా చెప్పాను.

Mr. Speaker :— Such language is not proper. It is unfortunate you are losing your temper.

(Sri B. Ratnasabhapathi :— interrupted)

Mr. Speaker :— No, please. I do not allow.

Sri B. Ratnasabhapathi :— I have notice here. Let me clearly read it and the reply of the A. I. R. is very clear. A I. R. people have confersed that there has been a lapse and in the light of the confession, how can the Minister say that what I said was not true?

Mr. Speaker :— Let me explain the position So far as this Privilege Issue is concerned, I am not expressing any opinion. I give my decision on the 26th or so.

Sri B. Ratnasabhapathi :— You do whatever you like. That s your thing, Sir. Do you allow that observation of that Minister to go on record?

Mr. Speaker :— What he said was it is not as though they have completely omitted your name for that day. Your name has been mentioned...........

Sri B. Ratnasabhapathi :— Kindly read my privilege motion.

Mr. Speaker :— It is all right. No further discussion on that

Sri B. Ratnasabhapathi :— Why is it that there is not going to be any further discussion?

Mr. Speaker :— He has not got even the right to say that it is far from, truth! He says that for these reasons it is far from truth.

Sri B. Ratnasabhapathi :— No, Sir. It should be far from truth for him to say so.

Mr. Speaker :— According to him.

Sri B. Ratnasabhapathi :— How can it be ? I am the man who raised the complaint here and the man who has complained against him and it is confessed that there is a lapse.

Mr. Speaker :— Very good. Kindly resume your seat. That is enough.

Sri B. Ratnasabhapathi :— I want a ruling on that, Sir.

Mr. Speaker :— I am going to give the ruling on the 26th.

Sri B Ratnasabhapathi :— Not on this Privilege, on the observations made by the Minister.

Mr. Speaker :— I do not know whether he has made any unwarranted observations. New, when you said that this amounts to breach of privilege, he said what Mr. Ratnasabhapathi..........

శ్రీ బి. రత్నసభాపతి :— 'అబద్ధం' 'సత్యదూరం' అని ఆయన అన్నప్పుడు........

When I have shown that what I have said is correct and when the A. I. R. people have themselves confessed that it is true........

Mr. Speaker :— He never said 'abadham', or anything. The wording used by him is........

Sri B, Ratnasabhapathi :— 'Satyadooram' is it not a word enough, Sir? I leave it to you and to the House and God, I am absolutely helpless in view of this sort of ruling, Sir. God alone should help this Assembly and Members on this side.

Mr. Speaker :— I do not think Mr. Vasudeva Rao has said anything which is not warranted or anything.

Dr. T. V. S. Chalapathi Rao :— My submission is this. రత్నసభాపతిగారు రెయిజ్ చేసిన స్పెసిఫిక్ యిష్యూ ఏమిటంటే — రేడియో వారు బ్రాడ్‌కాస్ట్ చేసేటప్పుడు, సందర్భానుసారంగా వారి రెవ్యూలో లేదని చెప్పారుగాని. మంత్రిగారు చెప్పినట్లు — అచ్చన్న ఆరు వెంకట్రావు మూడు, చలపతిరావు పదహారు యీ విధమైన ఆవర్జా [illegible] వారు రెవ్యూ చేసేటప్పుడు. సందర్భానుసారంగా.

రెలవెంట్ టు ది పాయింట్, రెలవెంట్ టు ది యిష్యూ వుండాలి, అంతేగాని, అవర్లా అయితే దానివలన ప్రయోజన మేమిటి?

Is it only for enumeration of names, Sir.

Mr. Speaker :— Mr. Ratnasabhapathi said that injustice was done to the party as a whole. He said no justice has been done to the party. On number of occasions, you see, their names were.........

Sri B. Ratnasabhapathi ;— Sir, I rise to protest. You are trying to put words into my mouth which I have not said here. Let it go. I may tell you, I have raised specific issue of privilege here and Sir, you have no right even though you are Speaker here to put words in my mouth and mislead this House and the State. You are putting words which I have never uttered at all.

Mr. Speaker :— Kindly hear me. (Interruptions)

Mr. Speaker :— You don't hear me. According to you on the day on which you spoke your party was not done justicee. According to the Minister generally the party was given justice with regard to the review in the proceedings. He is talking about the particular day. All India Radio did not do justice, if I understand you correctly.

Sri B. Ratnasabhapathi :— I have put in writing. Why are you trying to interpret it. It is clearly put in writing. It is said clearly that during the review they have never mentioned my name and in their reply they said, it is a lapse. They have confessed it. Where is the need for you to give an interpretation and where is the need for the Minister to try to give another interpretation?

Mr. Speaker :— There is no question of my interpretation.

Sri B. Ratnasabhapathi :— You are doing it.

Mr. Speaker :— No, please. I am not doing. What I said was when you were making a statement in support of your case, you said that they did not do justice to your Swatantra Party. They did not mention any name.

Sri B. Ratnasabhapathi ;— That is there. I am not going back on that. I have raised a specific issue on the day when it was being reviewed my name did not occur. To-day they have clearly replied that it is a lapse. They have confessed that it is a lapse. Where is the need for the Minister or anybody to interpret this?

Mr. Speaker :— It is not a question of defending them. They have stated that unfortunately the journalist who gave the information did not refer to you. you said not only your name was not mentioned, 'I do not mind if my name was mentioned or not', at the same time, none of the names of my party......

Sri B. Ratnasabhapathi :— I have given a biblical catalogue. From the begining they have been as a matter of policy.........and I have brought specific instances here to your notice. The specific instances form the most important essence of my privilege motion and there is nothing for anybody to give any interpretation.

Mr. Speaker :— Mr. Ratnasabhapathi, with regard to your general allegation, the Minister was saying giving out figures during the past, not on that particular date. What you said on that particular day may be correct. Nobody denies it.

Sri B. Ratnasabhapathi :— Sir' I request you to go through the replies given by the A. I. R. people. I have given a catalogue of all these from five to ten days. I have given the privilege motion. and given you a list of things they have committed over so many months.

Mr. Speaker :— No further discussion about this.

Sri B. Ratnasabhapathi :— Then what happens to the observations you have been pleased to make on me and the Minister's They will go on record and things which I said do not go on record.

Mr. Speaker :— Mr. Ratnasabhapathi, I do not want to enter into any discussion with you.

Sri B Ratnasabhapathi :— Yes, Sir. When you are in that position where is the need for you to enter into a discussion.

Mr. Speaker :— I have not made any observation against any Member or I will be the last Member to make any adverse observation.

Sri B Ratnasabhapathi :— Unfortunately when you have made and still deny,

Expenged by order of the chair.

Mr. Speaker :— There is no point when you are simply speaking like that, when I have not made any observation particularly adverse observation against any Member. I do not know why.

you get excited. That only shows you are losing your temper There is no necessity for getting excited.

Expinged by order of the chair.

Now, let me explain the position. I am not expressing any opinion on this. Only thing is so far as the Press people, and the people of All India Radio are concerned, I must say this so far in the past they have not got very serious complaints against the correspondents or the Press people. All these' years, you see............ నాకు తెలిసినంతవరకు. పది పదిహేను సంవత్సరాలనుండి కూడా, సాధ్యమైనంత వరకు హౌస్ గురించి ఎలాంటి విమర్శలకు తావు యివ్వకుండా వారు రిపోర్టు చేస్తూ వచ్చారు. కాని, వారియొక్క యిబ్బందులను కూడా మనం దృష్టిలో పెట్టుకోవలసి వుంటుందని నేను మనవి చేస్తున్నాను. వారు ఉద్దేశపూర్వకంగా, గౌరవ సభ్యులను అగౌరవపరచాలనే దురుద్దేశంలో — ఇదివరకు ఒవేసిగారి స్పీచ్ తరువాత, మాట్లాడినవారి స్పీచ్ తరువాత, — ఆయన మాట్లాడిన తరువాత ఆయనకు ముందు మాట్లాడినవారి స్పీచ్ రిపోర్టు చేసి, తరువాత వారిని ఉద్దేశపూర్వకంగా ఒమిట్ చేశారు అని అంటే కారణమున్నదని అనుకోవచ్చునుగాని, శాసన సభలో దాదాపు అయిదారు గంటలు కార్యక్రమం జరుగుతూవుంటే, ప్రొసీడింగ్స్ జరుగుతూవుంటే, వారు అందరికీ న్యాయం చేయవలయునంటే, అందరు మాట్లాడిన విషయాలూ, అన్ని విషయాలూ పబ్లిష్ చేయవలయునంటే, వారు యిదిగాక, ఒక పేపర్ స్టార్ట్ చేయవలసి వుంటుంది.........

Sri C. V. K. Rao :— That is not correct observation, Sir, Now you do not make any observation because the Member concerned seems to be excited and also little worried and we are also worried. Let there be much more debate over it and you can give opportunity to Members to express soberly.

Mr. Speaker :— Please hear me.

Sri G. Rajaram :— It is better not to defend the Press or the All India Radio who have admitted the lapse. The All India Radio has admitted its lapse. Therefore, the question of your defending them does not arise. You leave it there.

మిస్టర్ స్పీకర్ :— దయచేసి వినండి, మెంబర్సు వారి డిఫికల్టీస్ వారు ఎక్స్‌ప్రెస్ చేశారు. Other Members have also explained their difficulty. What I am going to do is in so far as All India Radio people are concerned, they have given their explanation. What they have said.. the relevant portion ofcourse, yon have read out and I am going to read the reelvant portion. What I am saying is,

"సభ్యులు మాట్లాడిన విషయాలను గురించి సాధారణంగా వారు ఏమిటి చేస్తూ వుంటారంటే, దాదాపు 20, 30 మంది కరెస్పాండెంట్స్ వుంటారు. వారు సభ్యుల

చెప్పిన విషయాలలో దేనికి ప్రాముఖ్యత యివ్వాలి; ఎక్కడ ప్రామినెన్స్ యివ్వాలి అనే విషయంలో ఒక కరెస్పాండెంట్ ఒక విధంగా అభిప్రాయపడతారు? మరొక కరెస్పాండెంట్ మరొకచోట ప్రాముఖ్యత యివ్వాలని అభిప్రాయపడవచ్చు. నేను వారందరితోను ఒక కాన్ఫరెన్స్ జరిపి ఒక విషయం వారికి చెప్పబోతున్నాను. సభ్యులు ఎవరెవరయితేమాట్లాడతారో హౌస్‌లో. వారందరి పేర్లూ చెప్పడం న్యాయం అని నేను వారికి చెప్పదలచుకున్నాను కాని, వారు మాట్లాడిన విషయాలలో అన్నింటికీ కూడా పబ్లిసిటీ యివ్వాలనే విషయములో అది అసాధ్యం. That may not be possible. వారి దృష్టిలోఏది ఇంపార్టెంటో దానికి మాత్రం వారు పబ్లిసిటీ యివ్వవలసి వస్తుంది.

Sri B. Ratnasabhapathi :— I would like to draw your attention only to the decisions which you have given in similar cases in the past and you have almost announced in the present case. I leave it to your conscience if you have got,

Mr. Speaker :— Please hear me. You do not hear me. I said they must mention the names of the Members who spoke and if they do not mention the name of any Member who had spoken...... There they did not mention the names of the Members at all. I am saying so far as...

ఒకొక్క సభ్యుడు మాట్లాడిన విషయాలలో దీనికి ఇంపార్టెన్సు యివ్వాలి? ప్రాముఖ్యత యివ్వాలి? ఎంతవరకు పబ్లిష్‌చేయాలి? అని అంటే — each correspondent has got to use his own discretion ఒకరి దృష్టిలో ఒక విషయం ముఖ్యంగా తోచవచ్చు. యింకొకరి దృష్టిలో యింకొక విషయం ముఖ్యంగా తోచవచ్చు.

whatever it may be. I am going to convene a Conference of all the Journalists and come to some kind of working arrangement. That is what I am going to do. Now, so far as the explanation of the concerned, they say :

"It may be mentioned that it was prominently covered in the Regional News Bulletin in the evening from All India Radio, Hyderabad." Whether that was prominently covered or not, the fact is that the name of Mr. Ratnasabhapathi was mentioned. They admit that in the reviewing of the proceedings they

had not mentioned it at all. However. they say ultimately...... "in conclusion, it may be mentioned that in view of the limitation of time, the coverage we give to a paticular item or event has to be judged in relation to the total news fall and the other events which occur on the same day. Subject to this consideration, we would like to assure you of every effort on our part to meet the demand."

Sri G. Raja Ram :— You have already announced that you will give your ruling on 26th.

Mr. Speaker :— In the light of this, and as I am going to convene a Conference ultimately to decide with regard to working arrangements and with regard to publicity of the proceedings of the House, etc., if still Mr. Ratnasabhapathi insists the ruling being given, I will give my ruling on 26th.

Sri G. Rajaram :— What happened to my privilege motion against the Minister for Agriculture, Sir ?

Mr. Speaker : — I have called for the explanation of the Minister concerned and I have also called for the explanation of the another Minister with regard to the delay in the presentation of the Administrative Report of the Agricultural University. Similar matter was already referred to the Privileges Committee.

Sri G. Rajaram :— What I am worried about is, inspite of that, the Minister is failing continuously for over 4 to 5 years.

Mr. Speaker :— Natural justice requires that the person against whom you are going to proceed, you must take his explanation, So, I have called for the explanation.

Sri G. Rajaram :— It is more than 10 days that I have given my notice.

Mr. Speaker :— I have got it only last night. I have asked the concerned Minister to send the explanation. Similar matter was already referred to the Privileges Committee. But in this case, I cannot assure the House. I think, I may refer it to the Privileges Committee.

Now, it is 11-30 a. m. and we have to take non-fficial business. If the House feels that the Non-Official business has to be taken up, the Demand will be taken up tomorrow.

Sri T. V, S Chalapathi Rao :— Last time also, it was adjourned' So, it annot becadjourned.

Mr. Speaker :— It is alright. Mr. Ratnasabhapathi, I wans you to realise the significance of the word you have used. It it unfortunate that you have made some kind of reflection on the House itself. I would like that you should withdraw it. It is more consistent with the dignity of yourself as well as the dignity of the House.

Sri B. Ratnasabhapathi :— If I have used it without hesitation, I withdraw it.

Mr. Speaker :— It is consistent with the dignity of the House. It would not be proper also. If you want the word you have used I will let you know.........

Sri B. Ratnasabhapati :— No comment is necessary, Sir. I am ready and willing to with draw it. I am withdrawing it.

Mr. Speaker :— Then, that is the end of it.

So, the reply of the Minister will be tomorrow. The Agriculture Demand will be passed tomorrow.

## VI. CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : Fire-accident at Kabadigudem (Harijanpeta) Eluru.

శ్రీ ఎం. వెంకనారాయణ :— అధ్యక్షా, జూన్ 11వ తేదీన ఉదయం 9 గంటలకు ఏలూరు పట్టణంలో వున్న 17వ వార్డులో హరిజనపేటలోని దాదాపు 150 గృహాలు వాటిలోని యావత్తు ఆస్థి కూడా కాలిపోవడం జరిగింది. అక్కడ పశువులు, పక్షులు కూడా చాలా భాగం చనిపోయాయి. అక్కడ వున్న ఫైర్ ఇంజన్లు రెండు. ఆ రెండింటిలో ఒకటి బాగా పని చేసేది. రెండవది పని చేయడం లేదు. అకారణంచేత ఆనాడు అక్కడ నష్టం ఎక్కువగా జరిగిందని చెప్పక తప్పదు. ఈ సందర్భంలో—పదికోట్ల రూపాయలు వస్తుంది, హరిజనులకు 200 యిళ్లు కట్టిస్తామని క్రిందటి నెలలో 15వ తేదీన పునాదిరాయి కూడా వేశారు. ఆ కాలనీ తరువాత మామూలు తాటాకు పాకలు కాకుండా క్రొత్తగా ఏర్పాటు చేసిన స్కీము ప్రకారం కట్టే కాలనీ కబాడిగూడెం హరిజనులది. పునాదిరాయి వేశారు. పనిమాత్రం యీనాటి వరకు ప్రారంభించలేదు. టాప్ప్రయారిటీ యిచ్చి ఆ కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. సెంట్రల్ గవర్నమెంటు స్లమ్ క్లియరెన్సు క్రింద కొన్ని లక్షల రూపాయల యివ్వడం, కొంత భూమి కూడా ఎక్వయిర్ జరిగింది. ఐనప్పటికీ ఆ పని ప్రారంభించలేదు. ఇళ్ళు కాలిపోయిన వారికి 25 రు.ల నుంచి మాక్షిమం 50 రూపాయలకంటే ఎక్కువ యివ్వడం లేదు. కనీ

సం యిప్పుడు వీరికి వందరూపాయలైనా యిస్తే తప్ప ఉపయోగం వుండదు. కలప, తాటాకు మున్నగు అన్ని వస్తువుల ధరలూ పెరిగిపోయాయి. ఈ పరిస్థితులలో ఆ ఇళ్ళను పునర్నిర్మాణం చేయడంకోసం యాజ్‌బెస్టాస్ షీట్స్‌తో అయినా వేయాలి కానీ మామూలుగా కట్టిస్తే ప్రయోజనం లేదని మనవి చేస్తున్నాను. ఎల్. ఐ సి. నుంచి ఎక్కువగా ఫండ్స్ హరిజనకాలనీలకోసం ఎలాట్ చేయించవలసిందని కోరుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా వచ్చిన ఫండ్సును కూడ ఉపయోగించి యిళ్లు కట్టించ వలసిందని కోరుతున్నాను. వారు ప్రత్యేకంగా సైటు కూడా కొన్నారు. ఫండ్సు వున్నాయి. ఉప ముఖ్య మంత్రిగారు క్రిందటి నెలలో పునాదిరాయి కూడా వేశారు. ప్రభుత్వం వెంటనే దీనికి టాప్ ప్రయారిటీ యిచ్చి కన్‌స్ట్రక్ట్ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— అధ్యక్షా, దీనిమీద సమాచారం రాలేదు దీనిని వాయిదా వేయాలని కోరుతున్నాను.

## PAPERS LAID ON THE TABLE

### (i) Amendments to A. P. Payment of Salaries and Removal of Disqualifications Act, 1953.

Sri T. Ramaswami :— Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of Notification issued in G. O. Ms. No. 595, General Administration (Ele. A) Department dt 12-7-1971 making an amendment to the Andhra Pradesh Speaker and Chairman T. A. Rules, 1961, in accordance with sub-section (3) of Section 13 of the Andhar Pradesh payment of Salaries and Removal of Disqualifications Act, 1953.

Mr. Speaker :— Paper laid on the Table.

### (ii) Amendments to Rules framed under the Indian Stamp Act.

Sri S. Sidda Reddy :— Sir, on behalf of the Minister for Revenue, I beg to re-lay on the Table copies of the Notifications issued in Memo No. 2524-U2/69-8, Revenue, dt 26-5-1970 and G. O. Ms. No, 1299, Revenue, Dated 17-11-1970 containing the amendments issued to the Indian Stamp Rules, 1925 as required under Section 75-A (2) of the Indian Stamp Act.

Mr Speaker :— Paper laid on the Table.

## NON-OFFICIAL BUSINESS

### Bills

### I) THE ANDHRA PRADESH MONEY LENDERS BILL, 1971.

Sri Vavilala Gopalakrishnayya :— Sir, I move :

"That Leave be granted for the introduction of the Andhra pradesh Money Lenders Bill, 1971."

Mr Speaker :— The question is :

"That Leave be granted for the introduction of the Andhra Pradesh Money Lenders Bill, 1971."

The motion was adopted and Leave granted

2) THE ANDHRA PRADESH MORATORIUM BILL, 1971,

Sri Vavilala Gopalakrishnayya :— Sir, I move :

"That the Andhara Pradesh Moratorium Bill, 1971, be taken into consideration"

Mr Speaker :— Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశం చాలా వివరంగా చెప్పాను. దేశంలో ఇన్‌ఫ్లేషన్ పెరిగింది. ఒక వైపు జీవితాలు డిప్రెషన్‌లో పడ్డాయి. మధ్యలో వచ్చిన పరిస్థితులవల్ల అప్పులు దొరక్కుండా చాలా అవస్థలు పడుతున్నారు. ఒక గ్రామంలో ఉన్న అప్పులు లెక్కవేసి చూద్దాం. బాంకులనుంచి తెచ్చుకున్న అప్పులున్నాయి. పంటలకు కావలసిన ఎరువులకోసం తెచ్చుకున్న అప్పులున్నాయి. ఇంకా రకరకాల అప్పులున్నాయి. అప్పులమీద వడ్డీలు లెక్కవేసి చూస్తే పరిస్థితులు చాలా విషాదంగా ఉన్నాయి. ఈ బిల్లు ఉద్దేశం ఏమిటంటే రు. 3600 లు ఆదాయం ఎవరికైతే వస్తుందో వారి అప్పులు మూడు సంవత్సరాల పాటు ఏ కోర్టు తీసుకోకూడదు అని డిక్రీ ఇవ్వకూడదని ఇచ్చిన డిక్రీ ఐనా అమలు జరపకుండా ఆ పాలసీ ఉద్దేశం. దేశంలో ఇదివరకుకంటె క్రెడిట్ పెరిగింది అనుకుంటున్నాము. జాతీయం చేసిన బాంకులు ఇదివరకుకంటె ఎక్కువ ఇస్తున్నాయి అనుకుంటున్నాము. మనీ చాలా సర్క్యులేట్ అవుతోంది. సత్యనాథన్ చెప్పిన లెక్కలు చూస్తే కేంద్ర ప్రభుత్వం చెప్పిన లెక్కలు చూస్తే పరిస్థితి అర్థమవుతుంది. ప్రభుత్వం శిస్తు రిమిషన్ ఇస్తాం అన్నారు. ఇవ్వలేదు, దానివి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన అప్పులంటే వాటిని వసూలు చేస్తున్నారు. పాత పగైరాలకు ఇచ్చిన అప్పులు వసూలు చేస్తున్నారు. ఆలస్యం అయితే అప్పులు కూడా వసూలు చేస్తున్నారు. రూల్సు ప్రకారం వసూలు చేయకూడదని పిడ్డారెడ్డిగారుచెప్పారు. ప్రభుత్వం వైపునుంచి అవి. మరొకవైపు సామాన్య జనం అప్పులు ఎక్కడనుంచి తెచ్చుకోవాలో తెలియడం లేదు. బ్యాంకులు అప్పులు ఇస్తున్నాయి, ఆ రోజుకు ఇవ్వకపోతే ప్రయోజనం లేదు. మీది తిరిగి రాకపోతే ఎవరికి ఇస్తాం అంటున్నారు. అది రీజనబుల్‌గానే ఉంది కాని దైశాంగం ఏమి చేయాలి? సామాన్యజనానికి అప్పులు ఎట్లా దొరుకుతాయి? కాబూలీవాళ్ళు యిచ్చే అప్పులకు సంవత్సరానికి వడ్డీ పోయి, నెలకు వడ్డీపోయి, రోజుకు వడ్డీలోనికి వచ్చింది. రూపాయి వడ్డీ పోయింది, నెలకు రు. 5 లు పోయింది. రోజుకు 10 పర్సెంటు లోనికి వచ్చింది. ఈ పరిస్థితులలో సామాన్య జనం అప్పులు తీసుకోవలసి వస్తున్నది, వ్యవసాయ కూలీల గురించి ఇప్పటికి మూడు రిపోర్టులు వచ్చాయి, ఆదాయం ఖర్చుపైన రు. 100 లు అప్పు ప్రతి సంవత్సరం మిగులుతోంది అన్నారు. అవి పెద్దగా కనపడక పోవచ్చును, వ్యవ

సాయ కూలీల పరిస్థితి చూస్తే ఎక్కడనుంచి తీరుస్తారు? వారు తయారు చేసుకున్న ఎరువు, పాడి పంటలు వాటిలోనుంచి ఇచ్చివేసి ఒక నెల రోజులు పాటు ఉపవాసం ఉండాలి, ప్రభుత్వం వేసిన కమిటీల లెక్కలు చూస్తే రిజర్వ్ బాంకు ఆంధ్రప్రదేశ్‌లో 700 కోట్ల రూపాయిల అప్పు ఉన్నట్లు మూడు సంవత్సరాల క్రితం రిపోర్టు వ్రాసారు.

(Mr. Deputy Speaker in the Chair)

అది మూడు సంవత్సరాల క్రితం అప్పు. అయితే యివ్వాళ వచ్చినటువంటి ఆర్థిక పరిస్థితిలో ఆలోచిస్తే, 1500 కోట్లు దాటిపోయింది. అంటే గవర్నమెంటు యిచ్చే రుణాలుగాని మనకు యిచ్చిన లెక్కల ప్రకారం నేషనలైజ్డ్ బ్యాంక్సుగాని షెడ్యూల్డ్ బ్యాంక్సుగాని యిచ్చే మొత్తం 84 కోట్ల కంటె లేదు. దీనిని సర్దుకొనడానికి ఎట్లా అవుంది? సమాజంలో ప్రధానంగా నాలుగైదు వర్గాలున్నాయి. బాగా డబ్బు ఉన్నవారు డబ్బు దాచుకుంటారు. తరువాత కొంత మంది బాగా డబ్బున్నవారు బ్రాకుమనీని ఉంచుకొని రహస్యంగా వడ్డీ వసూలు చేసి దోచుకుంటారు. ఇంకొక సమస్య ఏమి వచ్చిందంటే ఫేక్ నోట్సు రంగంలోకి వచ్చాయి. మరొకటి యిన్‌ఫ్లేషను పెరిగిపోయింది. తరువాత క్రెడిట్ ఫెసిలిటీస్ సిస్టం ఫ్రీజ్ అయిపోయింది, దానికితోడు దేశంలో అనెంప్లాయిమెంటు విపరీతంగా ఉన్నది. అనెంప్లాయిడుగా ఉన్నవాడికి డబ్బు కావాలంటే యిచ్చేవాడు లేడు. దేశంలో శ్యామల విప్లవం అమలులోకి వచ్చిననాడుగాని, యిండస్ట్రీలు ఎక్కువగా పెట్టి ఉద్యోగాలు కల్పిస్తేగాని వారు చెల్లించే స్థితిలో లేరు. అప్పు పుట్టడం కూడా ఆస్థి ఉన్నవాడికే పుడుతుందికాని ఆస్థిలేనిదే అప్పుపుట్టదు ఎలా యిస్తారని ఎవరైనా అనవచ్చు. కాని స్థిరాస్థి ఉంటే దానిమీదకు వెళతారు. లేకపోతే చరాస్థి అనగా చెంబు తప్పాళా అమ్మి పారేసి ఏ పూటకు ఆపూట తెచ్చుకునే పరిస్థితి కల్పిస్తారు. లేకపోతే రౌడీలను తీసుకుని వెళ్ళి వసూలు చేస్తారు. ఇంకొకటి ఏమిచేస్తారంటే బంగారం కొంచెం కుదువ పెడితే టైము అయిపోయింది బంగారం యివ్వం అంటున్నారు. అప్పులు ఈ విధముగా పెరిగిపోతున్న సమయంలో మూడు సంవత్సరాలపాటు మారటోరియం డిక్లేరు చేసి వడ్డీలుగాని అప్పులుగాని కోర్టులో డిక్రీలుగాని అమలు కాకూడదు వడ్డీ తీసుకోకూడదని తీసుకురావలనే పరిస్థితిలో ఈ బిల్లును ప్రవేశపెట్టాను. ఇంట రెస్టు రేటు చాలా జాస్తీ అయిపోయింది, దానిని తగ్గించడం లేదు, హోం మంత్రిగారు మనీ లెండర్సు బిల్లును తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు. తెలంగాణాలో అటువంటి బిల్లు ఒకటిఉంది గాని అది యాక్షను ఎంతఉందో అనుభవంలేదు. కాని ఊరికే స్టాట్యూట్ ఉంటే సంతోషంలేదు. ఆంధ్రఏరియాలో ఆ సంతృప్తి కూడా లేదు, మనిలెండర్సు బిల్లును ఆంధ్రలోకి కూడా తీసుకురావాలని కోరుతున్నాము. తీసుకురావడమే కాకుండా దానిని సక్రమంగా అమలు జరపాలి. తరువాత క్రెడిట్ ఫెసిలిటీస్

దబ్బున్న వాడికే అనుకూలంగా ఉన్నాయిగాని క్రిందివాడికి సవ్యంగా దొరకడంలేదు. నేను తెచ్చిన ఈ బిల్లువల్ల మూడు సంవత్సరాలపాటు మారటోరియం ప్రకటిస్తే అగ్రికల్చరిస్టులకు నాన్ అగ్రికల్చరిస్టులకు, అందరికీ రిలీఫ్ దొరకుతుంది. అందుచేత ఈ మారటోరియం బిల్లును తప్పకుండా సభవారు అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం):— అధ్యక్షా, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తెచ్చినటువంటి బిల్లు ఉద్దేశ్యములు మహత్తరమైనవి. చాలామంచి ఉద్దేశ్యములతో ఈ బిల్లును తెచ్చారు. కానివారు ఏ పీడిత ప్రజానీకానికైతే ఆదుకోవాలని ఈ సమయంలో వారు అనుకుంటున్నారో ఈ బిల్లుద్వారా అటువంటి రిలీఫ్ వారు కలిగించగలరా అని కొంచెం అనుమానంగా ఉంది. ఒకటి, ఈ మారటోరియం బిల్లు పాసు చేసినట్లయితే ముందు ఏదో పరిస్థితులలో ఎంత వడ్డీకి అయినా సరే వరవతి దొరుకుతూ ఉండే బడుగు బక్కవారికి ఈ సంవత్సరాలపాటు ఏ విధమయిన క్రెడిట్ కూడా ప్రయివేటు మనీలెండర్సుకు సంబంధించినంతవరకు రాదు? ఈ బిల్లు పాసుచేసినట్లయితే. ఈ బిల్లులోవారు చెప్పారు. ప్రభుత్వానికి సంబంధించి రావలసిన వసూళ్ళకు ఈ బిల్లు వర్తించదు. బ్యాంకుస్సుకు సంబంధించి వసూళ్ళు చేసుకునేవాటికి ఈ బిల్లు వర్తించదు. కోఆపరేటివ్ సొసైటీస్‌కు సంబంధించినంతవరకు బకాయిలకు ఈ బిల్లు వర్తించదు. వర్తించేది ఎవరికి? కేవలం ప్రయివేటు మనీ లెండింగ్ చేసేవారికి మాత్రమే యిది వర్తిస్తుంది. మూడు సంవత్సరాలు పేద ప్రజానీకానికి రిలీఫ్ యివ్వడానికి మారటోరియం అనగా పోస్టుపోను చేయాలని. పోస్టుపోను చేసినందువల్ల—

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ బిల్లు ఆప్పింటికి వర్తిస్తుందో చూడండి.

(1) any sum payable to the State or the Central Government or to any local authority, whether by way of revenue, tax, cess or loan or otherwise.

(2) any sum payable to any State Bank, Nationalised Bank or scheduled Bank, Co-operative Society including a land mortgage Bank, registered or deemed to be registered under Andhra Pradesh Co-operative Societies Act.

శ్రీ టి. వి. రాఘవులు :— మొత్తం మీద బకాయిలు కూడా తాత్కాలికంగా మూడు సంవత్సరాలపాటు వాయిదా వేయాలనే ఉద్దేశ్యముతో ఈ బిల్లు తెచ్చారు. కాని దీనిలో ఉన్న చిక్కు ఏమిటంటే యిప్పటివరకు కూడా వసూళ్ళలో అర్హులుగున ఉన్న వారి శ్రేణివారికి ఏ విధమైన ఆస్తిపాస్తులు లేనటువంటి వారికి కొంచెం హెచ్చు వడ్డీతో అప్పులు దొరకుతున్నాయి. వరవతి మీద బ్రతుకుతున్నారు. ఏదో విధంగా ఒక రొయ్యి తీసుకుని మరొక గొయ్యి పూడ్చడం చేస్తున్నారు. ఒక అప్పుతో మరొక అప్పును తీర్చుకుంటూ, ఏదో విధముగా కాలక్షేపం చేస్తూ జీవితాలను వెళ్ళబుచ్చుకుంటున్నారు.

అటువంటి వారికి ఒకసారిగా మనం ఈవిధమైన బిల్లు కమక తెచ్చినట్లయితే మూడు సంవత్సరాలపాటు యిదివరకు చేసిన ఋణభారంనుంచి తాత్కాలికంగా విముక్తి పొందామనే భావం కలిగితే కలుగవచ్చు కాని ఈమధ్యదైనందిన అవసరాలకు కావలసిన పరపతి కావాలంటే మాత్రం ఆ గ్రామంలో ఎక్కడా కూడా పరపతి పుట్టదు, నేను అనుకున్నాను సొసైటీలను గవర్నమెంటును ఎగ్జెంప్టు చేశారని, కాని ఎగ్జెంప్టు చేయలేదన్నారు. చాలా సంతోషం. ఈ బిల్లువల్ల యివన్నీ స్థంభించి పోతాయి. దీనివల్ల వారికి జరిగే అపకారం ఎక్కువ ఉపకారం తక్కువ. నిజమే. చిన్నవారికి చిన్న తరహా వారికి పరపతి సౌకర్యం అందడం లేదన్నమాట, కాదని ఎవరూ అనడం లేదు. అయినప్పటికి పరపతి సదుపాయాలు వారికి అందించాలనే ఉద్దేశ్యంతో పరపతి ఎట్లా కలుగచేయాలని ఉపశమనమార్గం ఆలోచించాలి కాని ఈ బిల్లువల్ల ప్రయోజనంలేదు. కోఆపరేటివ్స్‌వల్ల ఎంతవరకు ఉపకారం జరుగుతుందో తెలియదు. ఈ బిల్లువల్ల క్రెడిట్ మాత్రం దొరకదు. ఇబ్బంది మాత్రం పడవలసి వస్తుంది. క్రెడిట్ సుళువుగా తక్కువ వడ్డీతో దొరికే ఉపాయం ఎప్పుడైనాసరే అశేష ప్రజానీకానికి దొరికే పరిస్థితి ఈ నాడు కాకపోయినా ఎప్పటికైనా ఆలోచించక తప్పదు. కోఆపరేటివ్ క్రెడిట్ అయినా సరే రూరల్ క్రెడిట్ అయినా సరే అప్పు కావలసినవారిలో నూటికి 6 మంది కంటె దొరకడం లేదు, తక్కిన 94 మంది ప్రయివేటు క్రెడిటు మార్కెటులో మనీ లెండర్సు ద్వారా క్రెడిట్ నీడ్సును ఫుల్‌ఫిల్ చేసుకోవలసిన ఆవశ్యకత ఏర్పడినది. దీనివల్ల ఏమి జరుగుతున్నదంటే ప్రభుత్వంవారు యిచ్చే క్రెడిట్ పరపతి చాలా తక్కువ కావడంవల్ల స్వల్పవడ్డీకి ఎక్కువమంది వేలు ఉన్నవారు తీసుకుంటున్నారు. తక్కినవారు హెచ్చు వడ్డీలకు ఏదో రకంగా ప్రయివేటు మనీ లెండర్సు దగ్గరకు వెళుతున్నారు. 94 పాళ్ళు క్రెడిట్ కంట్రోలుచేసే మనీ లెండర్సు వడ్డీ రేటును 6 పర్సెంటు క్రెడిట్ కంట్రోలు చేసే మన పరపతి సంఘాలు కంట్రోలు చేయాలని చెప్పడము చాల హాస్యాస్పదమైన మాట. లారీ లోడ్ ఉల్లిపాయల రేటును అణా. బేడ ఉల్లిపాయలు ప్రోగు పెట్టేవారు ధరను కంట్రోలు చేస్తామనడము ఎంత హాస్యాస్పదమో మనీ లెండర్సు రేట్ ఆఫ్ ఇంటరెస్టును కంట్రోలు చేయడానికి 6 పెర్సెంటు క్రెడిట్ మాత్రమే యివ్వగలిగిన కో ఆపరేటివ్స్ ఆలోచించడము హాస్యాస్పదము. అయితే దేశములో ప్రైవేటు మనీ లెండింగ్ ఎక్కడాకూడ లేకుండా చేయడానికి వీలుందేమో ఆలోచించాలి మనకు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంటు ఆక్టు వుంది. ప్రో నోటు మీదగానీ. మార్గేజి మీద గాని కోర్టు డిక్రీ యివ్వదు అని ఆ ఆక్టులో సవరణ చేస్తే డబ్బు వున్నవారు బ్యాంకులలో దాచుకోవాలి పరిశ్రమలలోపెట్టి వ్యాపారము చేయాలి. అటువంటిమార్పు చేస్తే విప్లవాత్మకమైన మార్పు చేసినట్లు అవుతుంది. దానికి సమాజము సిద్ధముగావుందా అని అడుగుతున్నాను. ప్రోబ్లెమ్ తీసుకొని పై పైన పక్కలిగింతలు పెట్టె వ్యవహారము టింకరింగ్ ఆఫ్ ది ప్రాబ్లెమ్ తప్ప మూలమునకు వెళ్ళి మందు వేయాలన్నే ఆలోచన

చేయకపోవడము దురదృష్టకర వ్యవహారమని మనవి చేస్తున్నాను. శ్రీ గోపాలకృష్ణయ్య గారు పేద ప్రజల గోడును అర్థము చేసుకొని వారికి సహాయము చేయాలనే ఆలోచనకు సంబంధించినంతవరకు వారు అభినందనీయులు....తాత్కాలికముగా 3 సం॥లు అయినా ఈ ఋణ భారమునుంచి విముక్తి కలిగించాలనే ఆలోచనతో ఈ బిల్లును తేవడమువల్ల ప్రయోజనము వుండదు. ఇప్పుడున్న పరపతి కూడ పుట్టకుండా పోతుంది. డిసీజ్‌కంటె రెమిడీ చాల వర్సన్‌గా తయారవుతుంది. ఈ చిట్కాలు చాలపాప్యులర్‌గా వుండవచ్చును. ఇది చాల మంచిది అని ప్రజలు అభిప్రాయ పడవచ్చును. తిరిగి వారికి ఎటువంటి సహాయము దొరకదు అని మనవిచేస్తున్నాను. అంతకంటె వున్న డబ్బు అంతా కోఆపరేటివ్ బ్యాంకులలోకిగాని, యితర బ్యాంకులలోకిగాని తెచ్చి దాచుకొనే పద్ధతిలో నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంటు అక్కడ అమెండుమెంటు చేస్తే తప్పు ఏమీ జరగదు. అప్పుడే సామాన్య ప్రజానీకానికి పరపతి దొరుకుతుంది. ఒక ఇన్‌స్టిట్యూషన్ ద్వారా అప్పు పొందితే ఎవరి బానిసలము కాము అనే ఆత్మ గౌరవాన్ని కలిగివుంటారు. అంతే గాని ఈ చిట్కా వైద్యాలవల్ల పరిష్కారము కాదు. ఇంతకంటె ఎక్కువ సమస్యలు ఏర్పడుతాయని మనవిచేస్తూ ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ పి. శేషావతారం :— (పాలకొల్లు) అధ్యక్షా, వావిలాల గోపాలకృష్ణయ్యగారు తీసుకు వచ్చిన మారిటోరియమ్ బిల్లును సమర్థిస్తున్నాను. రైతులు విపరీతమైన ఋణ భారముతో కుంగి కృశించిపోతున్నారు. పంటలు పండక, ప్రకృతి వైపరీత్యాలవల్ల గ్రామాలలోని సామాన్య ప్రజలు చాల నికృష్టమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఈ పరిస్థితులలో వావిలాల గోపాలకృష్ణయ్యగారు తీసుకువచ్చిన మారిటోరియమ్ బిల్లును ప్రకటించకపోతే సామాన్య రైతులు, సామాన్య పేద ప్రజలు స్థితి అధోగతి పాలవుతుంది. సామాన్య రైతాంగము అనేక రకాలైన పన్నులతో కుంగిపోతున్నారు, లాండ్ రెవెన్యూ కట్టాలి. జారేజి పన్ను, డ్రెయినేజి సెస్, సొసైటీ అప్పులు, మార్టగేజి బ్యాంకులోను, ఈ విధంగా వుండే పన్నులు కాకుండా అధిక వడ్డీలకు తెచ్చుకొనే దాకీలను కట్టలేని పరిస్థితిలో వున్నారు. 3. సం.ల వరకైనా వారు చెప్పినట్లు కనీసము మారిటోరియమ్ ప్రకటించకపోతే రైతుల పని అధోగతిపాలు కావలసి వస్తుంది. కనీసము 2 సం.లు అయినా మారిటోరియమ్‌ని ప్రకటించాలని కోరుచున్నాను. రాజగోపాలచారిగారి ప్రకటించిన మారిటోరియమ్‌వల్ల సామాన్య రైతులు ఎంతోమంది ఉపయోగము పొందారు. కనీసము 10 ఎకరాల లోపలవున్న రైతులకు ఉపయోగకరముగా వుండేటట్లు ఈ బిల్లును తప్పనిసరిగా ప్రకటించాలని కోరుతూ దీనిని సమర్థిస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి ;— అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వమునుండి అప్పు తీసుకొంటున్నది. కేంద్ర ప్రభుత్వము ప్రపంచ బ్యాంక్‌నుంచి, ప్రపంచ రాజ్యాలనుంచి అప్పు తీసుకొంటున్నది. పెర్సనల్ రిలేషన్‌షిప్‌మీద ఆధారపడే ఈ క్రెడిట్ సిస్టమ్ వుంటుంది కాని నేను తీసుకొన్నాను. నా అవసరానికి ఉపయోగించుకొన్నాను. నీ అవసరాలు పోస్ట్‌పోను చేసుకో నేను అవస్థ పడుతున్నాను బాకీ తీర్చడానికి అని చెప్పే పద్ధతిలో ఈ బిల్లు వున్నట్లు కన్పిస్తున్నది. తీసుకొన్న ఏ అప్పు అయినాసరే చెల్లించవలసిన నైతిక బాధ్యత వుంటుంది. అది లేకుండా తీసుకొన్నాను. వాడుకొన్నాను. ఆగు, తరువాత చూద్దాము నా అవసరాలు తీరిన తరువాత అనే పద్ధతిలో అయితే ఈ దేశములో ఆర్థిక విధానము తలక్రిందులు కావడానికి అవకాశము వుంటుంది. కాని వేరేవిధంగా కావడానికి అవకాశము లేదని చెప్పక తప్పదు. అందరికి అవసరాలు వున్నవి. చేన్నకారు రైతులు అవస్థ పడుతున్నారని అంటున్నాము. సామాన్య రైతులు అవస్థపడుతున్నారనీ అంటున్నాము. దీనిలో కారణాలు ఏమీ వారు చూపించలేదు. ఇన్‌ఫ్లేషనరీ టెండెన్సీ అన్నారు. ఈ ఇన్‌ఫ్లేషన్ గురించి సి. డి. దేశముక్‌గారు ఫైనాన్స్ మినిస్టరుగా వుండగా ఒక మాట చెప్పారు. It is better to develop the country — inflation rather than stagnation. సొసైటీ ముందుకు పోతోంది. సంఘములో జీవన పరిస్థితులు మారిపోతున్నవి. ఈ మారిపోయే విధానానికి అనుగుణముగా కన్‌స్యూమింగ్ కెపాసిటీ పెరిగినపుడు, ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఇన్‌ఫ్లేషనరీ టెండెన్సీ వుండకూడదు. వుండదు అని భావించడము పొరపాటు అన్నారు. అసలు ఈ ఇన్‌ఫ్లేషనరీ టెండెన్సీ ఎందుకు వస్తున్నది ? దానిని కర్బ్ చేయవలసిన అవసరము వుంది. It is desirable and we cannot completely curb it. ఎట్లా కర్బ్ చేయాలన్నపుడు 1929 లో జర్మనీలో డిప్రెషన్ వచ్చినది. ఒక బేస్కెట్‌నిండా డబ్బు పోసుకొని వెడితే సంచులనిండా వస్తువులు చేసుకువచ్చేవారట. అది ఇన్‌ఫ్లేషన్. జర్మన్ ఏకానామీ దెబ్బతిని పోయింది. ఆ పరిస్థితి యిక్కడ లేదనే విషయము తెలుసు. ఈ ఇన్‌ఫ్లేషన్ గురించి కొందరు ఎకనామిస్ట్స్ చెబుతున్నారు. ఇక్కడ ఫేక్ కరెన్సీ చెలామణి అవుతున్నది. అదే ఇన్‌ఫ్లేషనరీ ఎకానమిన్ రన్ చేస్తున్నది. దానిని కర్బ్ చేయాలని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము ఈ ఫేక్ కరెన్సీని తగ్గించే పరిస్థితి లేకపోతే మన ఎకానమీ దెబ్బ తినకతప్పదు. ఎవరయ్యా ఈ ఫోర్జరి కరెన్సీలో బాగుపడుతున్నారంటే పెద్ద పెద్ద పొగాకు వ్యాపారస్థులు. ప్రతి ట్రాన్సాక్షన్‌లోనూ పెద్ద పెద్ద వ్యాపారులు బాగుపడుతున్నారు. సామాన్య ప్రజానీకం: చిన్న రైతులు బాధపడుతున్నారు. సర్క్యులర్‌కు డబ్బు ఎక్కువగా వస్తే యాటోమాటిక్‌గా ధరలు పెరుగుతాయి. దాని వల్ల పెద్దవారు బాగుపడతారు. కన్‌స్యూమర్స్‌కు సంబంధించిన వాటి ధరలు పెరగు

తున్నాయి. వాటిని అరికట్టవలసివుంది. బీదప్రజలకు, చిన్న రైతులకు అప్పుల సౌకర్యము కలుగచేయాలంటే ఇతర స్టెప్స్ తీసుకోవాలి కాని. ప్రైసెను కంట్రోల్ చేయాలి కాని మారిటోరియం కాదు. ప్రైసెస్ కంట్రోల్ చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో లేదు. కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఒక వస్తువు మీద ఒక పైస పన్ను వేస్తే ప్రైవేటు వ్యాపారస్తులు 20,30 పైసలు దానిధర పెంచుతున్నారు. దానిని అరికట్టాలి, దానివల్ల టెంపొరరి రిలీఫ్. What Mr. Vavilala Gopalakrishnayya has put forward in his Bill is not a remedy. ప్రైవేటు వ్యాపారస్తుల ధరలు పెంచడం అనేది కంట్రోలు చేయకపోతే భారతదేశం ఎకనమిక్‌గా బాగుపడదని, ఇన్‌ఫ్లేషన్ టెండెన్సీస్ రావటానికి అవకాశం ఉంటుందని, దానివల్ల పెద్ద వ్యాపారస్తులు బాగుపడతారని మనవి చేస్తున్నాను.

ఇక ఇంపోర్ట్స్, ఎక్స్‌పోర్ట్స్ విషయం చూస్తే ఏ దేశంలో అయినా ఎక్స్‌పోర్ట్స్ తగ్గి, ఇంపోర్ట్స్ ఎక్కువ అయితే ఆ దేశంయొక్క ఎకానమి దెబ్బతింటుంది. దానిని ఎట్లా ఎటాక్ చేయాలి, ఎట్లా పరిష్కరించాలి అనేది ఆలోచించకపోతే దేశ ఆర్థిక పరిస్థితి బాగుపడదని మనవి చేస్తున్నాను. ఇన్‌ఫ్లేషనరి టెండెన్సీకి సంబంధించినంతవరకు It is better to develop the country in inflation rather than in stagnation. వున్నది వున్నట్లుగానే పది రూపాయల వస్తువును పన్నెండు చేసుకోకుండా, కన్స్యూమర్ కెపాసిటి పెంచకుండా, వారి శక్తి సామర్థ్యాలను పెంచకుండా దేశంలో ఎకనమిని డెవలప్ చేయాలంటే అది మంచిది కాదనే అభిప్రాయం నాకుంది. నేషనలైజేషన్ ఆఫ్ బ్యాంక్స్ విషయంవుంది. ఏ ఉద్దేశంతో బ్యాంకులను నేషనలైజ్ చేయడం జరిగింది ? 75 పర్సంట్ మంది చేతుల్లో దేశంలోని ఎకనమి అంతా వుంది కనుక దానిని కంట్రోల్ చేయటానికి జాతీయం చేశాము. దేశంలో అనేక వృత్తులవారు వున్నారు. చిన్న చిన్న పారిశ్రామికవేత్తలు వున్నారు. వారిసంపద పెరగాలి. బ్యాంకులలో దాచిన గుప్తధనం మధ్యతరగతి ప్రజలకు, సామాన్య ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యములో జాతీయకరణ జరిగింది. జాతీయం చేసిన తరువాత దాదాపు 12 కోట్లు మన రాష్ట్రంలోని ఎగ్రికల్చరిస్ట్స్‌కు అప్పు ఇచ్చారు. గోపాలకృష్ణయ్యగారి బిల్లు ప్రకారం అయితే ఆ డబ్బు అంతా మూడు సంవత్సరాలు పోవలసిందే. ఈ సంవత్సరం బ్యాంకులు మరల అప్పు ఇవ్వవు. మనం ఏ ఆశయాలకైతే ఈ మారిటోరియం బిల్లు పెడుతున్నామో అవి ఈ బిల్లు వల్లనే దెబ్బతిని ఆ ఆశయాలకు విరుద్ధంగా రైతులు దెబ్బతింటారని మనవి చేస్తున్నాను, బ్యాంకులలో డబ్బు లేక ఆర్థిక విధానమే స్తంభించిపోవటానికి అవకాశం వుంది. బ్యాంకులు మార్టిగేజు చేసుకొని కాని డబ్బు ఇవ్వరు. అతను పే చేయకపోతే ఆక్షన్ పెడతారు, ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టి యాక్టులో

వుంది. గడువు పెట్టిన కాలంలోగా డబ్బు చెల్లించకపో It is deemed to have been sale deed. ఈ బిలును మనం ప్యాస్ చేస్తే చాలా కష్టాలను ఎదుర్కొనవలసి వుస్తుందని మనవి చేస్తున్నాను. ఈ కాలంలో కృష్ణా, గుంటూరు, ఒంగోలు, వెస్ట్, ఈస్ట్ గోదావరి జిల్లాలలోని రైతులు 5 రూపాయల వడ్డీకి కూడ అప్పు తీసుకొనే గతి పడుతున్నది. బ్రతికిన వాడిని కొట్టకుండా, తిట్టకుండా వాడే చస్తాడు అనే పద్ధతిలో ఆర్థిక దిగ్బంధనం చేస్తే అది రైతు నాశనం కావడానికి ఉపయోగ పడుతుంది. ఈనాడు రైతు తాను పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా బాధ పడుతున్నాడు. చిల్లర చదువులు. ఇతర ఖర్చులు వుంటాయి. నావరకు నాసంగతి చూస్తే నాకు చదువు చెప్పించటానికి మా నాన్న 10 ఎకరాల పొలం అమ్ముకున్నాడు. రైతుల బిడ్డలను చదివించాలంటే పొలం అమ్ముకునే పరిస్థితి వుంది. ఈనాడు మారిటోరియం ప్రకటిస్తే రైతుకు, లెండర్‌కు వున్న సంబంధం బ్రేక్ అవుతుంది. తిరిగి అప్పు పుట్టదు. అన్ పర్డెనిటి క్రియేట్ అయి రిలేషన్‌షిప్ చెడిపోతుంది, అభివృద్ధి కార్యక్రమాలు జరుగవు. ఇవి కూడా దృష్టిలో పెట్టుకోవాలి, గోపాలకృష్ణయ్యగారు ఏ ఆశయాలతో ఈ బిల్లు ప్రవేశ పెడుతున్నారో ఆ ఆశయాలు మంచివి కావచ్చు. కాని దానివల్ల ఆర్థిక విధానం పూర్తిగా స్తంభించి పోతుందని మనవి చేస్తున్నాను. కోఆపరేటివ్ సొసైటీస్ వున్నాయి. గవర్నమెంటు లోన్స్ వుంటాయి. గవర్నమెంటు డబ్బు అయితే తొందర ఏమిటిలే అని అనుకుంటారు. ఈనాడు మనం 200 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి కట్టవలసివుంది. ప్రాజెక్టులు కావాలని, రోడ్డు కావాలని కోరుతున్నాము.

శ్రీ రజబలి (ఖమ్మం) :— భారతదేశం 10 వేల కోట్ల రుణభారంలో వుంది.

శ్రీ జె. వెంగళరావు :— దానికి కూడా మారిటోరియం ప్రకటించండి.

శ్రీ జి. వెంకటరెడ్డి :— ప్రపంచ బ్యాంకు వున్నది.

It is a relation between a lender and creditor. Everybody is a creditor and everybody is a money-lender in the world. ప్రతి సంస్థ, ప్రతి వ్యక్తి కూడా అప్పు తీసుకోవాలి, అప్పు తీర్చుకోవాలి. క్రెడిట్ ఫెసిలిటీస్‌ను పోస్ట్ పోన్ చేద్దాం, దానివల్ల వున్న అవినాభావ సంబంధాలను చెడకొడతాం అనేది మంచిది కాదనే అభిప్రాయం నాకుంది. బ్యాంక్స్‌లో తీసుకున్న డబ్బు తిరిగి చెల్లించక పోతే తరువాత బ్యాంక్స్‌లో డబ్బు ఎక్కడ వుంటుంది ? అంటే రిజర్వు బ్యాంకు ఎక్కువ కరెన్సీ వేయాలన్నమాట, యిప్పటికే ఫేక్ష్ కరెన్సీతో చస్తున్నాము. మూడు సంవత్సరాలవరకు పోస్ట్‌పోన్ చేస్తే, బ్యాంక్స్‌లో డబ్బు లేకపో[illegible] కొట్టండిరా యిం

కొక వంద రెండు వందల కోట్లు అంటే, కరెన్సీ చలామణి ఎక్కువ అవుతుంది, యిన్‌ఫ్లేషన్ వస్తుంది. సామాన్య మానవుడి జీవితము స్థంభించిపోతుంది. అందువల్ల యీ బిల్లును పరిపూర్తిగా వ్యతిరేకిస్తూ ఒకటి చెప్పదలచుకున్నాను. ఏదైనా అవకాశ ముంటే ప్రభుత్వానికి నష్టము లేకుండా చేయాలి. సైక్లోన్ రిలీఫ్ క్రింద, డ్రౌట్ పీరియడ్ కొరకు డిస్ట్రెస్ తక్కావి లోన్స్ యిచ్చారు. సామాన్యమైన జీవనము లేనివారికి 50, 100 రూపాయలు యిచ్చారు. అది ఏదైనా ఎబాలిష్ చేసి మంచి కార్యక్రమము చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ యీ బిల్లును వ్యతిరేకిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. సి. కేశవరావు :— (సంతనూతలపాడు) అధ్యక్షా, గోపాలకృష్ణయ్య గారి బిలును నేను సమర్థిస్తున్నాను. వెంకటరెడ్డిగారి వాదముతో నేను ఏకీభవించలేక పోయినప్పటికి, వారు చెప్పిన వాదం, వాదం కోసము చెప్పారనిపిస్తున్నది.

శ్రీ జి. వెంకటరెడ్డి :— With all my conviction I am telling. That is why I have quoted the other countries. సామాన్య మానవుడి యిబ్బందుల గురించి చెప్పాను. 1929 లో జర్మనీలో వచ్చిన వ్యవహారము, మన కంట్రీలో యిన్‌ఫ్లేషన్ గురించి చెప్పాను. కన్విక్షన్ లేకుండా నేను ఎప్పుడు మాట్లాడను.

శ్రీ వి. సి. కేశవరావు :— మన దేశములో బ్యాంక్సును నేషనలైజ్ చేశారు. దానివల్ల ఎవరికి లాభము వచ్చింది? ఈ మధ్యన జరిగిన ఎన్నికలలో అందరికి అప్పులు యిస్తామని చెప్పారు. రిక్షావాడు అప్పు దొరికితే రిక్షా కొనుక్కుంటామనుకొన్నారు. అదే విధంగా, యీ బ్యాంక్సువల్ల అప్పులు దొరుకుతాయి. యిండ్లు కట్టుకోవచ్చునని వ్యవసాయ కూలీలు అనుకున్నారు. అది జరుగలేదు. ఈ నేషనలైజేషన్ ఆఫ్ బ్యాంక్సు వల్ల భాగ్యవంతులకు లాభించింది. లక్ష రూపాయలతో బిజినెస్ చేసేవారు యింకొక లక్ష యీ బ్యాంకుద్వారా తెచ్చుకొని బిజినెస్ ఎక్కువ చేసుకున్నారు. అంతేతప్ప మామూలు పేదవారికి వుపయోగపడడము లేదు. మారిటోరియం అంటే ఎవరికి? దానికి కూడా ఒక లిమిటేషన్‌వుంటే మంచిది. మామూలుగా వ్యవసాయ కూలీలుగా వుండేవారు. పనులులేని కాలములో ఏకొద్దిగానో అప్పులు తెచ్చుకుంటారు. ఆ అప్పుల మీద వడ్డీలు తీర్చలేక కొన్ని జనరేషన్స్‌గా వుండిపోతాయి. ఒక పెద్ద రైతు దగ్గర ఒకతను అప్పు తెచ్చుకుంటే, ఆయన మనుమలు మునిమనుమలు తీర్చినా తీరదు. వారి పిల్లలంతా ఆ రైతు దగ్గర జీతగాళ్ళుగా పని చేస్తారు. అతను ఏదో పెండ్లి కోసమో, యింకొక పని కోసమో వంద రూపాయలు అప్పు తెచ్చుకుంటే, వడ్డికి వడ్డీ, చక్రవడ్డీ కట్టి సంవత్సరానికొకసారి ఆ వడ్డీనే అసలుతో కలిపి ఆ వంద రూపాయలను వేయ

రూపాయలు చేస్తారు. వ్యవసాయ కూలీగా వున్నవారు ఏదో గేదెను తెచ్చుకుంటే, దానిని అతనికే యిస్తాడు. అయినా అది వడ్డీ క్రింద సరిపోదు. అతను పెంచినటువంటి పశువులను యిస్తాడు. తరువాత వేసుకున్న ఎరువును యిస్తాడు. యిదంతా గాక అతను తన భార్యాపిల్లలతో కలసి ఆ రైతు దగ్గర పని చేస్తాడు. ఇన్ని చేసినా అప్పు తీరదు, అటువంటప్పుడు ఏమిటీ సొల్యూషన్? మారిటోరియం తీసుకవస్తే మొత్తము స్తంభించి పోతుందేమో, బ్యాంక్స్ అప్పులు ఎగ్గొడుతారేమోననే భయము వుంది? కాని మారిటోరియం ఎవరికి? వ్యవసాయ కూలీలకు, చిన్న చిన్న రైతులకు కొద్దిపాటి వుద్యోగాలు చేసుకునేవారికి యిస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను, అందువల్ల, యింతవరకు ఎవరైతే అప్పులు తీసుకున్నారో, ఆ అప్పుల మీద అయిన వడ్డీలు, అవిఅన్ని పూర్తిగా పోవాలి, లేకపోతే రెండు సంవత్సరాలు మారిటోరియం అంటే, ఆ రెండు సంవత్సరాలు ఆపినా, తరువాత వడ్డీ కడుతారు. వంద రూపాయలంటే తరువాత 500 అవుతుంది, మామూలుగా గ్రామాలలో నెలకు వందకు 10 రూపాయలు వడ్డీ తీసుకుంటున్నారు. నేను వచ్చే సరికి 10 రూపాయలు యివ్వాలి. అసలు అసలలాగే వుంటుంది. అది యివ్వకపోతే, 110 అవుతుంది. ఆవిధంగా సంవత్సరానికి, వందపోయి 200 అవుతుంది. ఈ విధంగా అప్పులు పెరిగిపోతున్నాయి. వాటిని ఏ విధంగా కంట్రోలు చేయాలనేది ఆలోచించాలి. ఇట్లా ఆలోచించకుండా 2, 3 సంవత్సరాలు మారిటోరియం అంటే ప్రజలకు వుపకారము చేసినవారముగాదు. అందుకని ప్రభుత్వము ఏమి చేయాలి? నేష్నలైజ్డు బ్యాంక్స్ వున్నవి. ఇదికాక ఇంకామిగిలి ఉన్న బ్యాంక్స్‌నుకూడా నేష్నలైజ్ చేయిండి. చేసి చిన్న చిన్న రైతులకు, వ్యవసాయకూలీలకు, రిక్షావాళ్ళకు, అప్పులుయివ్వండి. వారు ఆదివరకు తీసుకున్న అప్పులను తీర్చివేయండి. మామూలుగా కూలి చేసుకునేవాడు సంవత్సరానికి వంద రూపాయలు తీర్చుకోగలడు. రిక్షావాడు రోజుకొక రూపాయి తీర్చుకోగలడు. అందువల్ల ప్రభుత్వము యీ బీదవారందరికి అప్పులు యిచ్చి వారి అప్పులు అన్నీ తీర్చివేసి, ఆ విధంగా సహాయము చేసినట్లయితే, పేదవారికి, వ్యవసాయ కూలీలకు, చిన్న రైతులకు సహాయము చేసినట్లు అవుతుంది. నేష్నలైజ్డు బ్యాంక్స్ ప్రజలందరికి అప్పులు యిచ్చేట్లు చేయాలి. దొంగ వడ్డీవ్యాపారముద్వారా బ్రతికేవారున్నారు, 10, 20, 30 రూపాయల వడ్డీకట్టి మామూలు జనాన్ని పీల్చిపిప్పి చేస్తున్నారు. మేడలు కట్టుకుంటున్నారు. అటువంటిది దేశములో లేకుండా చేయాలి. దానికొరకు అవసరమైన శాసనమును తీసుకురావాలి అని చెబుతూ గోపాలకృష్ణయ్యగారి బిల్లును సమర్థిస్తున్నారు.

శ్రీ ఎస్. వేమయ్య [సర్వేపల్లి] :— అధ్యక్షా, ఈ మారిటోరియం బిల్లు నేటి మన రాష్ట్ర పరిస్థితులదృష్ట్యా చాలా అవసరము. ఈ నాడు మన రాష్ట్రము క్షామ పరిస్థితిలో వుంది. త్రాగడానికి నీరులేదు. తినడానికి తిండిలేదు. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కాని తినే పరిస్థితులు లేవు, ప్రజలు పనులు లేకుండా వలసపోతున్నారు,

వ్యవసాయ కూలీలు, చేతివృత్తులవారు చేనేత పారిశ్రామికులు మిగతా పేద ప్రజానీకము చాలా అవస్థపడవలసి వస్తున్నది. ఈ మారిటోరియం, రైతులకు యితరులకు అందరికి అనుకూలముగా వుండే పరిస్థితిలో వుంది. కనుక దీనిని ఆమోదించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. మనము సోషలిస్టు సమాజము కావాలని చెప్పుకుంటున్నాము. ఆదాయములో వ్యత్యాసాలు తగ్గించాలి. ఆర్థిక అసమానత్వాలు పోవాలి. లాండ్ రిఫార్మ్స్ అర్బన్ సీలింగ్ ఆన్ ప్రాపర్టీ. యివి అన్ని మౌలికమైన చర్యలు తీసుకున్నప్పుడే యీ పేదవర్గాల అవస్థలు పోతాయి.

ఒక పరిమితమయిన కోరికలకు యీ మారుటోరియం ప్రకటించడంలో ఒకటి వ్యవసాయ కార్మికులు బీదలు లేబరర్సు ఆరుగురు హిందూపూరులో చనిపోయినట్లుగా విన్నాము. వారు ఆకులు గడ్డలు తినడం వలన వారికి వ్యాధులు రావడం జరిగింది ఇటువంటివి అరికట్టడానికి తీసుకొను చర్యలలో ఒక భాగంగా యీ బిల్లు ఉపయోగపడుతుంది. యీ రోజు మనరాష్ట్రంలో ఉన్న పరపతి వసతులు ఉన్నప్పటికి బీదలు, కార్మికులు, కామన్ మెన్ చాల బాధలు పడుతున్నారు. వారికి పరపతి సౌకర్యాలు సరిగా అందక ప్రయివేటువారినుంచి ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చుకుని బాధపడుతున్నారు. యీ మధ్య ఒక వాచ్‌మన్ ఉద్యోగం కోసం వెయ్యి రూపాయలు వడ్డీకి తెచ్చుకున్నాడు. అతడు లంచాలు ఇవ్వడానికి తెచ్చుకున్నాడో ఏమో అది నాకనవసరం. యీ వెయ్యి రూపాయలకు ప్రతి నెలా 100 రూ.ల చొప్పున వడ్డీ చెల్లిస్తూ జీతం చాలక రాత్రిపూట రిక్షా లాగుతూ 500 రూ.లు వడ్డీ చెల్లించాడు కాని అసలు వెయ్యి రూపాయలు అలాగే ఉన్నది. ఒక రయితు ఎద్దును కొనడానికి డబ్బు అప్పుతెస్తే 26 రూ.లకు ఎద్దును కొన్నట్లుగా పత్రంకూడ ఉంది. దానిపయిన 1500 రూ.లు వడ్డీ పెరిగితే అతనికున్న ఆరు ఎకరాలు అమ్మి వడ్డీ చెల్లించాడు. ఇటువంటివి అరికట్టటానికి మనకు కో-ఆపరేటివ్ బాంకులు, లాండు మార్టుగేజి బాంకులు కో-ఆపరేటివ్ సొసైటీలు మొదలయిన సాధనాలున్నవి. ఇవి అన్ని రయితులకు కార్మికులకు కామన్ పీపులుకు ఉపయోగపడడంలేదు. చదువుకున్న వారిలో మాదిరిగానే వ్యవసాయ కార్మికులలో కూడ నిరుద్యోగ సమస్య ఉంది. వారికి అండర్ ఎంప్లాయిమెంటు ఉంది. సంవత్సరములో కొన్ని రోజులు పని ఉండి మిగతా రోజులలో పస్తులుందురు. వారికి పనులు లేవు, పనిలేని కాలంలో పని చూపించే వనరులు మనకు లేవు. మనకు స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరములయినా నాలుగవ పంచవర్ష ప్రణాళిక పూర్తయినా అట్టడుగున ఉన్నవారికి ఆర్థిక సమానత్వం చూపించలేని దుస్థితిలో ఉన్నాము. యీ రోజున ఉన్న బాంకులు, కో-ఆపరేటివ్ సొసైటీస్‌గాని, అవన్ని పలుకుబడి ఉన్నవారికే ఉపయోగపడు తున్నవి కాని కామన్ పీపులుకు ఉపయోగపడడంలేదు. మల్టిపర్‌పస్ కో-ఆపరేటివ్ సొసైటీలు ఉన్నవారికి ఇనెక్స్ మలిశయి చేసుకొనడానికే ఉపయోగపడుతున్నవి కాని సామాన్యులకు ఉపయో

పడటంలేదు. ఇక యీ సెంట్రల్ బాంకులుగాని కో-ఆపరేటివ్ బాంకులుగాని ఇతర కో-ఆపరేటివ్ సొసైటీస్‌గాని ఉన్నవారు తిష్టవేసుకుని కూర్చుని కొత్తవారిని రానివ్వని పరిస్థితి ఉంది, గ్రామాలలో చాల క్లిష్టపరిస్థితి ఉంది. అక్కడ సాగుల పద్ధతి అని ఉంటుంది, సాగుల పద్ధతి అంటె బస్తాగాని రెండు బస్తాలుగాని ధాన్యం తెస్తే దానికి ఒకటీ రెండు కష్టంగా ఉన్న మాసాలలో తెస్తె దానికి 50 శాతము వడ్డీ కట్టాలి. ఈ విధంగా చూస్తె మాటికి 400 రూ.లు వడ్డీ చెల్లించే రీతిగా ఉంటుంది. బస్తాకు మరొక బస్తా సాగు ఇచ్చే పద్ధతి ఉంది. వారికి పనిలేని రోజులలో పరపతి వసతులు కల్పించి పని ఉన్న రోజులలో రాబట్టుకునే పద్ధతి లేదు. యీరోజు నేషనలైజుడు బాంకుల ద్వారాను ఇతర బాంకుల ద్వారాను బీదవారికి కార్మికులకు రిక్షా లాగేవారికి పేద రయితులకు లాభం కలుగుతుందని అందరూ ఆశించారు కాని ఆశించిన రీతిగా ఫలితం రాలేదు. కారణ మేమంటె అవన్నీ పలుకుబడి డబ్బు ఉన్నవారికె ఉపయోగపడ్డాయి కాని కామన్ పీపుల్‌కు ఉపయోగపడడం లేదు. యీ కో-ఆపరేటివ్ సొసైటీలలోనూ ఇతర సొసైటీలలోను బాంకులలోను పాతవారు తిష్టవేసుకుని కూర్చుని కొత్తవారిని చేర్చుకొనక పోవడం ఉన్నందువలన ఇటువంటి ఇబ్బందులన్నీ వస్తున్నాయి. చట్టాలు పరిపక్వంచేసి ఎమెండుమెంటులు ఎన్నో చేశాము. కాని అవసరమయిన వారికి పరపతి వసతులు కలగ డంలేదు. లాండు మార్టిగేజు బాంకులు చిన్న రయితులకు ఉపయోగపడడంలేదు. నేషనలైజుడు బాంకుల వలన వచ్చే సౌకర్యాలు అంతా పెద్దపెద్ద వ్యాపారస్థులకు పోతున్నాయి. ఇక యీ ఫెర్టిలైజర్సు కో-ఆపరేటివ్ సొసైటీలద్వారాగాని పంచాయితీ సమితులద్వారాగాని ప్రభుత్వంద్వారాగాని యీ ఫెర్టిలైజర్సు పెస్టిసైడ్సు సామాన్యులకు అందడంలేదు. కాబట్టి సామాన్యులు ప్రయివేటువారి వద్ద ఎక్కువ వడ్డీకి తెస్తున్నారు. యీ పరిస్థితి అరికట్టాలి, అప్పుడే సరయిన విధానమవుతుంది. యీ కో-ఆపరేటివ్ సొసైటీలుగాని బాంకులుగాని నేషనలైజుడు బాంకులుగాని లాండు మార్టుగేజు బాంకులు గాని సామాన్యులకు ఉపయోగపడే విధంగా ఉండాలి. యీ రోజు తక్కావి లోన్సు కట్టలేకపోతున్నారు, అవి వాయిదాలమీద చెల్లింపుకు ఇంతవరకూ ఏమీ ఇంప్లిమెంటు కావడంలేదు. కొన్నిచోట్ల బలవంతంగా వసూలు చేస్తున్నారు. రెవిన్యూ మినిష్టరుగారితో చెప్పుతుంటె 200 రూ.ల లోపు శిస్తు రయితులనుండి వసూలు చేయవద్దు అని చెప్పుచున్నారు, బలవంతంగా పంటలుపండని గ్రామాలలో రయితులనుండి వసూలు చేస్తున్నారు. పశువులు వగైరా జప్తులు కూడ చేస్తున్నారు. యీ ప్రయిమరి సొసైటీలనుంచి వచ్చే లోను అందరి సభ్యులకు అందేటట్లుగా యీ మొరటోరియం ప్రకటించి అందరకూ బెనిఫిట్ వచ్చేటట్లుగా చేస్తే అన్ని ప్రయిమరి సొసైటీ మెంబర్సుకుగాని ఇతరులకుగాని అందరకూ యీ మొరటోరియం ప్రభుత్వం అంగీకరిస్తె సమాజంలో బాధపడేవారికి సహాయం చేయడానికి వీలవుతుంది. అట్టడుగున ఉన్న సమాజానికి సహాయం చేయడా-

నికి వీలవుతుంది. అట్టడుగున ఉన్న సమాజానికి సహాయం చేయటానికి యీ మారటోరియం బిల్లు ఉపయోగపడుతుందని యీ మారటోరియమును అందరూ సమర్థించాలని కోరుతున్నాను. ప్రభుత్వం యీ మారటోరియమును ప్రకటించడంతో బాటు ఫామినుకోడును అప్లయి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నారా అని అడుగుతున్నాను. ఫామిన్ కోడు ఎప్లయి చేయడానికి ముందుకురారు. డ్రౌటు అనేపదం ఉపయోగించి అన్ సీజనల్ కండిషన్సు వచ్చాయి అక్కడ మాత్రం క్షామం లేదన్నారు. అనంతపూరులో మనుష్యులు చచ్చిపోతున్నారు. పశువులు చచ్చిపోతున్నాయి. అక్కడ డెత్ అండ్ డిసీజ్ అని డ్యూటు డి స్టార్వేషను అని పేపర్లోగాని, ఇతరులవల్లగాని తెలుసున్నప్పుడు ఇది ఫామిన్ కండిషను కాకుండా డ్రౌట్ అనే మాటతో ప్రభుత్వం తప్పించుకొనడం మంచిదికాదు. ఫామిన్ కండిషన్సు ఉన్నాయని ఒప్పుకొని కనీసం వాళ్ళకు గంజి కేంద్రాలుగాని ఇమ్మిడియట్‌గా ఈ ఫేర్ ప్రైస్ షాప్సుగాని ఓపెన్ చేయక పోయినట్లయితే చాలా కఠినమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఈ మారటోరియం ఇంకా ఉన్నటువంటి ఇబ్బందులన్నీ తొలగించడానికి ఈ క్షామ ప్రదేశాలను ఎదుర్కొనే దానికి అన్ని ప్రదేశాలు కూడా మంత్రులుగాని రెవిన్యూ బోర్డు మెంబర్లుగాని, కలెక్టర్లుగాని సందర్శించి కావలసిన సహాయం సత్వరంగా మొదలుపెట్టినట్లయితే తప్ప త్రాగటానికి నీళ్ళు లేకుండా పోవడం, తినడానికి తిండి లేకుండా పోవడం ఇటువంటి పరిస్థితి సంభవించడం జరుగుతుంది. ఇమ్మిడియట్‌గా ఈ ఫామిన్ వర్క్సు ఏమైనా స్టార్టు చేయాలని కోరుతున్నాను. అయితే మొత్తానికి రాయలసీమ ఏరియాలో కాకుండా కోస్తల్ డిస్ట్రిక్ట్సులోనూ కొన్ని ముఖ్యమైన జిల్లాలు ఉన్నప్పటికీ కూడా అక్కడ పండే జిల్లాలనే మాట ఉన్నది. కాని నెల్లూరుగాని, గోదావరి, కృష్ణా, మరికొన్ని జిల్లాలలో కూడా చాలా డ్రై తాలూకాలు ఉన్నాయి. మాజిల్లాలో రాయపూరు, వెంకటగిరి, ఆత్మకూరు, ఒంగోలు జిల్లాలో పొదిలి వగైరాలు కూడా చాలా అప్ లాండు తాలూకాలు ఉన్నాయి. అక్కడ త్రాగడానికి నీళ్ళులేని పరిస్థితి ఏర్పడింది. పశువులకు గ్రాసం కూడా లేని పరిస్థితులు ఏర్పడినాయి. అక్కడ ప్రజలు చాలా ఆందోళన పడుతున్నారు. ఇంతకు పూర్వం ఎప్పుడు కూడా ఇంత కరువులేదు. నిన్ననే గుడిపాడు, గుంపర్లపాడునుంచి నర్సంచి వచ్చినారు. ఇంతకుముందు వచ్చిన కరువులలో మంచినీళ్ళ బావులలో మంచినీళ్ళు ఉన్నాయిగాని మరి ఏకారణం వల్లనో ఈ సంవత్సరం మాత్రం నీళ్ళు లేవని, మంచినీళ్ళకు చాలా కష్టంగా ఉందని ఆయన చెప్పారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఈ మారటోరియం ప్రకటించడంతోపాటు దేశంలో ఉన్న క్షామ పరిస్థితులను దేశంలో ఉన్న ఇతర ఇబ్బందులను కూడా దృష్టిలో పెట్టుకొని గవర్నమెంటు వెంటనే కదిలి ఈ అన్నీ ఇబ్బందులూ తీర్చడానికి క్షామాన్ని గుర్తించి దానిని ఎదుర్కొనేందుకు కావలసినటువంటి పరిస్థితులను కల్పించాలని మనవి చేస్తున్నాను. లేబరర్సుకు కావలసిన వసతులు కల్పించాలి. ఈ రైసు ధరలు తగ్గించి అక్క-

దక్కడ ఫేర్ ప్రైసు షాప్సు ఓపెన్ చేసే విషయంలో కూడా అన్ని చర్యలు తీసుకొవాలని కూడా కోరుతున్నాము. ఈ బిల్లును అన్ని పక్షాలనుంచి ఒప్పుకుంటారని ఆశిస్తున్నాము. ఈ మారటోరియం బిల్లుతోపాటు ఉన్న ఇబ్బందులను తొలగించడానికి వెంటనే ప్రభుత్వం తన యంత్రాంగాన్నంతా కదిలించాలని కోరుతున్నాను. హోం మంత్రి గారు ఇక్కడే ఉన్నారు గనుక వారు ప్టార్వేషనువల్ల చచ్చిపోతున్నారని, మేము దానిని ఎదుర్కొంటున్నామని స్పష్టంగా ఒక ప్రకటనను కూడా చేయాలని కోరుతున్నాము. మన మినిష్టరుగారైన జి. సి. వెంకన్నగారు అనంతపూర్ జిల్లాలో తిరిగివచ్చినట్లుగా కనబడుతున్నది. అక్కడ కలెక్టరు కూడా తిరిగినట్లు ఉంది. ఇటువంటి హృదయ విదారకరమైన పరిస్థితులు వస్తున్నవి. ఈ పరిస్థితులను ఎదుర్కొనడానికి గవర్నమెంటు, గవర్నమెంటు యంత్రాంగం, మంత్రులు అందరూ కూడా కదలాలని దీనిని పరిష్కరించడానికి వెంటనే అన్ని స్టెప్సు తీసుకోవాలని నేను కోరుతో ఈ బిల్లును అందరూ కూడా సమర్థించాలని ఈరీతిగా ఉన్నటువంటి స్టెప్సు అన్నీ తీసుకొని సాధారణమైనటువంటి కామన్ మాన్‌ను రక్షించడానికి పూనుకోవాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— నాన్ అఫీషియల్ రోజున, yor are leisurely proceeding and on the othrr days you are strict in time, ప్రతిసారి టైము లిమిట్ పెడతారు కదా ఇది లీజరగా వదిలేస్తున్నారు. రిజల్యూషన్సు పోతాయని మా భయం. ఈ బిల్లు ఇంకా ఎంతసేపు సాగుతుంది. ఇక 45 నిమిషాలు ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— సభ్యులు ఎవరూ 10 నిమిషాలకంటే ఎక్కువ మాట్లాడ లేదు. నేను దాని కోసమే బెల్ కొట్టలేదు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— 20 నిమిషాలు ఇవ్వండి, అర్థగంట ఇవ్వండి మాకు అభ్యంతరం లేదు.

Mr. Deputy Speaker :— Ii is left to the speakers.

Dr. T. V. S. Chalapathi Rao :— Today is Non-Official day and you must see that all the agenda is covered in the time, alloting time to the speakers.

Mr. Deputy Speaker :—. The speakers should minimise the speeches.

Dr. T. V. S. Chalapathi Rao ; Who am I to restrict them ? There are also some Nesolutions.

Mr. Deputy Speaker :— Your Resolution will come next.

Dr. T. V. S. Chalapathi Rao ;— I am not bothered about my resolution; Sir. The total agenda should be covered allotting time to the speaker.

Mr. Deputy Speaker ;— I will do it. Now, Sri Raghava Rao to speak.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— నాన్‌ఆఫీషియల్ బిజినెస్ అంతా జరిగేట్లుగా చూడండి అని తమకు మనవి చేసికొంటున్నాము.

శ్రీ వి. రాఘవరావు :— గౌరవనీయులైన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రవేశ పెట్టిన మారటోరియం బిల్లును హృదయ పూర్వకంగా సపోర్టు చేస్తున్నాను. ఈ మారటోరియం బిల్లు అవసరం ఏమిటో తెలుసుండి కూడా కొంతమంది పెద్దలు గోపాలకృష్ణయ్యగారు ప్రవేశ పెట్టిన బిల్లును గురించి విమర్శిస్తున్నారు. అట్టడుగున ఉన్న ప్రజానీకం, పేద రైతులు ఎన్ని రకాల వడ్డీలు ఈ మనీ లెండర్సుకు ఇస్తూ జీవిస్తున్నారో, వీరి పరిస్థితులు ఏమిటో అన్నీ తెలుసుండి కూడా తెలియనట్లుగా మాట్లాడం చాలా విచారం. సాధారణంగా గ్రామాల స్థాయిలో చూస్తే ఇదివరలో శ్రీ రాజగోపాలచారిగారు మద్రాసు గవర్నమెంటులో మారటోరియం యాక్టు తీసుకొని రాక ముందు నూటికి నెలకు ఒక రూపాయి వడ్డీ ఉండేది. మహా అయితే రు. 1-25 పైసలు వడ్డీ ఉండేది. అటువంటిది గవర్నమెంటు ఎప్పుడు అయితే దీనిలో చేయి పెట్టిందో, ఏ నాలుగు పైసలు వడ్డీ అని చట్టం తీసుకొని వచ్చారో ఆ తరువాత నూటికి నెలకు 4,5,6 రూపాయలు చొప్పున ఈ వడ్డీలు పెంచి అసలులో కలిపి మామూలుగా 4 పైసల వడ్డీల క్రింద ప్రోనోట్లు వ్రాయించి ప్రజలయొక్క ఆస్తులను కాజేస్తూ ఎన్నెన్నో రకాలుగా వడ్డీ వ్యాపారస్తులు చేస్తున్నారు. ఇట్టి పరిస్థితులలో అప్పు పుచ్చుకొన్నవారు తమ ఋణ భారాన్ని ఎన్ని కష్టాలు పడినప్పటికీ కూడా తీర్చుకోలేని పరిస్థితులలో బాధ పడుతున్నారు ఇది అందరికీ తెలుసు. ఈ పరిస్థితులలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తీసుకొని వచ్చిన మారటోరియం బిల్లు అనేది అవసరమే. గవర్నమెంటు ఇచ్చిన ఋణాలు కూడా నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. గవర్నమెంటుకు కరువు ప్రాంతాల క్రింద 5, 6 సంవత్సరాల క్రితం స్టేలు ఇచ్చి లాండు రెవిన్యూ కలెక్టు చేయకుండగా గవర్నమెంటు చేయవలసిన పరిస్థితులలో ఆకరువు బాధ తట్టుకో లేక జనం బాధపడుతున్నప్పటికీ కూడా జబర్‌దస్తీ చేసి జప్తులు చేయించి వసూలు చేస్తున్నారు. అట్టి పరిస్థితులలో జనం ఎలా బ్రతకాలి. ఈ వడ్డీ ఎలా కట్టుకోవాలి. ఏ విధంగా వీళ్లు జీవించాలన్నది ఆలోచించుకుంటే ఏ ఒక్కరికీ కూడా తోచడంలేదు. మధ్య మధ్య రేడియో ఎనౌన్స్‌మెంటులు వింటున్నారు. ఆర్థిక అసమానత్వం, సోషలిజం తామ రాజ్యంలో తీసుకొని వస్తున్నాము. ఏదో పేదరికాన్ని పోగొడుతున్నాము అనే స్టేట్‌మెంటులు రేడియోలో వింటున్నాము.

కాని ఫలితం మాత్ర శూన్యం. ఫలితం శూన్యం అయితే వారిలో ఒక విధమైన గర్వ భావం ఏర్పడి నాయకులు ఇచ్చే ఉపన్యాసాలవల్ల మనో గర్వాలు ఏర్పాడి సోమరితనం ఒకటి వచ్చేస్తున్నది. అంతకు మినహా సత్ఫలితాలు ఏమైనా పొందుతున్నారా అంటే ప్రజానీకం ఏమీ పొందటంలేదు. చేసేది ఏమన్నా ఉంటే చేసి చూపించాలి. శ్రీ విజయ భాస్కరరెడ్డిగారు మన ఆర్థిక మంత్రిగా ఉన్నారు. మన స్టేటులో ఉన్న ఇబ్బందులన్నీ తొలగిపోతాయని గ్రామ స్థాయిలో అట్టడుగున ఉన్న జనం కూడా ఆశించుకొని కూర్చొన్నారు. ఇప్పుడు కరువు గ్రాంటు వస్తుంది. ఏదో ఇందిరాగాంధిగారు ఇస్తున్నారు అని పేపర్లలో వచ్చింది. తరువాత చూస్తే 2 కోట్ల రూపాయలు ఎలాట్ చేసారన్నారు. ఈ రెండు కోట్ల రూపాయలు ఆంధ్ర ప్రాంతంలో ఉన్న, తెలంగాణా ప్రాంతంలో ఉన్న రాయలసీమ ప్రాంతంలో ఉన్న, కరువు తాలుకాలల్లో ఎన్ని రోజులలో ఈ డబ్బు ఖర్చు పెడతారో శ్రీ విజయ భాస్కరరెడ్డిగారు తీక్షణంగా చూస్తే వారికే అర్థం అవుతుంది. కారణం ఏమంటే కరువు కరువు అని చెప్పి ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రి గారు అక్కడికి వెళ్ళి ప్రెస్ స్టేట్‌మెంట్లు ఇవ్వడం, నాయకులతో చెప్పడం, గ్రాంట్లు తీసుకొని రావడం తప్ప తెచ్చిన గ్రాంటు సద్వినియోగం అవుతున్నదా లేదా, ఈ డబ్బు చివరి పైసా వరకు కూడా పేద ప్రజానీకానికి, బాధపడుతున్న వర్గానికి ముడుతున్నదా లేదా అన్నది వేరే పర్యవేక్షణ జరిపించే మంత్రిగాని, అధికారిగాని ఎవ్వరూ లేరు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— మీ జిల్లాలో ఎన్ని ఇండ్లు హరిజనులకు కట్టారు ?

శ్రీ ఎం.వి. రాఘవరావు :— చాలా తక్కువ కట్టారు. 26 లక్షల జనాభా ఉన్న జిల్లాలో ఎన్ని ఇళ్లు కట్టించారు మీరు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— ప్రజలకు దాదాపు 2, 500 ఆ జిల్లాలోనే కట్టారు.

శ్రీ వి. రాఘవరావు :— 26 లక్షల జనాభా కలిగిన జిల్లాలో 2, 500 ఇళ్లు కట్టించడంవల్ల ఆకలి తీరదు, బాధ తీరదు....అది ఏ విధంగా చేయాలంటే, ఆ వచ్చిన గ్రాంటు ఏ వృత్తులకు సంబంధించిన పనులు మీరు సహాయం చెయబోతున్నారో ఆ వృత్తులు చేసుకొనేవారికి డైరెక్టుగా అందించాలి.

శ్రీ జె. వెంగళరావు :— మారిటోరియమ్ బిల్లు వదిలేసి వారు వేరే విషయాలు మాట్లాడుతున్నారు. అవన్నీ పంచాయతీరాజ్ బిల్లు వచ్చినప్పుడు మాట్లాడమనండి.

శ్రీ యమ్. వీరరాఘవరావు :— పోలీసు మంత్రిగారు గట్టిగా మాట్లాడితే మాకు భయం—(నవ్వు)—గ్రామాలలో పేద రై[illegible]— అన్ని [illegible] —

చేతి వృత్తులు చేసుకునేవారికి అప్పులు దొరకక బాధపడుతున్నారు. ఈ పరిస్థితులలో వావిలాల గోపాలకృష్ణయ్యగారు యీబిల్లు తెచ్చినందుకు వారిని అభినందించి ప్రభుత్వం అసలువారే యిటువంటి బిల్లును తీసుకురావలసింది. మేముకోరేది — రామరాజ్యం వలె ప్రజలను బాగుచేస్తామని, పేదరికాన్ని రూపుమాపుతామని, బ్యాంకుల ద్వారా అప్పులు యిచ్చి పేదలకు తోడ్పడతామని పేదతనాన్ని తీసేస్తామని ప్రచారం చేశారు. బియ్యం కిలో రు. 1/- చొ॥ అమ్మిస్తామన్నారు, ఎక్కడా చౌక డిపోలు తెరవలేదు. కిలో 1-50లు పెట్టి బియ్యం కొనుక్కోలేకుండా ఉన్నారు. కరువు పనులు కూడాలేవు. ఏమీ కొనుక్కోడానికి కూడా అవకాశం లేకుండా బాధపడుతున్నారు.

శ్రీ కె. గోవిందరావు :— కరువు ప్రాంతాల్లో వడ్డీ రేటు కూడ ఎక్కువగు తోంది.

శ్రీ యమ్. వీరరాఘవరావు :— క ను క మా రి టో రి య మ్ అ వ సరం మాకు తెలుసు.

శ్రీ జె. వెంగళరావు :— అది వడ్డీకి యిచ్చిన వారికి తెలుస్తుంది. (నవ్వు)

శ్రీ యమ్. వీరరాఘవరావు :— వడ్డీకి నేను పుచ్చుకొంటున్నాను హోం మంత్రిగారు నక్సలైట్స్ గురించి చెబుతూ వారిని అణిచి వేశామని, కొండ జాతుల వారికి సదుపాయాలు కలుగ జేస్తున్నామని రక్షణ యిస్తున్నామని చెబుతారు. మా ప్రాంతం మెట్ట తాలూకాలలో కొండజాతుల వారికి ఎటువంటి సదుపాయాలు చేయలేదు. శ్రీ గోపాలకృష్ణయ్యగారు తెచ్చిన మారిటోరియం బిల్లును నేను హృదయ పూర్వకంగా సపోర్టు చేస్తూ ప్రభుత్వం తప్పక అంగీకరించి బీదవారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామనాథం :— ప్రభుత్వం యివ్వవలసింది కూడ మారిటోరియం క్రిందకు వస్తుందా ?

Sri A. Madhava Rao :— Sir, this Bill contemplates the suspension of the operation of Limitation Act which is in the Concurrent List and therefore, it requires the assent of the President This is the first point.

Dr. T. V. S. Chalapathi Rao :— In such an event, why should he not raise a point of Order ? Why should we take the time of the House in debating the Bill which, according to him, is not in order ? Let him raise a point of Order and the Speaker may give his ruling.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌గానీ లేకవారి అబ్జర్వేషన్ క్రింద చెబుతున్నారా ?

Sri A. Madhava Rao :— I am stating the facts as they are because I want them to be considered. Now, moratorium means suspension of the present indebtedness for a period of three years, as it is mentioned here, and payment of interest also to be post-poned for a period of three years. There are two aspects of this matter. The first aspect is, if both the principal and the interest are to be postponed for a period of three years, if the credit facility is thus freezed, there will be no possibility of further credit at all. During this period of three years, what are the people to do? In the statement of objects and reasons, it is stated that there is lack of credit facilities in spite of nationalized banks, sheduled banks, land mortgage banks, Government taccavi loans etc. Therefore, whenthere are no credit facilities from these institutions, a third party will have to be approached. And if this moratorium is given even for debts from private parties, what is to happen during these three years? It is a fact and it is also often complained on the floor of the House that these nationalized banks instead of giving credit to the ordinary farmer, are giving it to others. It is not a question of Jana Sangh or any party. When the Government wants to remove a difficulty, it should be done in such a manner that it will have an impact on the public. This is not a question of slogan-mongering either. Whenever any Bill has to be piloted, we have to see its impact on the general public. On the question of policy-making I am not entitled to speak. But in this matter I have got one point to say. So far as the lower strata of people are concerned, they mostly borrow from third parties specially in the rural areas. The bank credit is not forthcoming in all areas. According to the Agricultural Debt Relief Act, the rate of interest is 5½ percent while the bank credit is about 9 percent. What is required, we must make the poorer persons approach the banks and we muts also direct the Government to see that poor people get bank credit rather than give moratorium of this type. I would also like to know whether this morotorium would apply to nationlized and other banks as well. As Ican see in this Bill, if it is 5½ percent interest and with instalments, there is no difficulty whatsoever. Sir the man who is inneed of money will always search for the source of money and we know howdefalcations and misappropriations are taking place whenever a man is not able to secure credit. Naturally he has to take to other courses. One important point to be remembered in this connection is, for those people who are in need of money, by moratorium the Government is not allowing credit from the nationalized banks because they are intended for others. In either

way, when a man is not having the necessary money with him, he has to commit theft or murder somebody else; he has to beg, borrow or steal for earning money. So, are we not increasing the criminal propensities in the people and make them criminals ? Wherever a moratorium is to be declared, there are two things to be done. If you want to ban profit by private, fortlervou have to bring an amendment to Negotiable Instruments Act. If you are incapable of doing it on the plea that it is a Central enactment, you must make it a point that all nationalized and other banks are in a position to provide credit facilities to one and all. On the other hand, when you are not able to give credit facilities and when a person goes to a court of law, how can this 5½ percent interest rate work out, Sir ?

Sir, what for is this inflation coming ? It is coming on two counts: One is we are having faked notes, and the second is certain circumstancea as such are being created for inflation to come into play. For example, wherever a commodity is available, it is kept out of the market, and when inflation is there, it is being sold out. In view of these circumstances, one important factor that I would suggest is that the principal amount plus5½ percent ferannum interest should be spread over in some easy instalments, say 3 or 4 years, without componnd interest. I request that suitable amendments be carried out by the hon. Member who is piloting this Bill that in the case of all nationalised Banks and other Banks also the interest should be reduced to 5½ percent, and the principal and interest should be spread over in easy instalments.

Now, Sir, there are three categories where credit facilities are required : One is the agricultural labour. So far as agricultural labour is concerned, this Bill may have its own impact and it is so far so good. But so far as others are concerned who do business, they naturally borrow money for business, if it is simple interest at 5½ p. c. p. a. there is no difficulty whatsoever. But so far as the agricultural ryot is concerned, he is suffering because of drought and other unfavourable conditions.

Dr. T. V. S. Chalapathi Rao :— May I know the time kfixed for consideration of this Bill ?

Mr. Deputy Speaker :— We have not been doing that, Dr Chalapathi Rao, — at no time previously was time fixed. Probably because your resolution is to come next, you may be anxious about it. If you want you can move a closure motion or any other motion.

Dr. T. V. S. Chalapathi Rao :— I am not at all concerned with the resolution. What I want to know from the Chair is, is there any difference or differentiation between official and non-official bills. On days of official business, you fix time, — 5 minutes, 10 minutes, 15 minutes and so on. Why is it, for non-official Bill, no such time-limit is fixed? I am not at all anxious about my resolution — kindly note it, Sir. Kindly don't think that for the sake of the resolution I am intere bering. My submission is, what is the policy of the Chair with regard to the consideration of non-official Bills. Whereas for official Bills. there is a time-limit and there is a procedure prescribed. In the case of non-official Bills I do not think it is so. Now there are 13 members who want to speak. That means the speakers are going to be enough even for the next non-official day. I am not at all questioning their right. But my point is. why is it the Chair is so generous, so charitable, so liberal on a non-official business day unlike on the official business days. I am certainly not casting any aspersions on the Chair.

Mr. Deputy Speaker :— You have yourself delayed the matter. There is no time fixed for non-official business.

Dr, T. V. S. Chalapathi Rao :— Where is that? Where is the rule? Why is it that time was not fixed? What is the reason behind it? I think there must be some reason. Rules are based on some reason. Rules cannot be arbitrary.

Mr. Deputy Speaker :— There are no rules. Generally, opportunity is given to all the members who would like to participate.

Dr. T. V. S. Chalapathi Rao :— Are you allowing it, Sir? Yesterday, you gave me 5 minutes and said 'you cannot speak after 5 minutes'.

Mr. Deputy Speaker :— There, the time-limit is there, Upto 1-30 P M we go on, In the Business-Advisory Committee, it is decided 6 hours, 3 hours, 5 hours or so, for a particular Bill, That way, the Business Advisory Committee must fix the time.

Dr. T. V. S. Chalapathi Rao :— So far as I can recollect, the Business advisory Committee never discussed this. It discussed about time for Demands for Grants. About non-official Bills no Business Advisory Committee discussed or decided anything about it. In the absence of that, things are going on here in a very liberal way.

Mr. Deputy Speaker :— You are confusing. There is no time stipulated.

Dr. T. V. S. Chalapathi Rao ;— The Speaker never brought this matter before the Business Advisory Committee. Please verify my statement from the minutes of the meeting.

Mr. Deputy Speaker :— You can discuss this when again we meet there.

Dr. T. V. S. Chalapathi Rao :— No, Sir :- that means, we should discuss about this, after the stables are closed and the horses are stolen.

Mr. Deputy Speaker :— If members want, they will be given time.

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, తమరు చెప్పినట్లు హౌస్‌తో ప్రత్యేకంగా వీటికి టైమ్‌లిమిట్ ఫిక్స్ చేయాలని లేదు అనుకోండి, అయితే దానిపైన కొంతవరకు డిస్కషన్ జరగడానికి కావలసిన టైమ్ ఫిక్స్ చేయడానికి తమకు డిస్క్రిషన్ ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఏ నాన్ అఫిషియల్ బిల్లు టైమ్‌లోగాని, రిజల్యూషన్ టైమ్‌లో గాని స్పీకర్‌గారు స్వంత అభిప్రాయంతో ఏదైనా టైమ్ ఫిక్స్ చేశారా చెప్పండి.

Sri K. Govind Rao :— There is nothing wrong in using your discretion.

Mr. Deputy Speaker :— If there is nothing wrong, I shall leave it to the House. If the House wants closure, I have no objection. At no time in Parliamentary democracy was any time fixed for discussion on non-official business, to my knowledge.

శ్రీ సి వి. కె రావు:.... అధ్యక్షా, హౌస్‌ముందుకు తెచ్చేముందు తమకు ఒకటి చెప్పుకోవాలి నాన్‌అఫిషియల్ ఏజండా ఉంది. ఆ ఎజండాలో ఏదో ఒక ఐటమ్‌కు ఇక్కడ ప్రాముఖ్యత వచ్చేటట్లు వ్యవహారం సాగినట్లయితే ఇతర వాటికి నోటీసులు ఇచ్చిన మిగతా మెంబర్సుకు ఇన్‌జస్టిస్ జరిగినట్లు అవుతుంది. లాస్ట్‌టైమ్ నాన్‌అఫిషియల్ రిజల్యూషన్స్‌లో నాది మొదటి రిజల్యూషన్ వచ్చింది. నేను వచ్చేలోగానే దానిని మీరు తీసిపారేశారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— స్పీకర్‌గారు తీసివేయలేదు. హౌస్ తీసివేశారు.

శ్రీ సి. వి. కె. రావు:— హౌస్ అంటే ఏమిటి? రాళ్ళు రప్పలు కాదు; మనుషులు. అందులో ఒక మనిషి వచ్చేలోగానే దానిని తీసిపారేశారు. ఇప్పుడు రెండవ ఐటమ్ తీసుకొంటున్నారు. ఇప్పుడు అది ఒకటిన్నరవరకు డిస్కస్ చేస్తారు. అది కన్‌క్లూడ్ [illegible]. వచ్చే నాన్ అఫిషియల్ డే నాడు మళ్ళీ యీ బిల్లుపై డిస్కషన్

జరిగితే—యీ విధంగా చేస్తే మిగతా రిజల్యూషన్స్ ఇచ్చిన మెంబర్సుకు చాలా ఇంజస్టిస్ జరుగుతుంది. ఇపుడు టి. వి. ఎస్. చలపతిరావుగారి రిజల్యూషన్ ఉంది, కాశీశ్వరరావుగారి రిజల్యూషన్ ఉంది. అవన్నీ ఏమి అయ్యేటట్లు ?

Mr. Deputy Speaker .— I have no objection. If the House feels that there should be some time-limit fixed for the resolution and the Bill, I will leave it to the House.

శ్రీ పి. వి. కె. రావు:— అధ్యక్షా, ఒక మెంబర్ ఇచ్చిన బిల్లుపైననే పూర్తిగా టైమ్ అంతా తీసుకొంటే ఎట్లా ?. అని మేము అడుగుతుంటే-చైర్‌లో కూర్చున్న వారికి యీ విషయంలో కొంత కష్టమే, ఇపుడు నలుగురు మెంబర్స్‌యొక్క రిజల్యూషన్స్ పోతున్నవి. కాబట్టి అందరికి టైమ్ ఇవ్వండి.

Mr. Deputy Speaker :— Therefore when the next non-official day comes, we shall fix time. I have the least objection, in fixing up time if you all so wish.

శ్రీ ప్రగడ కోటయ్య :— బిజినెస్ అడ్వయిజరీ కమిటి ఏమి టైమ్ నిర్ణయం చేయలేదని తమరు చెబుతున్నారు. తమరు చైర్‌లో కూర్చుని ఒక సబ్జక్టుకు సంబంధించిన దానికే కంప్లీట్‌గా ఫ్రీడమ్ ఇస్తున్నారు.

Mr. Deputy Speaker :— It is no complete freedom. It started at 11-45 A. M. and only a few speakers participated. Do you want to say that I should restrict myself.

Dr. T. V. S. Chalapathi Rao :— You have given 1½ hours.

Sri Pragada Kotaiah .— When there are other subjects on the agenda, you have to use your discretion.

Dr. T. V. S. Chalapathi Rao :— The Speaker is requested to use his discretion.

శ్రీ ప్రగడ కోటయ్య :— మీరు అంత కోప పడితే మేము యిక్కడ ఏమి చేయాలి ?

Mr. Deputy Speaker :— You are throwing reflections on the Chair.

శ్రీ ప్రగడ కోటయ్య :— ప్రతి ఆఫిషియల్ బిజినెస్‌కు బిజినెస్ అడ్వయిజరీ కమిటీని పిలిచి టైమ్ ఫిక్స్ చేస్తున్నారు, చాల సంతోషం, అఫిషియల్ బిజినెస్‌కు టైమ్ ఎలా ఫిక్స్ చేస్తున్నారో........

Mr. Deputy Speaker :— That is why I am saying on the next non-official day, we shall fix up time.

Dr. T. V. S. Chalapathi Rao, Non-official business is reduced to a mere farce.

శ్రీ ప్రగడ కోటయ్య :— మీరు అట్లా కోపపడితే మేము ఎట్లా మాట్లాడాలి? కొంచెం అవకాశం యివ్వాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరు చైర్‌మీద రెఫ్లెక్ట్ చేస్తే నేను ఏమి మాట్లాడాలి ?

శ్రీ ప్రగడ కోటయ్య :— ఇందులో రెఫ్లెక్షన్ ఎవరిమీద లేదు. ఉన్నవాస్తవాన్ని చెపితే మీరు కోపపడితే ఎట్లా ? ఉన్న విషయం ఏమంటే....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :.... వాస్తవం ఏమంటే - యిన్‌టెన్షనల్‌గా ఏ రిజల్యూషన్ రాకూడదు. అని యిట్లా చేస్తున్నాను అనే అబ్జర్వేషన్ న్యాయం కాదు....

Dr. T. V. S. Chalapathi Rao :— No. We never meant it. If there is any such impression, please wipe it out.

శ్రీ ప్రగడ కోటయ్య :— అఫిషియల్ బిజినెస్‌కు బిజినెస్ అడ్వయిజరీ కమిటీని పిలిచి టైమ్ ఫిక్స్ చేస్తున్నప్పుడు ఆ రెస్పాన్సిబిలిటీ ఎవరిది అని అడుగుతున్నాము. ఎందుకంటే నాన్‌అఫిషియల్ బిజినెస్‌కు కూడ అజెండా పెద్దదిగా ఉన్నప్పుడు దానికి కూడ టైమ్ ఫిక్స్ చేయించి ఉండవలసింది. యిక్కడ హౌస్‌లో 5 సబ్జక్ట్స్ ఉన్నాయి. ఉన్న టైమ్‌ను వీటి మధ్య డివైడ్ చేయవలసిందని అడుగుతున్నాను, స్పీకర్‌గారు డిస్‌క్రిషన్ ఉపయోగించి చేయవచ్చుగదా? When we are making a special request to the Speaker, in the absenee of the decisions of the Business Advisory Committee, what prevents the Speaker to use his discretion in fixing the time ?

శ్రీ ప్రగడ కోటయ్య :— మిమ్మల్ని హార్డ్‌గాను, ఫాస్ట్‌గాను ఉండాలని కాదు మేము కోరేది అజెండాలో certain items may be included.

Mr. Deputy Speaker :— The Speaker can only say that there are so many matters and there is so much time. Depending upon the importance of the matters and the circumstances, members may withdraw some resolutions. If they want to continue, we leave it to the House..............

Dr. T. V. S. Chalapathi Rao :— Hereafter, are you going to leave everything to the Speaker? Whenever it is convenient to him he wants to leave it to the House..............

Mr. Deputy Speaker :— Supposing I say 15 minutes for a resolution. Will you agree because it is within my discretion? There cannot be a hard and fast rule...........

Sri C. V. K. Rao : Permit me to make a constructive suggestion Let this Bill be over and let the non-official resolutions be taken up today.

Mr. Deputy Speaker : Your constructive suggestion is that you would like to stop with this Bill ?

Sri C. V. K. Rao : We leave it to your discretion............

Mr. Deputy Speaker :— Sri Vavilala Gopalakrishnayya has a right to reply and then............

Sri Pragada Kotaiah : We are moving for a closure.

Dr. T. V. S Chalapathi Rao :— We want the public to know. Let it be closed now. The rules are there for the non-official day ప్రజాక్షేమం దృష్టిలో పెట్టుకొని మేము ఈ తీర్మానాలు యిచ్చాము. నాన్ అఫిషియల్ డే. పార్స్. నాన్ అఫీషియల్ డే లో ఏమి బిజినెస్ జరగదు అని ప్రజలకు తెలియనీయండి. గవర్నమెంటు యొక్క యాటిట్యూడ్ ప్రజలకు తెలుస్తుంది. మాకేమి బాధ లేదు. It is as much the responsibility of the Government to see that the non-officical business also is transacted..........

Dr. T. V. S Chalapathi Rao :— I want to know what are the rules provided for non-official business ?

Mr. Deputy Speaker :— For today, two hours have been provided - one hour for the Bill and one hour for the non-official resolution. If it is not over, let us carry over for the next week............

మిస్టరు డిప్యూటీ స్పీకరు :.... ఉన్నాయి. ప్రతి మాటకు 15 మినిట్స్....

శ్రీ ప్రగడ కోటయ్య :.... ఇవ్వండి, అట్లనే చేసి ఉంటే బాగా ఉండేది గదా ?

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :— సభాపతిగా మీరు టీచ్ చేయాలి. You must guide the House అలా డీలింగ్ యివ్వాలి. అగ్రికల్చర్ డిమాండు మీద 5 నిమిషాలు యిచ్చారు. అయినగురు మంత్రుల డిమాండ్ ఉన్నచోట 6 నిమిషాలు యిచ్చారు. Why is there different treatment today ?

శ్రీ సి. వి. కె. రావు :— ఇవ్వాళ నాన్ అఫీషియల్ రోజున ఒకటి రెండు నాన్ అఫిషియల్ బిల్సు, నాలుగు తీర్మానాలు. ఒక రిజల్యూషన్ మూవ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ మనిలెండర్సు బిల్లు యింట్రడక్షన్, ఆంధ్రప్రదేశ్ మారిటోరియమ్ బిల్. ముఖ్య మైనవి. నాన్ అఫీషియల్ రిజల్యూషన్ నోటీసు యిచ్చిన ప్రగడ కోటయ్యగారు; మహానంద, టి. వి. ఎస్. చలపతిరావుగారు వీరికి అవకాశం యివ్వకుండా కాలం అంతా

దీనితో పూర్తి చేసే పద్ధతిలో ఉండేటట్లయితే చాల అన్యాయం జరుగుతుంది ఈ మెంబర్లకు. వారికి కూడ అవకాశం యివ్వాలని తమరిని ప్రార్థిస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

మిష్టర్ స్పీకర్ :— ఈ రోజు నాన్ అఫిషియల్ డే అనే విషయం మీకు తెలుసుగదా? 11-30 నుంచి 1-30 వరకు అని బిజినెస్ అడ్వయిజరి కమిటీలో డిసైడ్ చేశారు. అఫిషియల్ బిజినెస్ కూడ రేపటికి పోస్టుపోన్ చేసి 11-35 నుంచి We took up non-official business 11-30 నుంచి యింతవరకు నాన్ అఫిషియల్ బిజినెస్ జరుగుతున్నది. దీనిని గురించి రెండు గంటలుకాదు. రెండు రోజులు పెట్టుకోవచ్చు. 20 మందికాదు 50 మంది కూడ మాట్లాడవచ్చు. కాని ఆ అధికారం నాకు లేదు. హౌసుకు యున్నది. బిజినెస్ అడ్వయిజరి నిర్ణయాలు కాదని, వారి నిర్ణయాలకు వ్యతిరేకంగా నడుచుకొన్నప్పుడు I am straight away putting it to the House, అందరు ఒప్పుకొన్నప్పుడు I am admitting

రెండవ విషయం - It is so unfortunate that members are not co-operating, క్వశ్చన్ అవర్ వన్ అవర్ అనుకుంటే రోజు 1.45 నిముషాలు. నర్లమెంటరిస్ అడగనటువంటి వారికి నాలుగుసార్లు అడిగినప్పుడు అవకాశం యివ్వకపోతే, లేవడం, నాకు అవకాశం యివ్వలేదు అని కూర్చోకుండా పోవడం. 100 షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ వస్తున్నాయి, 40, 50 కాల్ అటెన్షన్స్ నోటీసెస్ వస్తున్నాయి. ఎవరి నోటీస్ అడ్మిట్ చేయకపోతే వారు నా నోటీస్ ఎందుకు అడ్మిట్ చేయలేదని యిక్కడ అడగడం, ఎవరి క్వశ్చన్ అడ్మిట్ చేయకపోతే వెంటనే నా క్వశ్చన్ అడ్మిట్ చేయలేదనడం. ప్రతిచోట మా డిస్క్రిషన్ యూజ్ చేసి మేము అడ్మిట్ చేస్తున్నాము.

You are questioning the discretion or the correctness of the decision by the Speaker. Unless the Members co-operate with the Chair, what can the Speaker or the Deputy Speaker do?

ఇంత ఉన్నప్పటికి చైర్ కోఆపరేట్ చేయలేదని కంప్లయిన్ చేస్తూ ఉంటే చైర్ ఎవరిమీద కంప్లయిన్ చేయాలి?

It is a question of under standing and mutual adjustment between the Members and the Speaker. If the Members do not co-operate, even then the Speaker has to adjust. If the Members co-operate with the Chair it will be easier to get on.

Now the question is, what time the Members want.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— సాయంత్రం పెట్టండి.

మిస్టర్ స్పీకర్ :— అఫిషియల్ బిజినెస్‌కు వారు ఆదేవనిగా మెంబర్స్ తెచ్చుకొన్నప్పటికీ కోరం ఉండడం లేదు. నాన్ అఫిషియల్ బిజినెస్ మీరు పెట్టు కొన్నారు అంటే - పెట్టుకుంటే నాకేమి అభ్యంతరం లేదు. మీరు నాలుగు గంటల నుంచి రాత్రి 10 గంట వరకు పెట్టుకోవచ్చు

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— అధ్యక్షా, తమరు చాలా చక్కగా చెప్పారు. మీకు ధన్యవాదాలు. మీరు చెప్పినదానిని మేము డిస్‌ప్యూట్ చేయడంలేదు. ఎందుకంటే - తమరు చాలా అనుభవం గలిగిన సభాపతిగారు. నేను మనవిచేసే దేమంటే - బాలెట్ అగస్టు ఆరున వచ్చింది. ఆరు, అగస్టున బడ్జెట్ జనరల్ రొటీన్‌లో ఎక్కువమంది సభ్యులకు అవకాశం యివ్వమని ఆదివారం నాటికి మినిస్టర్‌గారికి జవాబు యిచ్చి నెక్స్ట్ నా నఫిషియల్ డే 13 సెలవు..........

మిస్టర్ స్పీకర్ :— నాకు మీరు ఏ సజెషన్ యిచ్చినప్పటికి—

I am prepared to consider. It is a question of accommodation between the Speaker and the members. Whoever is occupying the Chair. You must also co-operate.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— నేను మనవి చేస్తున్నాను. ఇవాళ, సరిగా 11.30కి తమరు క్లోజ్ చేశారు, సంతోషం ధన్యవాదాలు. నా నఫిషియల్ బిజినెస్ ప్రారంభమైంది— అఫిషియల్ బిజినెస్ సమయంలో ఏమి జరిగిందంటె — నిన్న అగ్రికల్చరల్ డిమాండుతో పాటు అయిదు డిమాండ్సు వున్నాయి —అయిదుగురు మినిస్టర్సు — అయినప్పటికి, డెప్యూటీ స్పీకర్‌గారు నాకు అయిదు నిమిషాలకంటే ఎక్కువ యివ్వను అన్నారు. ఆయన నిర్ణయాన్ని నేను ఒప్పుకున్నాను. అలాగే, ఇవాళ నా నఫిషియల్ బిజినెస్ వున్నప్పుడు — ఇన్‌డెఫెనేట్‌గా — యాజ్ లాంగ్‌యాజ్ వన్‌కెన్ టాక్ టిల్ క్లోజర్ అఫ్‌ది హౌస్ —అనేకంటే — నాలుగు రిజల్యూషన్స్ వున్నాయి, ఒక నాఫిషియల్ బిల్లువుంది. కాబట్టి, దీనికి టైము యీ విధంగా ఎలాట్ చేశాము. Is it the opinion of the House — అని తమరు హౌస్ ఎప్రూవల్‌కు పెడితే మాకు అభ్యంతరం వుండదు. అలాకాకుండా,

We were hoping against hope that we would get an opportunity

Mr. Speaker :— You want the House to sit in the evening ?

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— కోరం వుండదని తమరే చెబుతున్నారుగదా. మాకు వచ్చిన దురదృష్టమేమంటే —

We do realise we are in a minority; The majority must have the generosity to co-operate with the minority for the non-official day.

శ్రీ జె. వెంగళరావు :— జెనరాసిటీ లేదంటారేమిటి? ఇంత ఓపిగ్గా ప్రైమంతా అన్నె సెసరీ డిస్కషన్‌లో………

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— బిల్లు ఒకటి, పదమూడు క్లాజులు,....

శ్రీ కె. రామనాధం :— నానఫిషియల్‌డేకు కాంగ్రెసువారు రానక్కరలేదు అని చలపతిరావుగారిని చెప్పమనండి.

డాక్టర్ టి. వి. యస్, చలపతిరావు — మా బెంచీలోనే ఇంకా మీరు కూర్చున్నారు. మీరు మమ్ములను సపోర్టు చేయాలిగాని………

శ్రీ సి. వి. కె. రావు :— రామనాధంగారు మా బెంచీలో కూర్చుని కాంగ్రెసును సపోర్టు చేస్తున్నారు………

Mr. Speaker :— We need not be very rigid about these things When the Government business is taken up the opposition must co-operate and when the opposition wants that they should sit for more houre, certainly the official side can be very generous; they need not be rigid about these things, What is it you want me to do at present? You want the House to sit to-day evening?

డాక్టర్ టి. వి, యస్. చలపతిరావు :— ఆల్టర్‌నేటివ్ సజెషన్ ఏమిటంటే — తమరు సిక్స్టీఫ్‌వ డిబేట్ కొరకు యిది అడ్జర్న్ చేసినప్పుడు యిదే బాలెట్ మెయిన్ టెయిన్ చేసి, నెక్స్ట్ ఫ్రైడె తీసుకోమన్నారు, అందువలన. నేను మనవి జేసేదేమంటే — ఇవాళ తమరు బిల్లు క్లోజ్ చేసి యిదే బాలెట్ మెయిన్‌టెయిన్ చేసి, నెక్స్ట్ ఫ్రైడేకు ఆయినా రిజల్యూషన్స్ రీచ్ అయ్యేట్లుగా చూడండి.

శ్రీ సి వి. కె. రావు:— నేను కొన్ని అమెంటుమెంట్సు యిచ్చాము.

Mr, Speaker :— Let me first dispose of the point raised by Dr. T. V. S, Chalapathirao. The suggestion is that on the next non-official day the same order of resolutions will be taken up. According to the rules they have got to be put to the House. I am putting it to the House to waive the rule and agree for the order of the resolutions being taken up on the next day. I suppose the House has no objection,

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— కొత్త రిజల్యూషన్స్ మేము యిచ్చినవి వున్నాయి.

మిస్టర్ స్పీకర్ :— అవి తరువాత వస్తాయి.

శ్రీ ప్రగడ కోటయ్య :— అధ్యక్షా, ఒక సబ్మిషన్, ఇప్పుడు ఎజెండాపై

వున్న సబ్జెక్ట్సుకు సంబంధించి కూడా తమరు టైము ఫిక్స్ చేస్తే బాగుంటుంది. ఈవివాదం అంతా కూడా దీనివలననే వచ్చిందిగదా.

మిస్టర్ స్పీకర్ :— నేను టైము ఫిక్స్ చేయడం కష్టం కాదు.

But it will be difficult to get it implemented unless the members co-operate. Now, Sri Madhavarao will speak.

Sri A. Madhavarao :— So far as Government loans are concerned, more time is given. So far as small farmers, agricultural coolies are concerned they may be given loans in nationalised banks, central banks and land mortgage banks; so far as others are concerned, third parties are there who are giving loans; the only request is - let that be 5½ per cent not compoundable and that too being spread over a period of 3 years in equal instlalments; that may be done and if that is done there is no difficulty.

Mr. Speaker :— The House is adjourned ti l 8-30 tomorrow morning.

The House then adjourned till Half past Eight of the Clock on Saturday, the 21st August, 1971.